1036
6-72
శ్రీవేమన గ్రంథాలయము
యువప్రచురణం తెలప్రోలు

యువకథావళి

౧

యువకార్యాలయం, తెనాలి.

నాలుగు అణాలు

అన్నిహక్కులూ రచయితలవి.

మొదటి ముద్రణం 1500 కాపీలు

అగస్టు, 1938.

లక్ష్మీ ప్రెస్, తెనాలి.

విన్నపం

గుడిపాటి వెంకటచలంగారి "బ్రాహ్మణీకం" వెలువడిన తరువాత ఎంతో కాలానికి ఈ యువకథావళి వెలువరించగలిగాము. దానికి కారణం సుమార్లైన కథలు కూడా మాకు అందుబాటులో లేకపోవటమే. ఎన్నదగిన కథకులు బహుకొద్దిమంది ఉండటంమూలానే ఇట్లాజరుగుతున్నది. అప్పటికీ రచయితలూ కథకులూ మాకు చూపుతున్న ఆదరాభిమానాలు అపారంగానే ఉన్నై. ఇందుకు మేమెంతో కృతజ్ఞులం.

ఎన్నదగిన కథకులవిషయం వచ్చింది కనుక సౌరీస్‌ను గురించి ఒకముక్క చెప్పితీరాలి. ఈమె సుప్రసిద్ధకథకులు, "చలం" గారి కుమార్తె. చాలా పిన్నవయసు. కథలురాసి ప్రకటించుతున్నవారిలో ఇంతకంటె చిన్నవాళ్లెవరూ ఉన్నారనుకోము. ఈమె శైలిలో చలంగారి శైలియొక్క పోకడలు కనిపిస్తవి. ఈమె రచనానైపుణ్యాన్ని పఠితలే నిర్ణయిస్తారుగాక.

సౌరీస్ ఉత్తమకథారచయితల శ్రేణిలో తప్పక స్థానం సంపాదించుకుంటుందని మానమ్మకం.

సంపాదకుడు.

విషయసూచిక

శివోహమ్

మల్లాది రామకృష్ణశాస్త్రి

ఎంత, మారిపోయినాడు...ఎంతలో!

దసరా వేడుకలు చూడడానికి మైసూరు వెళ్ళినప్పుడు తలవని తలపుగా కలుసుకున్నాము.....చదువుచాలించిన అయిదు సంవత్సరాలకి: చాలాసరదాగా హుషారుగా కాలము గడిపాము. గోష్టిలో,ఏదోసందర్భాన......విశ్వకళాపరిషత్తు వారి నియోగాన, అలంకార శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ, మదరాసులో ఉంటున్నాననీ...ఒకటిరెండు కొత్త నాటకాలు ఆమధ్యనే వ్రాశానని, చెప్పాడు-

ఇంకా పెండ్లి చేసుకోలేదు: కమ్ముకుని, కుంగదీసి, సాయత్తంచేసుకునే ఇతర బాధ్యతలు ఏమీ లేవు. రసానంద జీవనపథాన మెయిల్‌స్పీడున పరుగెత్తుతూన్న, ఆతనితో, కలిపి అడుగు వేయడానికే,...ఆపండుగరోజుల్లోకూడా...నాకు ఓమాదిరిగా దుర్ఘటమైంది: యోగినుల వీరవిహారచ్ఛాయలు తరళితమౌతూ వచ్చినవి, ఆవిలాస విన్యాసాలలో:

—ఇప్పటికీ, ఎప్పుడూ జ్ఞాపకం వస్తూంటుంది....ఇక, ఆ మరునాడు, బయలుదేరుతామనగా...సాయంకాలమునుంచే ఆయత్తమై, వెన్నెలబాగా కమ్ముకున్న తరువాత ... చాము రాజపురంలో,...ఓగుమ్మం ఎక్కాము. నునుసిగ్గును, బహు అందంగా అభినయిస్తూ, పైట పైఅంచును, చిబుకం ఆనుకునేటట్టు, రవల జిగినీమీదుగా తలవంచుకుని, మరో ప్రౌఢ

వెంటవచ్చి, వయ్యారంగా ఒకిగి నిలుచున్న, ఆపిల్లను, చూ
నాడు, కన్నైషర్ దర్జాతో చూసి, బెరుకులేకుండా,
తెలుగులోనే...

'తయారుకువచ్చిన నాజూక్ బదన్' అనేశాడు.

'మాల్ గోవా... కాదూ?' అన్నాను నేను నవ్వుతూ

'జాతి మంచిదేకాని,... అంతతీపి, మనతత్వానికి పడ
దోయ్' అని జవాబు చెప్పాడు, కొంటెగాఆమెవంక చూస్తూ,
...నూనవ్వుతో శృతికలిపి, ఆ అమ్మాయికూడా, పెదవుల
మీద ఒలికిపోతూన్నచిరునవ్వుతో...తివాసీమీద కూర్చుని,
వీణఅందుకుని...ఒక్కమెలకువలోనే శృతులు అమరించు
కొని...

'చామభూపాల నే నీమమతలు-విన...

కోపమెటుల-రాకయుండునురా ... కోమలాంగ...

నీపై...' అని, పలికించి పలికి...పట్టలేక, కిలకిల
నవ్వుతూ...

'నాకు తెలుగు తెలియదనుకున్నావేం?' అన్నది.

'మతాబా కాల్చామోయ్' అన్నాను రహస్యంగా.
ఫరవాలేదని...ఇక మాట్లాడవద్దని...చేతితో,చేతికినొక్కి ...
చెప్పి... ఆమె సరసకుచేరి, మీద చెయివేసి—

'మరి...ఈ...భూపాలుడు...నీకుకోపం వచ్చేపను
లేమీ చేయడు... నమ్మవూ...ఇదిగో, చేతిలోచేయి...
"కాదన్నను నీదుమోవి యధరామృతమూని"...ఏం?' అని
మాటలతోనే గిలిగింతలు పెట్టాడు...తలకొంచెంవత్తి, అర
విరిసిన కనుదమ్ములలోంచి...ఆహ్వానం...తొణికిస్తూ...సర
సంగా...అతి...మధురంగా, 'చాల్లెండి...మీమాటలు'
అని చెంపమీదికి చేయివిసిరింది చటుకునఃఏలాబెడిసిందో...

ఆతనిఒళ్ళోవాలి, ఒకచేయి మెడమీదుగా ఉండిపోయింది:
ఇక అక్కడ ఉండటం ఎలా? రావణాంతఃపురంలోనుంచి
బయటపడే మారుతిలాగా బయటకు గెంతబోతున్నాను—

'ఇదుగోనోయ్...ఇంద' అని పర్సు నావైపునకు
విసిరాడు.

'ఎందుకూ...నీకు అవసరం...లేదూ' అన్నాను ఆం
గ్లంలో. మాత్రబుద్ధుడు నవ్వుతూ,

'నామనసే ఇచ్చేశాను...పర్సెందుకోయ్...ఇక,
దేవరవారు వేంచేయవచ్చును...సభ్యులు కాలవిలంబనమును
కోర్వరు...కాదా...చెలీ'...ఆక్షైన వినకుండానే బయటికి
వచ్చాను నవ్వులో...

శృంగార-అతిథిని కానని అమాయికంగా తప్పించు
కుని, అర్ఘరూప సత్కారం మాత్రం ఉభయుల తరఫునా చేసి,
వెన్నెలలో...నిద్రపోయినాను;వింతగా చూస్తూ నిలుచబడి
పోయిన మిగతా గంధర్వాంగనల ఆశ్చర్యాన్ని లక్ష్యం
చేయనివాడిలాగ...అర్థం చేసుకోని—చేసుకోలేని, అమా
యకుడి పోజుతో:

తీరికగా, కాఫీ అవశిష్టం అక్కడనే తీర్చుకుని, బయలు
దేరేటప్పటికి, పొద్దెక్కింది...నాయకుడు దీర్ఘ ప్రవాస
గతుడు కావడానికి ఉద్యుక్తుడయ్యే అవసరాన, స్వాధీన పతిక
అయిన అనుకూల వేసే అనురాగపు పేచీలన్నీ ఆ నవమోహ
నాంగి మావాడిమీద సాభినయంగా ప్రయోగించింది. నాయ
కుడు కూడా, ఈవిషయాల్లో ఆరితేరిన చేయిగనుక, ఆప్ర
దర్శనం చాలా అద్భుతంగా, బహు 'జయప్రదంగా' సాగి
పోయింది. వదలలేక...వదలలేక, ఒకరి కౌగిలి ఒకరు తప్పిం
చుకుని, విడిపోయేటప్పటికి, కృత్యాద్యవస్థ అయింది.

'రంగ... అబ్బ, ఎంత బాగుందోయ్' అన్నాడు అడుగు సాగిస్తూ: అర్థంలేని జవాబుక్రింద నేను, ఆతన్నివైపు శూన్యంగా చూసి, తల ఊగించాను.

'వదిలి, రాలేక పోయినాను.'

'పోనీ, ఉండి పోరాదూ'

'మరి, మదరాసుమాట'

'అయితే, బయలుదేరతియ్యి'

బిగ్గరగా నవ్వుతూ, పరిహాసంగా, 'ఈ విషయాలలో... ఇంకా అర్భకుడవేనోయ్ నీవు' అన్నాడు.

'ఏం?'

'ఈ అమ్మాయిని... మళ్ళా చూస్తానో, చూడనో'

'అదేమిటి...నీమాటలు అర్థంకావడంలేదు.'

'భాయీ! మోజు మిగుల్చుకుంటేనేగాని ఈ లాటి సందర్భాల్లో మజా లేదోయ్. ఈ అభినయ రూపకానికి సరిఅయిన భరతవాక్యం ఇదే. ఈ సంగతి ఆ అమ్మాయికీ తెలుసు: అదీగాక, వారాంగన విషయంలో, ఏకపత్నీవ్రతానుష్ఠానం చేయమంటావేం...జైత్రయాత్రకు బయలుదేరాం...ఇదో ఘట్టం... ఇక... కాలోవ్యయం నిరవధిర్విపులా చపృధ్వీ...ఇక్కడితో తృప్తిపడితే, మన రసిక జీవనంలో పెద్ద హంసపాదే...' అని విపులంగా వ్యాఖ్యానం చేశాడు.

'మహానుభావుడవు!'

'అవును, అనుభవంకోసం కాకపోతే అడుగు ముందుకు వేయవలసిన అగత్యం ఏమున్నదీ?'

—అర్థమయింది. ఆ సిద్ధాంతాలకి సద్వినియోగం ఆచారణరూపాన, చేయడానికి, ఆతనికి ఏలాటి అభ్యంతరము లేదని కూడా ప్రత్యక్షంగా అనుభవించ గలిగాను, సాహచర్య

భాగ్యాన...

తరువాత...ఎవరి దోవను వారు, విడిపోయినాం: కాని, అనుక్షణమూ, ఏదో అవకాశాన, ఎందుకో, అతని లీలలూ, సిద్ధాంతాలూ, జ్ఞాపకంవస్తూ...అతన్ని జ్ఞాపకం చేస్తూనే వచ్చినవి. నేను మరిచిపోవాలనుకో లేదు కూడాను:

—ఆచారం మార్చకుండా, డిశంబరులో, ప్రతిసంవత్సరమూ లాగా, మదరాసు వెళ్ళాను.

రెండు రోజులు, అక్కడ తారసిల్లిన స్నేహితు లంద రితో కలిసి గోష్టిచేయడంలో...కొత్త 'సినీమాలు' చూడ టంతో గడచి పోయినవి, తీరిక లేకుండానే. మూడోనాడు యూనివర్సిటీ లైబ్రరీకి వెళ్ళే ప్రయత్నాన, చాలా త్వరగా బయలుదేరి, పూర్వరంగ నిర్వహణానికి...హోటలుకు వెళ్ళాను...అక్కడ...కనబడ్డాడు...మావాడు!

నాప్రక్కనే కూర్చున్నాడు కాని, భావనాలీనుడిని కావడంచేత మొదట గమనించలేదు: అతడు పలుకరించనూ లేదు....పంచదార తక్కువై... కేక వేయడానికి మొదిలే టప్పటికి...కనబడ్డాడు...తల వంచుకుని, తన ధోరణిలో... తాను...

—ఎంత మారిపోయినాడు...ఎంతలో...

వెనుకటి రూపే లేదు...ఆశా, ఉత్సాహమూ, లేశమూ, ఛాయారూపాన. అయినా కనబడలేదు: అతడు అవునో కాదో అని నిదానించి, అనుమానిస్తూనే...

'కుమారస్వామీ!' అని సంకోచంతో......పలుకరిం చాను...నావంకతలఎత్తి చూసినతరువాత, అతడేనని, పోల్చు కోగలిగాను.

మాటాడలేదు...ఏమీజవాబు చెప్పలేదు. లేచి ఆతని వెంట బయలుదేరి, బయటికి వచ్చాను. మలుపుతిరిగి, వెంకట రంగంపిళ్ళె వీధి వెంబడి, కార్ స్ట్రీట్ మొదలుకు చేరాము.

'ఏమిటోయ్...విశేషాలు?' ఇక, ఉండలేక, సంభాషణలోకి దింపుదామని...పలుకరించాను. స్వామి, మౌనముద్రాంకితుడుగానే ఉన్నాడు...

'ఏం...అలా ఉన్నావు' అని...కొంచెం ఆగి, మరి కొంతదూరం పోయినతరువాత, మళ్ళీ అందుకున్నాను. మావాడు, నావంక తేరిపార చూసి...నిశ్చలంగా,

'బ్రతకాలని...యిష్టంలేక' అన్నాడు...

—కలవరపడి పోయినాను...ఏమనాలో తెలిసింది కాదు.

పార్థసారథి మండపంలో, వచ్చి కూర్చున్నాము. ఒకమారు, కలయజూచి, తటాలున లేచి... 'ఇక్కడవద్దు...వెళదాము, రా' అని, కదిలాడు. పోయి, రథంపక్కన జేరు కున్నాము...సిగరెట్లు...అంటుకున్నవి ... తాపీగా పొగ వూదుతూ...ఏదో ఆలోచించుకుంటూ, ఉన్నాడు,ఆతడు...

'ఏమిటి...నాతో...చెప్పవూ?' అని జాలితో, వాత్సల్యంతో అడిగాను, దీనంగా, భుజంమీద చేయివేసి:

నీళ్లు కమ్మిన కళ్లతో, నావంకచూసి, గాద్గదికం ఉట్టిపడుతూండగా ...' యాం చింతయామి సతతం ... మయి ... సా ... వి-ర-క్తా' అన్నాడు...నాకు, నవ్వూ, కోపమూ వచ్చినవి...ఇదుకా, ఇదంతా...

'అయితే...'

'నాకు తెలుసులే...నీఊహ...భవభూతి పద్యపాఠం పని అయిపోయింది!...నాకు, ఇప్పుడు...ఇక, కావలసింది...

ఆ ఒక్క అమ్మాయే...'

'మతం మార్చుకున్నా వన్నమాట'

'ఆ...పిల్లను చూసి...తరువాత మాట్లాడు...'

'అంత...అందంగా ఉంటుందా?'

'మనకు, అందనప్పుడు.........'

'ఫరవా లేదు లే......కథ ఏమిటో... సెలవియ్యి.'

'ఏం...నీవు కథగా వ్రాసుకుందామనా?'

'కాదోయ్...విని...సలహా చెపుదామని......చేత నైన......'

'చెపుతాను, కాని...ఒక ఒట్టు పెడతాను......యిష్ట మేనా?'

'ఊఁ'

'ఈవిషయంలో నీవు ఏమీ జోక్యం కలిగించుకో కూడదు...సరేనా...'

'చెడగొడతాననా భయం'

'అదేమీ కాదు...ఒప్పుకుంటే నే కాని...ఇక మాటా డను.'

'ఆలాగే...'

'అంటే కాదు...మాటమీద నిలవాలి'

'నమ్మకం లేదూ...పోనీ...'

'ఎబ్బె...అన్యథా భావించవద్దు... నా ఆందోళన... అంతా విన్నతరువాత...నీకే అర్థమవుతుంది.'

ఔనని తలఊపి, సావధానుణ్ణయినాను.

'అక్కడే...ఇందాక, మనం కూర్చున్నామే... అక్కడే ఆ అమ్మాయిని, మొదట చూసింది...చూడగానే మనసు నిలపలేక పోయింది.

'జరీ కొలుకుల ఉప్పాడ చీరెచెరగు చిరు గాలికి రెప రెప లాడగానే...పరవశుణ్ణి అయి పోయినాను...తల మీాద జాజిదండ, ఎంత అందంగా అమర్చుకుందని?...అబ్బ! ఎంత నాజూకుగా ఉందోయ్.

'రాక గమనిస్తూనే, ముందు, దూకుడుగా, జనాన్ని తొమ్ముకుంటూ, నడచిపోయి, ఆవరణలో, కాచుకున్నాను. నాపక్కనుంచే, రాచుకుంటూ లోపలికి వెళ్ళింది...ముఖం అప్పుడు చూశాను...ఎంత బాగుంది!

'అనుసరించి తిరిగాను, ఆ ఒత్తిడిలో ఎక్కడ మాటు పడి పోతుందో అని: బయటికి వచ్చిన తరువాత...ఇంకో జట్కాలో ఎక్కి...ఇల్లు కనుక్కోవడంకు వెంట వెళ్ళాను...

'ప్రతిరోజూ...ఆమె కనబడు తుందేమోనని... చుట్టూ పోస్టాఫీసు ప్రాంతాల, వాళ్ళ మేడముందర...ఎన్ని సార్లు తిరిగానో...

'మళ్లా వారందాకా, ఆమె దర్శనమే కాలేదు... ఇక్కడికే వచ్చింది...ఇక మనసు పట్టలేక,ఎదుటబడి...ఆమె ఏమనుకుంటుందో అనికూడా ఆలోచించకుండా, సాభిప్రాయం గా చూశాను...కాని జవాబు రాలేదు...నా విషయంలో ప్రసన్నురాలు కాలేదు...

'అంతటితో ఊరుకోలేదు. ఆమె చూడనప్పుడు ఒకటిరెండుసార్లు మీాద చెయివేశాను... ఈ... దీనుడు ... ఈజన్మకు అంతవరకే నేమో...నోచుకున్నది...'

ఆపలేక... వెక్కి వెక్కి ఏడవటం మొదలుపెట్టినాడు... నేను, ఏమీా అనలేదు...అప్పుడు కదిలించడం మంచిదికాదని. తన్ను తానే సముదాయించుకుని...

'ఇక చెప్పలేనోయ్...బాధగాఉంది' అని కళ్లుమూసు

కున్నాడు ... మళ్లా నీళ్లుకమ్మడం ... నాకంట బడటం యిష్టంలేక.

'ఇలా అధీరుడవయితే ప్రయోజనం ఏముందీ... కార్యభారం నామీద వేయరాదూ... సామంత్రు వాళ్ళ యింటికి వెళదామా?' అని ధైర్యంగా అడిగాను...

'లాభం లేదు'

'ఏమి?'

'గొప్పయింటిపడుచు...'

'అయితే మాత్రం?'

'ఎందుకు నాచేత అనిపిస్తావూ... నేను వెళ్ళివచ్చాను, ఇదివరకు...'

'కలుసుకున్నావా?'

—ఔనని తల ఊగించాడు. ఇనుమడించే నిరుత్సాహంతో, నేను...

'మాట్లాడావా?'

'ఆఁ'

'ఏమన్నది...'

'.........'

'చెప్పవూ?'

'అసంభవం...నన్ను ఆదరించ నన్నది...అనరాని మాటలన్నది...ఎంతో నికృష్టంగా చూసింది...'

'ఎలాగైనా లోబరుచుకోనలేవ్వూ?'

'ఉహు'

'కారణం'

'ఇంకొకరిని...ప్రేమించింది...'

'అంతేనా...ఆ అడ్డు తొలగిస్తే...'

'వద్దు...ఎన్నటికీ...నాది కాదు...ఆమెనైనా సుఖంగా ఉండనీ...'

'నిన్ను ఈలా చేసికూడానా...'

'పాపం ఆ అమ్మాయి ఏంచేసిందో గదా...ఆమె దోషం ఏమున్నదీ...ఈ అభాగ్యుడు ఆ అనర్ఘునికి అడ్డు వస్తాడన్న మాట...నన్ను...ఎందుకు ప్రేమించాలి?'

'ఉత్తమమైన స్త్రీ ప్రేమను...ఎందుకు నిరసించాలో?'

'అంగీకరించడమే కాకుండా...రెండో పక్షం కూడా ఉండకూడదూ...'

'పోనీ...వాడు...ఎవరు?'

'ఎవరైతేనేం?...ధన్యుడు...ధన్యతముడు...'

'ఏలా నిర్ణయించడం...'

'ఆ అమ్మాయి మనస్సే...ప్రేమే......ప్రమాణం...'

ఆ, ధోరణి అతివేల మవుతూన్నది...మాట మార్చడానికని,

'ఎండ ఎక్కింది...ఇక కదులుదామా?' అంటూ లేచాను.

' మంచిది...నీవు వెళ్ళు ' అన్నాడు కదలకుండా... నేనూ బదులు చెప్పకుండా మళ్ళా కూర్చున్నాను.

' అనంతరం...ఆచరణీయం ఏమిటి? '

'శైవుణ్ణి అయిపోతాను...'

'పోయి...'

'హిమవంతుణ్ణి ఆశ్రయించి...హృదయం కరగదు గట్టించుకుంటాను... ఈ దాక్షిణాత్యసంపర్కం...ఇక సహించలేను...శివుడికి తాపోపశమనం చేసిన నగరాజమే, నాకూ శరణ్యం...'

'అదేమిటోయ్... ఎవరో ఓ వైష్ణవవధూటి నిన్ను గ్రహించిందని... నిర్వేదంతో అస్త్రసన్యాసం చేయడమూ... విజృంభించి... వీరవిహారం చేయడమూ... ధీరుడికి ఉచితమైనదని...'

'ఇక ఆ ప్రమేయం వద్దు... మన్మథుడు మనమీద ఇంత మొండాగీతనం చేసినప్పుడు... ఇంకా వాడినే ఉపాసించమన్నావా... ఈ దెబ్బతో... రతికి నిత్యవైధవ్య ప్రాప్తి... మనసులో మొలకెత్తడం కాదు... కలలోనైనా ఎవరికీ కనబడకుండా చేస్తాను...... ఇదిగో...... నా హృదయంలో బంధించాను ఆ పుండాకోరుని... లాక్కు వెళ్ళి... మంచులో... లోతుగా స్థాపించి... ప్రమథ గణాన్ని చుట్టూ కాపు పెడతాను... తల ఎత్తాడా... త్రిశూలాల బారు దిగిపోతుంది... అదుగో... కదలుతున్నాడు... ఉండు, ఇక నీపని చెపుతా...'

నావంక చూడలేదు... నాతో మాటాడలేదు... నేను ఉన్నాననే స్పృహ ఉన్నట్టు తోచదు... లేచి, పరుగెత్తుకు... వెళ్ళి పోయినాడు... ఎక్కడికి ?

ఏమో... తరువాత, ఏమైనాదో... ఎవరికీ తెలియదు.

శ్రీ వేమన గ్రంథాలయము,
తేలప్రోలు.

సంధానం

పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి.

దాదాపు శతాబ్దం గడిచింది; సంఘాన్ని చట్టాలతో సంస్కరిస్తూనే వున్నాము. కాని యీ 1958 లో కూడా వివాహం అనేది పెద్ద సమస్యగానే వుంది. స్త్రీ పునర్వివాహ చట్టంతో మొదలుపెట్టిన స్త్రీ స్వాతంత్ర్యాన్ని—ఇంకా కొంచెం వెనక్కి పోయి—రాజారాం మోహన్ రాయి సహగమన నిర్మూలనంతో మొదలు పెట్టిందని చెప్పవచ్చు—శారదా చట్టమూ, విడాకుల చట్టమూ, వారసత్వపు చట్టమూ, పరదా చట్టమూ చాలామటుకు వృద్ధిచేసినయి కాని—పరిపూర్ణత్వం పొందించలేదు. దేనికో ఒకదానికి స్త్రీ ఎప్పుడూ ఇతరుల మీద ఆధారపడవలసి వస్తూనే వుంది.

పెళ్లిమటుకు పెళ్లిచూడండి—ఆడదానికి 20 ఏళ్లు వచ్చినప్పటికీ తనంతట తను, తన యిష్టం వచ్చిన వాణ్ణి, పెళ్లిచేసుకోలేకుండా వుంది. ఎవరో సంధానం కుదిర్చే వాళ్లుండాలె. పూర్వపురోజుల్లో ఆ బాధలన్నీ తండ్రి పడే వాడు—వూరు వూరూ తిరిగేవాడు—కట్నాలు పెట్టే వాడు—కింద పడేవాడు, మీద పడేవాడు; సహాయానికి వెనకాల తల్లివుండేది గాని—ఆమె సహాయ్యమంటూ ఏమీ లేదు. ఇప్పుడు మొగవాడు చేతులు కడుక్కొని నిశ్చింతగా కూర్చున్నాడు. భారమంతా తల్లిమీద పడ్డది—సరి అయిన అల్లుడికోసరం పొంచివుండి — గాలంలో పట్టి — కూతురికి వప్పచెప్పాలె.

స్త్రీలు చదువుకుంటున్నారు—స్వేచ్ఛగా తిరుగుతున్నారు—స్వాతంత్రం వచ్చిందనుకుంటున్నారు—గాని స్త్రీ పురుషుణ్ణి పెళ్ళుకోవటం ఇంకా కష్టంగానే వుంది. స్త్రీల సంఘం వేరు, పురుషుల సంఘం వేరు—వాళ్ల క్లబ్బులు వేరు, వీళ్ళ క్లబ్బులువేరు — వాళ్ళ కాలేజీలు వేరు, వీళ్ళ కాలేజీలు వేరు — నాటకాల్లో, సినిమాల్లో స్త్రీల ప్రత్యేకస్థలంవేరు—రైళ్ళల్లో ఆడవాళ్ళ పెట్టెవేరు—భోజనాల్లో ఆడవాళ్ళ పంక్తివేరు— బజార్లల్లో పురుషుడు ఎదురైతే స్త్రీ పది గజాల దూరంగా పోయి సైడుకాల వలలో పడవలసిందే! స్త్రీలకు బయట తిరగటానికి స్వాతంత్రం వచ్చింది కాని—పురుషుడితో తిరగటానికి పూర్ణ స్వాతంత్రం రాలేదు. స్త్రీ పురుషులు కలుసుకునేది ఎట్లా? స్వతంత్ర వివాహాలు అయ్యేది ఎట్లా? స్త్రీ తన ఇంట్లో పెద్దకుర్చీమీద కూర్చోవచ్చు—భర్తకు విడాకులు ఇవ్వటానికి ఆమెకే హక్కు వుండొచ్చు (పురుషుడికి పాలిగమీ వుంటే స్త్రీకి విడాకులు ఉండటం న్యాయమేగా)—వారసత్వపుహక్కు వుండొచ్చు—కాని సంపూర్ణ స్వాతంత్రం లేదని............

ఇంతకూ యీకథ 'తపతి' అనే పేరుతో మొదలు పెట్టక పోవటంవల్ల అనేక చిక్కుల్లో పడ్డది. నిజానికి శ్రీమతి తపతి అనాలిసింది. అల్లా అనటంవల్ల మీరు గ్రహించదగ్గ విషయాలు ఏమిటంటే, తపతి ఆడమనిషి అని (నదికాదని)—ఆమెకు వివాహం అయిందనీ (లేకపోతే శ్రీ కుమారి తపతి అనే వాణ్ణేగా!)—ఆమె యీ కథకు కథానాయకురాలో, లేక, దాదాపు కథానాయకురాలో అని. మీంపూహ చాలా మటుకు రైటే.

శ్రీసతి తపతి దాంపత్య కథానాయకురాలు అయితే కావచ్చునేమోగాని, శ్రీముఖ (అంటే ఆమె భర్త) ఎట్టి విధంగానూ కథానాయకుడు కాడు. పూర్వపు కథల్లో కథానాయకురాలూ కథానాయకుడూ, భార్యాభర్తలుగా వుంటటమో, లేక చివరకు కావటమో అన్నట్టూ వుండేది. కాని ఆ పద్ధతి 50 సంవత్సరాల కిందటనే, "చలం" కథలతోనే మారింది.

ఏది ఎట్లావున్నా, శ్రీముఖ కథానాయకుడు కాడు; కాలేదని అతనికి దిగులూ లేదు—ఏ హోదా కావాలని వాంఛా లేదు. తపతి పెళ్ళిచేసుకోక మునుపు ఎట్లా వుండేవాడో తెలియదు, కాని యీ 22 ఏళ్ళనుంచీ ఒక రకమయిన వేదాంతి అయినాడు.

ఆ వేదాంతమే పనికిరాదని శ్రీసతి తపతి భర్తకు జ్ఞాపకం చెయ్యని రోజు లేదు. అల్లా చెయ్యగా చెయ్యగా మంకువేదాంతి అయినాడు శ్రీముఖ.

ఉదయం 8 అయింది. శ్రీముఖ ఒక చేతిలో పేపరూ, రెండో చేతిలో వెలుగుతూవున్న సిగిరెట్టూ పట్టుకుని సందడి లేని దక్షిణంవైపు వరాండాలోకి వచ్చాడు. పడక కుర్చీలో పడుకొని నిశ్చింతగా ఆకాశంవంక చూస్తూ సిగిరెట్టు కాల్చుకుందామని ఆశ. ఇంతలో తపతి వచ్చింది, అతని మనశ్శాంతిని భంగం చెయ్యటానికి.

తపతి:—శ్రీ!—ఏం చేస్తున్నావు?

శ్రీ:—సిగిరెట్టు కాలుస్తున్నా.

తపతి:—ఎన్నిసార్లు చెప్పినా మానవుగదా సిగరెట్సు!—అవి లంగ్సుని తినేస్తయి శ్రీ!—కొంచెము తగ్గించవన్నా

తగ్గించుదూ!

శ్రీ చాలా శ్రద్ధతో వింటున్న వాడిలా తల వూపుతాడు.

తపతి:—Hopeless man!—సరే నే నేం చేస్తాను! ఇంతకూ అసలు సంగతి మరిచిపోయినా—నీ పాడు సిగిరెట్టుతో నన్ను డైవర్టు చేశావు—Hopeless man!—నాగరాయణ రాజుగారింటికి వెళ్ళి—ఆయనన్నా, ఆయన పెనల్లుడు సిర్వాణీ—మొన్న నే వచ్చారట—ఆయనన్నా, సాయంత్రం మనింటికి టీకి invite చేసిరా.—జ్ఞాపకముంటుందా?

శ్రీ:—ఏమిటి గిరాకీ?

తపతి:—నీకు బ్రెయిన్సు లేవు శ్రీ—మన 'సిగ్గు' పెళ్ళి విషయం నీవు బొత్తిగా పట్టించుకోటం లేదు—22 ఏళ్ళు వచ్చినయి—ఇప్పటికే లేటు—ఇంకా రెండేళ్ళుపోతే, అసలే ఇంపాసిబుల్—నేను మధనపడి చస్తూవున్నాను—నీకు చెప్పినా గ్రహింపులేదు. మన నిగ్గూ నిర్వాణీ మంచి ఈడూ జోడూ — మనం కొంచెం manipulate చెయ్యాలె.

శ్రీకుమారి నిగ్గుణకు ముద్దుపేరు నిగ్గు. తపతీ, శ్రీ—వాళ్ళ ఏవగింపులు, ఈసడింపులు, సాధింపులు, కయ్యాల మధ్య—శ్రీకుమారి నిగ్గుణాన్ని ఎట్లాగో కని, 22 సంవత్సరములు పెంచగలిగారు; కాని ఇంతవరకూ పెళ్ళి చెయ్యలేక పోయినారు.

నిగ్గులో ఎంచతగ్గ లోపం ఏమీ లేదు. పెద్ద చదువు చదువుకున్నది; బి. ఏ. ప్యాసు కాలేదనుకో— అయినప్పటికీ అది ఒక పెద్ద లోపం కాదు. నిగ్గు స్నేహితురాళ్ళను ఎంత మందిని కాలేజీలో వుండగా వున్నవాళ్లను వున్నట్లు ఎవ

గనరో నచ్చి గద్దలు తన్నుకెళ్లినట్లు తన్నుకుని వెళ్లలేము? వాళ్ళకంటె ఆను ఏంతక్కువ చదివింది? జిల్లాకలక్టరుకు కూడా భార్యా పనిచెయ్యగల చదువూ, నాగరికతా, చక్క-దనమూ ఆమెదగ్గర వున్నాయి. అయినప్పటికీ—!

ఏమయినా సరే యీసారి విశ్వప్రయత్నం చెయ్యాలె నని నిశ్చయించుకుంది శ్రీసతి తపతి. అందుకు మొదటి ఘట్టమే యీ టీపార్టీ.

సాయంత్రం నాలుగు కావచ్చింది. టీపార్టీకి అంతా సిద్ధమయింది. అందుకు అమర్చబడిన రంగస్థలం దక్షిణానైపు దొడ్డి. మామిడిచెట్టుకింద ఒక పెద్ద టేబిలూ దానిచుట్టూ అయిదు కుర్చీలూ వేశారు. కాని అతిథులు ఇంకా రాలేదు.

తపతి వరాండాలో సోఫామీద తెల్లని గుడ్డ పరుస్తున్నది. శ్రీ పడక కుర్చీలో కూర్చుని నిశ్శబ్దంగా సిగరెట్టు కాలుస్తున్నాడు. వూరుకోక తనుగూడ ఏదోసహాయం చేసినట్టుగా ఉంటుందని— "ఆ టేబిలు యీ వరాండాలో వేస్తే బాగుండేదేమో" అన్నాడు.

తపతి తలకాయ ఎత్తి అతనివంక మండిపడి చూచింది. "పనిస తర్వాత అందరూ తప్పులు పట్టేవారే ! పొద్దటినుంచీ ఒక్కదాన్నీ చచ్చిపోతూంటే చూస్తూవూరుకుని—ఇప్పుడు వచ్చి —అది ఇట్లా చేస్తే బాగుండేది!—ఇది అట్లా చేస్తే బాగుండేది!—నాకు తోచినట్టు, చేతైనట్టు, చేసేశాను— బాగావుండేటట్టు నీవే చెయ్యలేక పోయినావూ?—అంత చేసే వాళ్ళుంటే నేనుకూడా పడక కుర్చీలో గుర్రుపెట్టి నిద్రపోక పోయినానూ! —"

తపతి ఇట్లా మీద విరుచుకు పడగానే తను విన

నట్టుగా—తను అక్కడ అసలే లేనట్టుగా నిశ్శబ్దంగా కూర్చు న్నాడు, పాపం, శ్రీ.

నిజానికి ఒంటిగంటకు మొదలుపెట్టి తపతీ, వంటమనిషి వెంకమ్మా, నౌకరు రామాయీ సతమతమయి—ఇక్కడ కాదని అక్కడా, అక్కడ కాదని ఇక్కడా మార్చి—చివరకు దక్షిణవైపు దొడ్లో మామిడి చెట్టుకింద—టేబిలూ, కుర్చీలూ, మూడోసారి వెయ్యటంతో ముడిపడ్డది. దక్షిణవైపు దొడ్డి అంటే—అది తోటాకాదు—దొడ్డీకాదు—అడవీకాదు—అన్నిటిమాంశా కొంచెంకొంచెంగావుంది. ఆలోచించగా ఆలోచించగా అదే నచ్చింది తపతికి. స్వయంగా తను కుర్చీలు మొయ్యాక పోయినప్పటికీ, ముచ్చెమటలు పోసినవి తపతికి—సొమ్మసిలిపోయింది. ఇంతసేపూ శ్రీ ఆ వరాండాలోనే, ఆ పడక కుర్చీలోనే, గుర్రుపెట్టి నిద్రపోతు న్నాడు. తీరా అసాంతానికినిద్రలేచి అది ఇట్లాచేస్తే బాగుండేది అని అంటే ఎవరికైనా ఎంతకోపం వస్తుంది? తపతి ఆ ధోరణిలోనే భర్తకు ఇంకా ఎడాపెడా పెట్టేదేకాని, ఇంతలో శ్రీ కుమారి నిర్గుణ ప్రవేశించింది. తపతి ధోరణికి బ్రేక్ పడ్డది—కూతురు ముస్తాబుచూచి తనుగూడా విస్తుపోయి నిల్చుంది.

శ్రీకుమారి నిర్గుణ సెట్టింగుమీదికి ప్రవేశించే సినిమా నటిలాగా వచ్చింది వరాండాలోకి. పాముకూసంవంటి పట్టుచీర కొత్తస్టయిలులో కుచ్చెళ్ళు లేకుండా గ్రౌకులాగా చర్మాన్ని అంటుకునివుండేవిధంగా, నాజూగ్గా కట్టుకుని, మొహానికి పౌడరూ, పెదిమలకు ఎర్రరంగూ వేసుకుని నిగ నిగలాడుతూ నిల్చుంటే, ఆమె నిజంగా వనదేవతలాగానే వుంది.

తపతి:—నిర్మలా! చూడు!—ఆ కేశాలు అక్కడ అరేంజి
చేస్తే బాగా లేదూ?—శ్రీ ఇప్పుడు నిద్రలేచి అరేంజి
మెంట్సు బాగా లేవని గొణుగుతున్నాడు!

నిర్మ:—పోనిద్దూ!—ఆయనమాటలకు కేర్ చేసేదేమిటి!—
(చేతిగడియారం చూస్తూ) నాలుగు దాటిందే!

తపతి:—అదుగో నిర్యాణ్!—హల్లో!—రండి—మిమ్మల్ని
చూచి చాలాకాలమయింది—మీరావూరు రావటం
బొత్తుగా మానేశారు— శ్రీ!—శ్రీ!—నిద్రపోతు
న్నావా? మన నిర్యాణ్ వచ్చాడు.

శ్రీ నెమ్మదిగా కళ్ళు తెరచి—పడక కుర్చీలోంచి
లేచి—మాటిని చిరునవ్వు మార్గంలోకి తిప్పి—గబగబా
నిర్యాణ్ దగ్గరకు వెళ్లి షేకు హాండ్సు ఇచ్చాడు. ఏదో
మాట్లాడబోతే— ఇంతలో తపతి అడ్డంవచ్చి—"ముందు
కూర్చోండి" అని నిర్మ పక్క సోఫామీద కూర్చోపెట్టి—
"మీకు జ్ఞాపకంవుందో లేదో—ఇది నా డాటరు నిర్మల"
అన్నది.

నిర్యా:—జ్ఞాపకం లేకేమి—(షేకుహాండ్సు ఇచ్చి) బాగు
న్నారా!

నిర్మ:—థాంక్సు.

నిర్యాణ్‌కు 30 సంవత్సరములు లోబడి వుంటయి,
'లా' చదివాడు; కొత్తగా ప్రాక్టీసు పెట్టాడు. అయితే
నేం, అతని తండ్రి వుద్యోగంచేసి 2,3 లక్షలు సంపాదించి
ఇచ్చిపోయినాడు; ప్రాక్టీసు రాకపోయినా దిగులు లేదు.
అంతేగాక అతను మంచి రూపసిగాడా కావటంలో ప్రతి
తల్లీని అతన్ని అల్లుడుగా కోరుతున్నదంటే ఆశ్చర్యం లేదు.
కాని అతను ఇంతవరకు వివాహానికి వాలుపకపోవడా తప్పిం

చుకో గలగటం ఆశ్చర్యకరంగానే వుంది.

తపతి:—మానిగ్గ చిన్ననాటి స్నేహితుణ్ణి చూడాలని చాలా anxious గా వుంది. మానిగ్గ ఒక్క సారి స్నేహం కలుస్తే మళ్ళీ మరిచిపోదు.

నిర్మ్యా:— కాని నేనే చాలా మారిపోయినాను—నాకే ఆశ్చర్యం వేస్తుంది.

నిగ్గ:—కాని నాకళ్లకు చిన్నప్పటి అల్లరిపిల్లకాయులాగానే వున్నావు.

నిర్మ్యా:—నీవు అట్లా అంటే నాకు సంతోషంగానే వుంది కాని—oldish ఐనానేమోనని నాలో నాకు భయంగా వుంటుంది.

తపతి:—పిల్లలా ?

నిర్మ్యా:—ఛీ! ఛీ! — నాకింకా పెళ్లికాలేదు! అయినట్లుగా కనపడుతున్నానా?

తపతి:—free love?

నిర్మ్యా:—కాదు. నేను పెళ్లినే అంగీకరిస్తాను. Free love అంటేగానీ అనేవాళ్ళను చూస్తేగానీ నాకు నొంటు.

తపతి:— అయితే మీకు పెళ్ళిచేసుకోటానికి పోనటం ఏంటిగా వుందే!

నిర్మ్యా:— అడిగావు కనక అరమరక లేకుండా చెప్తాను. ప్రస్తుతం జరుగుతున్న పెళ్ళిళ్ళన్నీ నాకు నచ్చలేదు. పూర్తిగా, గాఢంగా, నిష్కల్మషంగా, పరస్పరంగా ప్రేమించుకుంటేనేతప్ప పెళ్లిచేసుకోవడం నాకు మనస్కరించదు. అంతవరకు నేచిక్కుండటానికి నాకు అభ్యంతరంలేదు.

తపతి:— మీరు చెప్పేది బాగానే వుంది. మానిగ్గ ప్రా

గూడా అచ్చుగా అదే. కాని మీరిద్దరూ ఐడియలిస్ట్సు అంటాను—చాలా ఆలస్యం అయింది!—నారాయణ రాజు గారింకా రాలేదే!— అదుగో!— వెయ్యేళ్ళండీ మీకు—రండి—! శ్రీ!—శ్రీ—! నిద్ర పోతున్నావా?— నారాయణ రాజుగారు వచ్చారు.

శ్రీ మళ్ళీ తాపీగా నిద్రనుంచి లేచి నారాయణరాజు గారికి షేకుహేండ్సు ఇచ్చాడు.

నారా:—ఆలస్యమయింది క్షమించండి—(నిగ్గు ముస్తాబు చూచి) ఏదో మామూలు 'టీ' అనుకున్నాను—పెద్ద అకేషన్ అల్లే వుందే !

తపతి:—పెద్ద అకేషన్ ఏముంది?—శ్రీ చెప్పలేదా ? ఇవ్వాళ నిగ్గు పుట్టినరోజు—చిన్న పార్టీ చేదామను కున్నాం.

నారా:—అయ్యో !—అట్లానా ?—శ్రీ చెప్పలేదేమి ?— నిగ్గుకు మంచి ప్రజంటు తీసుకు వచ్చేవాణ్ణే !

నిగ్గు పుట్టినరోజు కాదనీ—తపతి వచ్చి అబద్ధా లాడుతున్నదనీ శ్రీ బయట పెడదామని అనుకున్నాడుగాని పట్టాయించి వూరుకున్నాడు.

తపతి:—శ్రీ—మీకు తెలుసుగా—మరచిపోవటానికి పెట్టింది పేరు—ఇప్పటికే చాలా ఆలస్యం అయింది—టేబిలుదగ్గ రకు పోదాము రండి.

నిర్యాణ్ ఇంకా మూడు రోజులే ఆవూళ్లో ఉండేది. టీపార్టీ అయినప్పటినుంచీ — అంటే వారంరోజులనుంచీ నిర్యాణ్ రోజూ అక్కడికి వచ్చేటట్లూ—వచ్చి నిగ్గుతో ఒంటరిగా ఒకటి

రెండు గంటలు గడిపేటట్లూ తపతివాణా నేజి చేస్తూనే వుంది; వరోజు కారోజు కొత్త ప్లాను వేస్తూనేవుంది. ఒక రోజు పై)వేటుకోర్టులో టెన్నిసు ఆడేటట్టు చేసింది—ఒకరోజు కారులో ఒంటరిగా షికారుపొయ్యేటట్టు చేసింది—ఒకరోజు సినిమాకు పొయ్యేటట్టుచేసింది—కాని వ్యవహారం ఒక గట్టు ఎక్కినట్టు తోచటంలేదు. ఆరోజు ఏదో తిరుగులేని మూలికగా ఒకటి ప్రయోగించాలె ననుకుంది తపతి.

ఆరోజు సాయంత్రం 5 గంటలకు వచ్చి కారులో నిన్ను షికారు తీసుకు వెళ్ళతానని అన్నాడు నిర్యాణ్. కనుక 5 గంటలకు తప్పక రాగలడు. దక్షిణ వైపు వరాండాలో ఒక్కర్తే కూర్చుని అతని రాకకై నిరీక్షిస్తున్నది తపతి.

ఇంటికి మెయిను గేటు వుత్తర వైపున వుంది. ప్రస్తుతం మూయబడి వుంది. 5-10 నిముషాలకు గేటువద్ద కారు హారన్ రెండుమూడుసార్లు మోగింది. తపతి ఆజ్ఞల ప్రకారం రామాయి వెళ్ళి గేటు తీశాడు. కారులోపలికి వచ్చింది.

కారులోనుంచి నిర్యాణ్ దిగాడు; మెట్లు ఎక్కి సావిట్లోకి వెళ్ళాడు. ఇంతలోనే తపతి రొజుకుంటూ, రొప్పుతుంటూ— "అయ్యో!—ఇంకేముంది!—అయ్యో—నా కొంప పోయింది!—అయ్యో! — ఇక్కడ ఎవరూ లేరు టర్రా!—అయ్యో!—అయ్యో!—"అనిమధ్యమధ్య అంటూ—పరుగెత్తుకుని దక్షిణ వైపు దొడ్డోంచి సావిట్లోకి వస్తూన్నది.

అక్కడ నిర్యాణ్ణి చూచి అతన్ని దాదాపు కావిలించుకుని "అయ్యో!— అయ్యో!—దేముడల్లే వచ్చావు నాయనా!—నన్నురక్షించు తండ్రీ!—నిగ్గు గుటక లేస్తూంది! మునిగిపోతూంది!—పో!—పో!" అంటూమాట గొంతుగుడులోకి దింపి—మూర్ఛ పోవటానికి సిద్ధపడ్డది.

నిర్మల్ ఆదుర్దాతో "ఎక్కడా? — ఎక్కడా ?" అన్నాడు.

తపతి "Swimming pool" అని ఒక మాట మాత్రం అనగలిగింది. వెంటనే మూర్ఛపోయింది. నిర్మల్ సోఫామీద పడేసి పూల్ కేసి పరుగెత్తాడు.

ఆ తోటా—దొడ్డీ—అన్నీ కాని పెద్ద ఆవరణంలో ఒక మూల ఎత్తుప్రహరీలతో చుట్టుబడి ఒక ప్రైవేటు "Swimming pool" కూడా వుంది. దానిని శ్రీ తండ్రి నిర్మించాడు. శ్రీ తండ్రి హయాంలో శ్రీ కుటుంబం ఒక వెలుగు వెలిగింది. శ్రీ తండ్రి చచ్చిపోతూ ఎక్కువ సౌకర్యాలూ తక్కువ రాబడీ కలిగినటువంటి ఇల్లూ—తోటా—దొడ్డీ— స్వల్ప ఆస్తి శ్రీకి ఇచ్చి పోయినాడు. శ్రీ కూడా కుటుంబ గౌరవం కాపాడటానికి వాటి నన్నిటినీ పోషిస్తూవుండా ఎల్లాగో అప్పో సొప్పో చేసి నెట్టుకు వస్తున్నాడు. నేటివరకూ కూడా శ్రీ కుటుంబం aristocratic గానే పరిగణింప బడుతూంది ఆ ప్రాంతాల్లో.

ఆ Swimming pool దగ్గరికి పరుగెత్తాడు నిర్మల్. ఒక్కడే నిలబడి చూశాడు. ఆమె నీళ్ళలో గుటకలు వేస్తోంది. పక్కన ఒక చీర, బాడీ, ఒక తువాలూ పెట్టి వున్నాయి. పూల్లో స్నానం చెయ్యటానికి వచ్చి ప్రమాదవశాత్తూ ప్రాణంమీదకి తెచ్చుకున్నది అనుకున్నాడు నిర్మల్. రెప్పపాటులో సూటూ, బూటూ విప్పి, శక్తితో దూకాడు నీళ్ళల్లోకి, ముందూ వెనకా ఆలోచించకుండా.

అతను ఈదుకుంటూ ఆమె దగ్గరకు పోయినాడు. ఆమెకు ఒక చెయ్యి ఆధారం తగలగానే నిర్మల్ మెడకు పెనవేసుకున్నది. ఇద్దరూ కలిసి మునిగిపోయినారు. నీళ్ళల్లో

ఆమెను ఎట్లాగో తప్పించుకుని పైకివచ్చాడు నిర్మల్. ఆమె పైకిరాగానే కాళ్లకనుంచి ఆమెను పాటువేసుకుని, మెల్లిగా యీదుకుంటూ మెట్లదగ్గరకు తీసుకవచ్చాడు. ఆమె అలుపుచేత ఇంకా రోజుతూనే వుంది.

ఆమెను ఆ స్థితిలో బయటకు తీసుకు వెళ్ళటానికి కొంచెం సంకోచించాడు నిర్మల్. ఆమె సంపూర్ణంగా విగతవస్త్ర అయివుంది. నీళ్ళల్లోవుంటే ఏదో ఒక మోస్తరు ఆచ్ఛాదనగా వున్నట్టు అతనికి తోచింది. బయట పడేస్తే అదికూడా వుండదేమోనని సంకోచిస్తూ ఆమెను అట్లానే పట్టుకుని రెండు మూడు నిమిషాలు నిల్చున్నాడు. ఇంతలో నిగ్గు కళ్లు తెరచింది; కొంచెం రొప్పుకూడా తగ్గింది.

"మీరా! —మీరేనా!—అయ్యో, అయ్యో!— నన్ను వదిలి పెట్టండి! —నాకు చెడ్డసిగ్గుగావుంది!"

"వదిలి పెడితే—నిల్చోలేవేమో!— పడిపోతావేమో!—"

"భర్యాలేదులేండి—మీధర్మాన నాకు ప్రాణాలు దక్కినయి ఇవ్వాళ్ళ—ఇక భర్యాలేదుగాని—నాకు సిగ్గుగా వుంది—వదిలిపెట్టండి."

"ఇంతలో తొందర ఎందుకూ?—ఏకంగా బయటకు తీసుకు వెళ్ళి వదిలిపెడతానులే."

"అయ్యో!—వద్దండీ! —వద్దు!—నేనింకా స్నానం చెయ్యాలె—ఇందాకటినుంచీ ఈత నేర్చుకుంటున్నా—మీరు నన్నువదిలిపెట్టి గోడ అవతలకు వెళ్ళితే నేను చీరకట్టుకుని వస్తాను."

"నిగ్గూ! నేను దగ్గరలేకపోతే నీవు మళ్ళీ మునిగి పోతావు—కావలిస్తే ఈతకూడా నేర్పుతాను—ఏం?—ఏ

వుంటావు?—చెప్పూ!—"

"అయ్యో!—వూరుకోండి!—అబ్బ!—వుండండి!—ఎవరన్నా వస్తారేమో!"

నిగ్గు ప్రాణాలు రక్షించటానికి నిర్యాణ్‌కు దాదాపు 20 నిమిషాలు పట్టింది. తపతి సోఫా మీద పడుకుని క్లైమునోటు చేస్తూనేవుంది. దూరాన నిగ్గూ నిర్యాణూ రావటంచూచింది; ఇంకా మూర్ఛలో వున్నదానిలాగానే కళ్లు మూసుకుంది.

ఎక్కడనుంచి వచ్చిపడ్డాడో, శ్రీకూడా ఆసమయానికే వచ్చాడు అక్కడికి. ఆఇద్దరూ swimming pool నించి రావటం చూశాడు, తను తండ్రి అయినందుకు కొంత అదుపు చెయ్యాలె ననుకొన్నాడు.

వాళ్ళు దగ్గరకు రాగానే నిర్యాణ్ని పలకరించాడు "నిర్యాణ్, నీ వాలకం బాగాలేదు. నా డాటరంటే నీకంత చులకనా?" అన్నాడు.

నిర్యా:—అదికాదండి. నిగ్గు స్నానికి పోయి పూల్లో మునిగి పోతూంటే నేను సమయానికి పరుగెత్తుకు వెళ్లి ఆమెను బయటకు తీశాను. అంతకంటె నేను చేసిన తప్పులేదు.

శ్రీ:— (వెకిలిగానవ్వి) నిర్యాణ్, ఇంతకంటె మంచి సాకు చెపితే బాగుండేది. మానిగ్గు చేపలాగా ఈదగలదని నాకుబాగా తెలుసును. ఒక్కగుక్కతో పూల్ని రెండు సార్లు చుట్టగలదు—దాంటో మునిగిపోతూవుంటే నీవు వెళ్ళి రక్షించావు?—చాలా మంచి పని చేశావు!

శ్రీ తెలివితక్కువతో తపతీనిగ్గుల ప్లానంతా బోధపడ్డది నిర్యాణుకు. మూర్ఛలోవున్న తపతివంక అథాట్టుగా చూచాడు. తపతి ఒక కన్నుమాత్రం తెరిచి, దాంతో

శ్రీవంక బాకులూ బల్లాలూ పొడిచేటట్టుగా చూస్తున్నది. నిగ్గు మాట్లాడకుండా తలవంచుకుని లోపలికిపోయింది. నిగ్గును చూస్తే అయిదు నిమిషాలకింద నిర్యాణుకు కలిగిన ఉత్సాహమంతా ఇప్పుడు మాయమయింది. అసహ్యత జనించింది.

నిర్యాణ్ శ్రీవంక తిరిగి "నాదే పొరపాటు నన్ను క్షమించండి" అని తిరిగి చూడకుండా కారుదాకా పోయి, కారులో ఎక్కి వెళ్ళిపోయినాడు.

తపతి గొప్ప విసుగుదలతో లేచి, శ్రీని కోప్పడటానికి కూడా నోటమాటరాక బల్లమీదవున్న Act VII of 1967, "విడాకులచట్టం" తీసి, పేజీలు గబగబా తిరగవెయ్యటం మొదలుపెట్టింది. శ్రీ ఏదో తెలియని తప్పుచేసినవాడిలాగా పడక కుర్చీలో కూలపడ్డాడు.

[illegible] గ్రంథాలయ సంస్థ
[illegible]

ఉష

సౌరీస్

గోపాల్ దగ్గరనుంచి వుత్తరం వొచ్చింది, క్రిస్మస్ శలవులు వాళ్ళింట్లో గడపమని ఆహ్వానిస్తూ—మధ్య ఉషకి నన్ను చూడాలని వుందనికూడా వ్రాశాడు.

నేను [illegible]లో చిన్నప్పుడు గోపాలూ ఉషా నాకు పరిచయమైనారు. వాళ్ళప్పుడు పదిహేనేళ్ళుంటాయి. గోపా[illegible] అంటే ఉష మాకన్న చిన్నది. ఉష ఒకటే [illegible] చేసేది— దానికితోడు మొండిపట్టు పట్టిందంటే, వొది[illegible]. [illegible] జ్ఞాపకం వుంది ఆ పిల్ల నాకు—అల్లరి [illegible], కొంటె నవ్వూ, గాలిలోఎగిరే ఎర్రని జుట్టూ. వొంటి [illegible]కూడా ఎరుపే. ప్రతిరోజూ సాయంత్రం వాళ్ళయింటికి [illegible]. వాళ్ళ అమ్మగారుకూడా వొచ్చి [illegible] చూస్తే నాకు చాలా [illegible]. ఆమె చాలా "స్మార్ట్" గానూ [illegible]. ఆమెకు నన్ను చూస్తే అమితమైన [illegible] కూచునేది [illegible], నేను [illegible]నే నన్ను నవ్వుతో పలకరించి, మా అంద[illegible] [illegible]ది.

మా నాన్నగారికి బదిలీ కావడంతో ఆ వూరినుంచి వెళ్ళిపోయిన తరువాత వాళ్ళసంగతే నాకు తెలీదు— [illegible] నన్ను [illegible] గోపాల్ మా

హాస్టలుకి వచ్చిందాకా. యీ ఐదేళ్ళల్లో వాళ్ళింటో జరిగిన సంగతులన్నీ చెప్పేశాడు—నేను వెళ్ళిన కొద్దిరోజులకే వాళ్ళమ్మ చచ్చిపోయిందనీ; తన చదువు పూర్తి అయిందనీ; ఉష బి. ఏ. చదువుతోందనీ.

మళ్ళీ యిప్పుడీ వృత్తాంతం.

శలవ లివ్వగానే నేను ఆహ్వానం ప్రకారం ఏలూరికి ప్రయాణమైనాను. మెయిలులో తొమ్మిదింటికి అక్కడ దిగాను; సామాను కూలివాడినెత్తిన పెట్టి వాళ్ళింటికి వెళ్ళాను.

ఆ పెద్ద తోటమధ్యవున్న యిల్లు బాగా గుర్తు. సప్తమి చంద్రుడు పొడుగాటిచెట్ల నీడల్ని యింటిమీదికి పాకిస్తున్నాడు. ఇల్లు చీకటి—ఏ సందడీ లేదు. ఇంటికి ఎదురుగా నుంచుని ఏమిటా అని చూస్తున్నాను. అప్పుడే నిద్ర పోతున్నారే! డాబామీదికి వెళ్ళే తెల్లని మెట్లమీద ఒకామె సన్నగా, పొడుగ్గా, జుట్టు విరబోసుకుని, నుంచుని నావంక చూస్తోంది. ఈ మిస్టీరియస్ వెన్నెల్లో ఆ ఉష!—ఎంత ఎదిగింది!

దగ్గిరికి వెళ్ళాను. ఆమెయే నా ఉష! ఎంత మారిపోయింది! చచ్చిపోయిందని తెలీకపోతే ఆమె ఉమాదేవే అనుకుందును. సరిగా తల్లివలె తయారయింది—ఆ దయా, ఆ దిగులూ. పూర్వం ఉమాదేవి ఇట్లానే యీ మెట్లమీదనుంచే నన్నూ, మా ఆటలూ గమనిస్తూ నుంచునేది! ఎంతగా మారిపోయింది ఉష! ఆకళ్ళల్లో అల్లరంతా ఏమయింది? ఆడపిల్లలెంతలే త్వరగా మారిపోతారు! ఈ 'సీరియస్' ఆమేనా, ఆ కొంటెపిల్ల! యీ మార్పుకు కారణం?

"ఉషా!" అన్నాను రెండుచేతులూ పట్టుకుని. నావేళ్ళు

తిరిగి నిదానంగా చూచింది—వెన్నెల కలగచేసే జుట్టునీడ ల్లోంచి. నన్ను గుర్తుపట్టిందా అసలు!

"నన్ను మరచిపోయినావా!"

నాకు అర్థంకాని ఏమోహర్షతో తర్రపడుతోందేమో నను కున్నాను.

"నేను వస్తే నీకు సంతోషంగా లేదూ?"

బాగా తలవంచుకుంది—వక్షంమీద తననీడమీదికే. ఏదో దిగులులో వుంది.

ముందు కూలివాణ్ణి పంపించాలని, రెండు మెట్లుదిగి—వరండా వెన్నెలలో కొంచెంగా కనబడుతున్న హాలులోకి ...—సామానులు సోఫామీద పెట్టించి, డబ్బులిచ్చి, కూలి వాణ్ణి పంపాను. వెంటనే ఒక్క గంతున ఉషను కలుసు కున్నాను.

నేను వెళ్ళేటప్పటికి తోటచివర చెట్లచీకట్ల లోకి చూస్తోంది, అప్పుడే నన్ను మరచిపోయినట్లు!

"ఉషా!"

కళ్ళను మెల్లిగా చీకట్లోంచి తీసి, నావంక నిదానంగా చూసింది. ఆచూపులోని దిగులు భరించలేక నాగుండె పెద్ద మూలుగు మూలిగింది.

"ఎందుకు దిగులుగా వున్నావు?"

మాట్లాడ లేదు.

"నేను. వచ్చినందుకా? లేక ఎప్పుడూ యిట్లానే వుంటావా?"

"........."

మెల్లిగా, గంభీరంగా, ఆచెట్ల చీకట్లలోంచి మాటాడు తున్నట్టుగా "వస్తే, నాకేం?" అన్నది.

నాకు గుండె కుంగి పోయింది.

"నీకోసమే వొచ్చాను."

"నా . . . కో . . . స . . . మా ? టూ . . . లేట్!"

చలేసింది. భయపడుతో, గాలిలో, కామినీ పువ్వుల వాసన మెట్లమీదికి తొంగి చూసింది. చంద్రుడు చిన్న మబ్బువెనక్కి వెళ్ళాడు.

"నా . . . కో . . . స . . . మా? . . ఏన్నాళ్ళకువిన్నాను! . . . ఎంత . . . తపించాను ? . . . ఏం . . . లాభం? . . . ఇప్పుడు . . . ఇన్నేళ్ళకి!"

షాక్ అయిపోయినాను. తలలో ఆలోచనలు పోయినయి. అప్పుడే మబ్బులోనించి కొంచెం బయిటికి వొస్తున్న చంద్రుడి వెన్నెలా, చీకటి చెట్ల గంభీరత్వమూ, ఉపకంఠమూ—ఇవన్నీ సబ్ కాన్షస్ గా పనిచేసి, నన్ను ఏసగం మేలుకున్న లోకంలోకో కంపాయి. మెల్లిగా నా చెయిపట్టుకుని డాబామీదికి తీసుకువెళ్ళింది ఆమె. మాట్లాడుతోంది—నాతోనో లేక, ఆ చెట్లతోనో, ఆకాశంతోనో.

"అతను నాకంటె బాగా చిన్నవాడు. మాయింటికి గోపాల్ తో వొచ్చేవాడు. చూసిననిమిషంనించీ అతనే లోకమైనాడు నాకు. నాకళ్లు ఆడుకునే అతనివెంట తిరిగి, ప్రేమించమని అడిగేవి. అతనుమాత్రం అర్థంకాని ఆమాయికమైన పాప.

"అతనిమీద నాకుగల ప్రేమ దేవుడికి తెలియాలి గాని నాకు చెప్పడానికి చేతకాదు. అతను కనపడగానే నా గుండెలు కొట్టుకొనేవి, కాళ్లు వొణికేవి. ఏంచెయ్యాలో తెలీదు. వూరికే అతన్ని చూసి నవ్వి వూరుకునేదాన్ని మాటాడలేక. మళ్ళీ—'యీ వెర్రి కుర్రాడికోసమేనా నేను

వసే విరహమూ, ఆవేదనా!' అనుభవించాన్ని. అంత చిన్న వాడిమీద నాకీ ప్రేమయేమిటి? వికృతమని నా ప్రేమని అణచుకోడానికి ప్రయత్నించేదాన్ని. ఎంత ఆపుకున్నా ఆగేదికాదు ఆ ప్రవాహం..."

ఆగి ఎక్కడో చూస్తోంది. నేను చెట్ల చివర్ల వెనక నించి వెలుగు నీడలతో ఆమెమీద పడుతున్న సప్తమినాటి ఇంద్రజాలపు వెన్నెట్లో ఆమె మొహంవంక చూస్తున్నాను. గుడ్లగూబ కూసింది.

"మా చెల్లెలు వచ్చింది."

"నీకు చెల్లెలు వుందా?..." అని ఇంకా ఏదో అడగబోయ్యే నా ప్రశ్నని వినిపించుకోలేదు ఆమె.

"వాళ్ళిద్దరికే స్నేహమయింది. ఈడు జోడుగా ఆడుకునేవాళ్ళు. నవ్వులూ, కబుర్లూ. నేనుగూడా వాళ్ళిద్దరితో కలవాలని ప్రయత్నించాను. ఒకరోజున సుశీలా అతనూ దాగుడుమూచి ఆటలోవుంటే నేను తల్లిగా వుంటున్నాను. ముందర అతను సిగ్గుపడి వెళ్ళిపోతున్నాడు. సుశీలబలవంతం నిరాకరించలేక ఆగాడు. అతను దొంగ అయినాడు. వొణుకుతున్న నా చేతులు జాచి, అతని కళ్ళుమూశాను. నాకెంతో సంతోషమయింది. సుశీ దాక్కుంది. కళ్ళుమూసిన అతన్ని ముద్దుపెట్టుకోవా లనిపించింది. అతనికళ్ళమీదనించి చేతులు తీసి, రెండుబుజాలూ పట్టుకుని నా వేపు తిప్పుకున్నాను. 'నీకో రహస్యం చెపుతాను' అని అతన్ని దగ్గిరికి లాక్కుని సుశీ ఎక్కడ దాక్కుందో చెప్పాను. అతని మొహం ప్రకాశించింది. నాచేతుల్లోంచి విదిలించుకొని ఎదురుగుండా నుంచున్నాడు.

'ఆటల్లో కికీలు చేస్తున్నావు' అన్నాడు. అతని మాటల్లోని కటుత్వానికి నేను సిగ్గుతో కుంగిపోయినాను.

కొరడా దెబ్బ కొట్టుకున్నా నేనుచేసిన పొరపాటూ, సిగ్గూ, బాధా, పోతుందా అనిపించింది. చిన్నపిల్లల ఆటలో వున్న దాన్ని నేను జోక్యం కలగచేసుకోకుండా వుండలేనందుకు నన్ను చూస్తే నాకే అసహ్యం వేసింది. మర్నాడు అతను వచ్చేప్పటికి నేను కుర్చీలో కూచుని చదువుకుంటున్నా.

" 'ఆడదాము రావూ' అని పిలిచింది నన్ను సుశీల.

" 'నేను రాను' అన్నాను.

"చాలాసేపు బతిమాలింది, కాని నేను ఒప్పుకోలేదు. చివరకి అతన్ని పిలిచి, 'చూడు, అక్కయ్య మనతో ఆడకోదట. నువ్వు అడుగు వస్తుంది' అని లోపలికి వెళ్ళింది.

"నా చిన్న ప్రియుడు నావంక చూస్తూనుంచున్నాడు. 'మా మీద కోపమా? రారూ? మీరు ఆడకపోతే మాకు సరదాగా వుండదు' అన్నాడు. విధిలేక అతని వెంట వెళ్లాను.

"రోజు రోజూ నా ప్రేమ ఎక్కువైపోతోంది అతని మీద. అతని మొహం చూసినప్పుడల్లా నా మొహానికి అనుకోవాలనిపించేది. అతని రంగు ఎట్లావుండేది! మాట్లాడినప్పుడల్లా ఎర్రబడేది అతని మొహం. నాకన్నిటికన్న యిష్టం ఆతని కళ్ళు. రోజూ మనం మాట్లాడేవే అతను మాట్లాడితే చాలా గొప్పగా వినపడేవి.

"అతను నాపేరు వుచ్చరిస్తే వినాలని వుండేది. ఒక నాడు అతని అమ్మగారికి గులాబీపూలు అతని చేతికిచ్చి పంపిస్తూ, 'ఎవరిచ్చారని చెపుతావు?' అన్నాను.

" 'నావంక చూచాడు' మీ రేనన్నట్లు.

" 'నాపేరు నీకు తెలీదా?'

" 'తెలుసు'

" 'తెలిస్తే చెప్పు' అని ఆశతో అతని పెదవులకేసి

చూస్తున్నాను, నా పేరు అనేప్పటి అందంకోసం.

" 'ఫరవాలేదు. మరిచిపోను లేండి' అని వెళ్ళిపోయి నాడు తొందరగా.

"మళ్ళీ అంతసిగ్గా అతనికి! జవాబు మాత్రం టక్కున కొట్టినట్టు చెపుతాడు.

"ఒకసారి నాతోంటో బావుండక ఆ వరండాలో కుర్చీలో పడుకున్నాను. తోటలోనుంచి సుశీల పరిగెత్తుకుంటూ వొచ్చి, నావొళ్ళో పెద్ద లిల్లీ పువ్వుల గుత్తిని పడేశింది.

" 'ఎక్కడివి?' అన్నాను చేతులో పట్టుకుని. మాతోటలో లిల్లీ పూలు లేవు.

" 'నీకియ్యమని అతనిచ్చాడు' అంది

"గొప్ప ఆనందంతో వాటిని నా మొహానికి అద్దుకున్నాను — నా ప్రియుడిచ్చిన ఆ సుందరమైన మొదటికానుకని. వాటి పరిమళం నన్ను మత్తులో ముంచింది. అతను చూసినట్టే పిచ్చిగా చూస్తున్నాయి, నావంక ఆపువ్వులు— అంత అమాయకంగానూ. నా సంతోషానికి మితిలేదు.

"అతను వొచ్చాడు, కలవరపడే నా హృదయం మీద గంతువేస్తో. నన్ను చూసి ఆగి, తిరిగి, ఒక్కమాట లేకుండా సుశీలతో ఆడుతున్నాడు.

" 'ఎంతబిడియం' అనుకున్నాను.

"ఎండ నామీదికీ వాటి మీదికి పాకిందాకా, ఆ పువ్వుల్ని చేతులో పట్టుకుని దుర్భరమైనకలలు కంటున్నాను. ఆడుకొని అలిసి వాళ్ళిద్దరూ నాకాళ్ళముందు కూచున్నారు.

" 'అక్కయ్యా, యీ పూవుల మొక్కలు కావలిస్తే తెచ్చి పెడతాట్ట వాళ్ళింటినించి' అంది సుశీల, నేను ఆప్యాయంగా విడవని వాడిపోతూన్న పూలగుత్తివంక చూస్తో.

"'తెచ్చిపెడతావా? నాకెంతో కావాలి.' అతను నావంక నిదానంగా అమాయకంగా చూశాడు ఆవుదయాన.

"'ఎంత బావున్నాయో యీపువ్వులు?' అన్నాను సంభాషణ పెంచడానికి.

"బద్దలయ్యేట్టు కొట్టుకునే నాహృదయరవాన్ని వినసే వినకండా, మాట్లాడకండా కూచున్న అతన్ని చూస్తే, ఒక్క సారి ఆబుగ్గల్ని నొప్పిపుట్టేట్టు గిల్లి, 'నీకేం కళ్ళులేవా? మొద్దువా?' అని అడగగలిగితే! మళ్ళీ నాకోపానికి నాకే నవ్వు వొచ్చింది.

"ఇంతప్రేమగా పువ్వులు తెచ్చింది చాలదూ? ఇంకా అసంతృప్తేనా? అయినా నాతో మాట్లాడ్డానికి అతనికి సంగతులేముంటాయి? ఏమన్నా మాట్లాడితే మాత్రం? శాంతి వొస్తుందా? ఏమిటో—అప్పుడట్లా అనిపించింది.

"'ఆడి ఆడి అతని మొహం ఎట్లా ఎర్ర బడ్డదో!' అంది సుశీల.

"నేనతనికేసి చూశాను. అతని చూపులూ నా చూపులూ కలిశాయి. ఏమిటిది ? నావూపిరి ఆగింది. నిజమా ? దేనికోసం తపిస్తున్నానో—దేనికోసం జపిస్తున్నానో—దేనికోసం కలలు కంటున్నానో—ఆ మిరేకిల్ జరగబోతోందా వాస్తవప్రపంచంలో? ఆఎరుపు ఎక్కువ ఆడినందుకు కాదు. ఒక్క మొహమేకాదు, చొక్కాపైన ఆమెడా, చేతులూ— అతని దేహమంతా మెరిసి పోతున్నది కొత్తకాంతిలో. ఆ కొత్త సిగ్గేమిటి? ఆ అమాయకపు కళ్ళల్లో ఎన్నడూలేని ఆవెలుగేమిటి ? కాదు—ఆవుదయ సూర్యుడు కల్పిస్తున్న ఇంద్రజాలం కాదు. నావొళ్ళుమరచి నేను గొప్ప యక్స్టసీలో పడ్డాను. నేనూ, అతనూ, ప్రపంచమూ, ఆ సూర్య

కాంతిలో కరిగి ఏకమైనాము, ఆ నాటి ఉదయాన, జాజిమల్లెల పరిమళాల్లో.

"అతను వెళ్ళడానికని లేచినప్పుడు మెళుకువ వచ్చింది. మాయిద్దరి కళ్ళూ కలిశాయి. అదే ఆఖరుచూపు. అతను వెళ్ళిపోయినాడు. మళ్ళీ అతన్ని చూడలేను. ఆవూరే వొదిలి వెళ్ళిపోయినాడు. గంటలు—రోజులు—నెలలూ గడచిపోయినయి. తిరుగుతున్నాను—మాట్లాడుతున్నాను—కాని నేను యీ లోకంలో బతకటం లేదు—ఏలోకంలోనూ బతకటం లేదు—అతని లోకంలో తప్ప.

"ఎప్పుడో ఒకప్పుడు ఏజాజిమల్లె పూసినఉదయాన్నో, తిరిగి మళ్ళీ కోవెల కూసిన వెన్నెల సాయంత్రాన్నో, 'ఒకవేళ మళ్ళీ వొస్తే?' అని కళ్లు తురాయి పూరేకుల మీదనుంచి గేటువంక చూశేవి ఒక్క నిమిషం.

" 'వొస్తేమాత్రం ?' . . . అని మూలిగేది ముసలి హృదయం.

" 'నీవయసెక్కడ, అతని వయసెక్కడ?' అని పకపకా నవ్వేది నావివేకం.

"నాప్రేమకి అతన్ని బలియిస్తానా?

"దేవుడు ప్రేమనిచ్చాడుగాని, ప్రేమించేందుకు వ్యక్తిని అందించలేదు. మోహమంటే, అదివేరు. కాని ప్రేమ అనే అగ్నిని చల్లార్చే విధమెట్లా? ఆదాహాన్నెట్లా తీర్చగలం?''

అని ఆగి చుట్టూచూసింది. తన విరహాగ్నితో కాలిపోతున్న ఆచుట్టుప్రక్కల ప్రపంచంలో ఎక్కడన్నా నిలవ నీడ దొరుకుతుందా అన్నట్టు.

"తరువాత?" అన్నాను ఆతృతగా.

"తరువాత ఏంలేదు. అతనికి పెళ్లికాబోతోందని తెలిసి

చివరి ఆశను వొదులుకుంది యీ నిర్భాగ్యపు హృదయం— ఎండాకాలంలో తన చివరి పువ్వును రాల్చేసే పారిజాతం మొక్కలాగా. ఆనాటినించీ ఎవ్వరూ పలకరించలేదు, నన్ను ప్రేమగా. ఈ రాత్రి నువ్వొచ్చి, 'నీకోసమే!' వొచ్చానన్నదాకా. నాకోసం!—నాకోసం!—దాహంతో నీళ్లు నీళ్ళని అరిచి అరిచి నాలిక ఎండిపోయి చావడానికి సిద్ధంగా వున్నదాని గొంతుకలో, ఆకాశంనించి ఒక మంచు చుక్క పడ్డట్టు. ఏం చెప్పను జబాబు?" అని ఆగింది.

చంద్రుడు పూర్తిగా చెట్ల మొదళ్ల కిందికి దిగిపోయినాడు. గబ్బిలాలు మృత జీవులవలె నల్లగా రెక్కలు కొట్టుకుంటున్నాయి, ఆకాశంలో. మమ్మల్ని చూసిచూసి నక్షత్రాలు కళ్ళార్పుతున్నాయి. అట్లాకూచున్నాము మాటలు లేకుండా ఆ సప్తమినాటి ఇంద్రజాలపు వెన్నెల చీకట్లలో. ఆమె బుజంమీద చేయేశాను. ఆమె కదల్లేదు. మంచులో ఆమె పమిట తడిసింది. జాలిగా ఆమె చేతిమీద చెయ్యి జేర్చాను. చెయ్యీ అంత చల్లగానే వుంది.

"ఎంత చల్లగా వున్నాయో నీవేళ్ళు!"

"అవును, హృదయంలో రక్తమే గడ్డ కట్టింది."

"ఇంక ఆ హృదయాన్ని ఎవరూ—ఏ వేడి నిట్టూర్పులూ కరిగించ లేవా?"

"అదే యోచిస్తున్నాను" అని నావంక నిదానంగా చూసి, "ఏమైతేనేం?— ఈవొక్క రాత్రి, దేవతలు కరుణించి, విధిని బతిమాలి, నాకు కటాక్షించిన ఈ ఒక్క రాత్రి!— ఏమైతేనేం?— నువ్వే!—నువ్వే అతను!—అతనే నువ్వు!"

అని నా మీదికి వొరిగింది.

దయతో చంద్రుడు భూమి పక్కకి నిష్క్రమించాడు.

మధు మాలతి వాసనలు ధైర్యంతో మమ్మల్ని కప్పుకున్నాయి. నక్షత్రాలు కాంతి అక్షరల్ని కరిపించాయి. రాత్రి తల్లి ఆనందాశ్రువుల్ని వర్షించింది మా తలల మీద.

తెల్లారి కళ్లు నులుము కునేప్పటికి యెక్కడ వున్నానో గుర్తు రాలేదు. కింద చల్లగా గట్టిగా నేల తగులుతోంది. నా మీద ఎండ పడుతోంది. చల్లని గాలి వీస్తోంది చెట్లకొనల్లోంచి. లేచి నుంచుని చుట్టూచూశాను. జ్ఞాపకం వొచ్చింది. ఉష కిందికి వెళ్ళిందేమో! ఆమె జ్ఞాపకంతో గుండె ఝల్లుమంది. ఎన్నిగంటలయింది? చేతి గడియారం చూసుకున్నాను. రాత్రి ఆగి పోయిందిగావును, ఒంటిగంటమీదవుంది చిన్న ముల్లు. వేలుబలువుగా అనిపించింది. చూస్తే, వేలికో వుంగరం కనిపించింది.

దాంటో పెద్దకెంపు నిప్పుమల్లే మెరుస్తోంది. అంత కెంపు ఎప్పుడూ చూడలేదు—అంత పెద్దదీ, అంత తేజోవంతమైనదీ. కిందికి వెళ్ళితే వాళ్ళు చూస్తారేమో! వుంగరం తీసి జేబులో పెట్టుకున్నాను భద్రంగా! పిల్లగోడ నానుకుని కిందికి చూశాను. తోటంతా నిశ్శబ్దంగావుంది. బట్టలు సర్దుకుని కిందికి దిగుతున్నాను. లేత ఎండ ఆకు చివరపడి మెరుస్తోంది. తోట చాలా అందంగావుంది. నన్నక్కడక్కడ మెల్లిగా తాకి క్రీగిట్ చేసింది గాలి. గడ్డిమీద రాత్రి పడ్డ మంచుబొట్లు మెరుస్తున్నాయి. ఎంతో ఆనందంగావుంది.

వరండాలోకి వెళ్ళాను. వరండా చివర నా సూటుకేసూ, నా పక్కచుట్టా వున్నాయి—రాత్రి లోపలపెట్టిన నా సామాన్లు. తెల్లబోయినాను. నాకర్థం కాలేదు. ఇంటికేసి చూశాను. గుండె ఆగింది. హాలుతలుపుకి పెద్దతాళంవేసివుంది.

అన్ని కిటికీలూ మూసివున్నాయి. గుమ్మంపైన గోడకి "for sale" "ఈ యిల్లు అమ్మకానికి" అని పెద్ద అట్ట తగిలించి వుంది. ఆగిన గుండె దడదడా కొట్టుకుంది. కాళ్ళు వొణికాయి. ఏమైనారువీళ్ళు! ఏ ఆలోచన లేకండానే తలుపులు దబదబా కొట్టాను. శబ్దాలు శూన్యగదుల్లో మారుమోగుతో దెయ్యాల్లాగు నవ్వాయి. గుబులు పుట్టుకొచ్చింది నాలోపల నించి. కళ్ళు తిరిగాయి. ఏమిటి దీనికంతా అర్ధము?

గతిలేక సామాన్లు చెరో చేత్తో పట్టుకుని గేటుదగ్గిరకి వొచ్చాను. గేటు దగ్గిర ఆసామాన్లుదింపి కూలిగాని బండిగాని కనపడతారేమోనని చూస్తో వొంతెన దగ్గిరగా నుంచున్నాను. రాత్రి ఉష చెప్పినకథ ఒకటే జ్ఞాపకమొస్తోంది! ఏమైనారు, ఏమైనారు? అనే ప్రశ్న కణతల్లో కొట్టుకుంటోంది. నిజమా, కలా? కల ఐతే నిన్నరాత్రి నించి ఏం చేస్తున్నాను? వుంగరం? ఇంకా జేబులోనేవుంది. కతేమిటి?

"ఏమిటి ఇక్కడ నుంచున్నావు?"

తిరిగి చూశాను. ఎదురుగుండా రోడ్డుమీద నవ్వుతో నుంచున్నాడు గోపాల్. ఆశ్చర్యపడ్డాను.

"ఎప్పుడు వొచ్చావు?" అన్నాడు దగ్గిరికివొచ్చి.

నేనింకా మాట్లాడలేక పోయినాను.

"ఇక్కడ ఏం చేస్తున్నావు?"

ఏదో మిస్టరీ వుందని తోచింది. "ఇక్కడేవున్నారని వొచ్చాను. ఇంటికి తాళాలు వేసివున్నాయి. ఏంచెయ్యటానికీ తోచక యిక్కడ నుంచున్నాను." అన్నానుసమయస్ఫూర్తిగా. ఎట్లా చెప్పగలను రాత్రిసంగతి యితనితో.

"ఇంటికిరా" అని బెడ్డింగు తీసుకున్నాడు.

నడుస్తో చెప్పాడు, వాళ్లు చదువుకు వెళ్లింతరవాత

ఆయిల్లు అద్దెకిచ్చారనీ, ఇప్పుడు అమ్మాలనికూడా చూస్తున్నారనీ.

"పొద్దున్నే ఉష మధు మాలతీ పూలు కోసుకు రమ్మంటే వచ్చాను. మంచిపని అయింది. నేను రాకపోతే నువ్వు మాకోసం వెతుక్కోవలసి వచ్చేది."

"ఉష ఎక్కడవుంది?" అన్నాను వొణుకుతున్న పెదిమలతో. ఏం చెపుతాడో? భయంతో నడవలేక రోడ్డుమీద చతికిలపడతానని భయంవేసింది.

"ఎక్కడ వుంటుంది? ఇంటిదగ్గిరే!"

"నిన్నరాత్రి" అనబోయి నాలికకొరుక్కుని నోరు మూసుకున్నాను. అదినారహస్యం, నామధురమైన రహస్యం. అది ఎవరికీ యివ్వబోవటంలేదు. కాని...ఇప్పుడు ఉషని చూడాలి! ఏమంటుంది? ఎట్లాచూస్తుంది? వేళ్ళు వణికి నూటుకేసు రోడ్డుమధ్య పడిపోయింది.

చేరుకున్నాము. ఆయిల్లు యెక్కడవుందో, యెట్లా వుందో నాకు తెలీదు. నాకళ్ళు చీకటి పడ్డాయి. ఒక వ్యక్తికోసమే తెరుచుకొని వున్నాయి. మగ్నోలియా తీగముందు ఒకమ్మాయి వీపుమాకేసి తిప్పి నుంచునివుంది. మేము వొచ్చిన చప్పుడు విని కొంచెం వెనక్కుతిరిగి గోపాల్‌ని చూసి "అప్పుడే......" అని నన్ను చూసి ఆగింది.

"చూడు ఎవరో" అంటున్నాడు గోపాల్. నాకళ్లు తిరుగుతున్నయి. ఎట్లా పలకరించను? ఏమని?

చెయ్యిజాచి తొరతొరగా ఆపువ్వులతీగ నీడలోంచి ఆ లేతఉదయపు ఎండలోకి నడిచి వొచ్చింది.

"మనోహర్, ఎన్నాళ్లయింది నిన్నుచూసి!" అని నా చెయ్యి గట్టిగా పట్టుకుని, నామొహంకేసి చూస్తోంది. నా

మొహంలో ఏంచూశాడో ఏమిటో గోపాల్,

"ఏమిటి? ఉషని ఎరగవూ? అప్పుడే మరిచిపోయి నావా?" అన్నాడు.

ఆమె చాలా డిజప్పాయింటు అయినట్టు కనపడ్డది. "ఏమిటి అట్లా చూస్తావు?" అంది నవ్వుతో.

నవ్వులు! నవ్వులు! — ఎర్రటి మొహం— ఎర్రటి వొంటి రంగు — మొహంమీదపడే జుట్టు— ఉష— నాతో చిన్నప్పుడు ఆడుకున్న ఉష! నాబుజాలపైదాకా ఎదిగింది, అంతేభేదం—నా అల్లరి ఉష అట్లాగేవుంది! ఏమీ మారలేదు—ఆకొంటె కళ్లూ—ఆకొంచెం-వెడల్పయిన కంఠం-అంతా అట్లానే వుంది. మరి రాత్రి! ఆఉష ఎవరు? నిశ్చయంగా యీమె కాదు. మాట్లాడలేక కుర్చీలో కూలపడ్డాను. పరుగెత్తుకెళ్లింది! కాఫీ ఆర్డరిచ్చింది. అటూ ఇటూ గంతులేస్తోంది. వాళ్ళ కాలేజీ సంగతులూ, వాళ్ళ స్నేహితుల సంగతులూ, తను వాళ్ళ నెట్లా ఏడిపించిందో గుక్కతిప్పుకోకుండా చెపుతోంది. గోపాల్ ని ఒక్కమాట మాట్లాడనీదు. కాలేజీగ్రూపు ఫోటోలుతెచ్చి, ఎవరెవరో చూపుతుంది. నేను యీలోపల నామనసును సద్దుకుంటున్నాను. రాత్రి సంగతుల్ని మరుపు తెరల్లోకి నెడుతున్నాను. ఇదే ఉష, రాత్రిదే కల!

భోజనమయిందాకా ఎట్లాగడిపానో తెలీదు.

"ఇదేమిటి, మనోహర్ ఇంత మారిపోయినాడు? ఒక్కమాట మాట్లాడడు? వెర్రిగాచూస్తాడు? ఏదో పుట్టిందితనికి!" అంటోంది ఉష.

నిద్రపోతానని గదిలో పక్కవేసి, నన్ను వొదిలారు పాపం వాళ్ళు! అప్పుడు యోచించుకున్నాను! ఆఉష ఎవరు?

మళ్ళీ ఎట్లాచూడను? ఎవరినడగను? ఆదిగులుకళ్ళే నామీద ప్రేమే జ్ఞాపక మొస్తున్నాయి. వీళ్ళతో చెప్పనా? చెపితేనమ్ము తారా? కాని ఆఉష—ప్రాణప్రదమైన ఉష— నేనెవరికి చెప్పను ఆ రహస్యం? అది నాది! కాని నిజమేనా రాత్రిజరిగిం దంతా? చప్పున కోటుదగ్గిరికెళ్ళి వుంగరం కోసం చూశాను. అట్లానే వుంది. తీసి వేలిన పెట్టుకుని ధగధగ నిప్పులుమల్లేమెరిసే ఆ కెంపు వంకేచూస్తున్నాను. మళ్ళీరాత్రివెడితే! వీళ్లతోఏం చెప్పిపోను? కాని వీళ్ళని వ్రదిలి వెళ్ళాలనిపించలేదు--యీ ఉషను వ్రదిలి. చప్పున నాకళ్లు తెరుచుకున్నాయి, యీఉషను చిన్నప్పటినించీ, ఆటలకాలంనించీ నాకు తెలీకండా ప్రేమి స్తున్నాను—యీ ఉషని. యీ అల్లరి ఉషే నాకుకావాలి. కాని వ్రొంటరిది, నిర్భాగ్యురాలు, ఆసప్తమినాటి వెన్నెలలో ఉష--ఆ ఉషనీ వ్రదల్లేను. ఇద్దర్నీ ప్రేమిస్తున్నాను. అయినా ప్రేమసంగతి నాకేం తెలుసు? ఎవర్ని ప్రేమిస్తున్నానో నాకేం తెలుసు?

నేను నిద్రలేచేప్పటికి సాయింత్రమయింది. ఉష వరం డాలో కూచుని వుంది. గోపాల్ బజారుకు వెళ్ళాట్ట. నేను దగ్గిర కుర్చీలో కూర్చున్నాను. ఒకటి రెండు మాటలు మాట్లాడాను. ఆమెవంకే ఆమె అందంవంకే చూస్తున్నాను. ఆమె చాలా దయతో చూస్తోంది నావంక. నాకు మెల్లిగా తెలుస్తోంది--యీమెకి నేనంటే యిష్టమేనేమో! నాప్రేమని అంగీకరించేట్టవుంది. నావంక 'మాట్లాడదేమా, నాతో ఏవన్నా సంగతులు' అన్నట్టు చూస్తుంది. కాని. ఆమెని చూచినప్పుడల్లా రాత్రి ఉష జ్ఞాపకంవొచ్చి నామనసు కలవర పడుతోంది. ఆజ్ఞాపకం నామనసులో ఉన్నంతసేపూ నాకు విశ్రాంతి లేదు, యీలోకంలో ఎవరినీ పూర్తిగా ప్రేమించ

లేను.

చీకటి పడుతోంది. మళ్ళీ అష్టమిచంద్రుడు సన్నని వెన్నె లల్ని వెదజల్లుతూన్నాడు. మళ్ళీ పూలపరిమళాలు అలుము కుంటున్నాయి. ఆ ఉష జ్ఞాపకంతో నాకళ్లు నీళ్ళతో నిండాయి.

"ఏమిటి, మనోహర్, నీబాధ?" అని నావెనకనుంచుని నాబుజంమీద చెయి వేసింది. నావొళ్ళంతా వణికింది ఆమె స్పర్శతో ! ఆరాత్రి ఆతోటలోకి పోక, సరాసరి ఇక్కడికే వచ్చివుంటే, నాబుజంమీంది చేతిని పట్టుకుని, నాహృదయం...

"నాతో చెప్పు. చెప్పితీరాలి!"

నాముందుకువచ్చి నాచేతులు పట్టుకుని బతిమాలింది.

"ఉషా, నేను రావడం నీకు యిష్టమేనా?" అన్నాను. పకపకా నవ్వింది.

"నువ్వొవస్తే నాకెందుకు యిష్టముండదూ? నిన్ను ఎం దుకు రమ్మనిఉత్తరం వ్రాశాము? నేనే వ్రాయించింది. ఓనాడు మద్రాసులోట్రాములో నిన్నుచూశాను. పిలిచాను. ట్రాము వెళ్ళి పోయింది. ఆనాటినుంచి నిన్నుచూడాలని! మొన్న గోపాల్ చెపితే తెలిసింది నీఎడ్రస్. వెంటనే నీకు ఉత్తరంవ్రాయించాను. పైగా యిక్కడ నువ్వింత దిగులుగా వున్నావు ఎందుకో! నువ్వొస్తే నాకు యిష్టంగా వుంటుందా అని అడుగుతున్నావా?"

"నువ్వొస్తే నాకేం సంతోషం?" అన్నరాత్రి ఉష మాటలు జ్ఞాపకం వచ్చాయి. వద్దు ఆ ఉషని మరచిపోవాలి. కాని ఆచిన్న దిగులు మొహాన్ని నాకళ్ళల్లోంచి ఎట్లా తప్పించను?

"అదుగో మళ్లీ నీ ఆలోచన !"

ఆమె మెడమీద చెయ్యేసి, "ఉషా, నామీద నీకిష్ట

6

మేనా?" అన్నాను.

"ఎంత ఇష్టమనుకున్నావు...?"

ఆకంఠంలోని గాఢత్వం వినేప్పటికి స్తబ్ధీభూతుణ్ణై పోయినాను. ఏంచేశాను ? ఏమన్నాను ? నాజవాబుకి ఎదురుచూచే ఉష చూపు భరించలేక, చప్పున లోపలికి వెళ్ళుతున్నాను.

"మనోహర్. ఆగు"

కొత్త కంఠంతో మాట్లాడుతోంది ఉష.

"ఏది ఆ వుంగరం చూడనీ." ఆమె కంఠం వణుకుతోంది. నాముందరవున్న ఎలక్ట్రిక్ దీపంలో ఎరుపు మెరిసింది కాబోలు!

చప్పున చెయ్యి ముడుచుకున్నాను. అప్రయత్నంగా నారహాస్యం వెల్లడవుతోంది. నానవ్వమినాటి సన్న వెన్నెల లోని మిస్టీరియస్ ఉష లోకంపాలై పోయింది.

ఉష పరుగెత్తుకొంటూ వచ్చి నాగుప్పిటని విప్పుతోంది.

"ఏంలేదు—ఏంలేదు. నీకెందుకు ? ఏదో వుంగరం—మదాసులో కొన్నాను. మామూలయ్యేది." అని ఏదో అంటున్నాను.

"చూడనీ, చూస్తే ఏంపోయింది?" అంటోంది.

"నీ కెందుకు?" అంటాను నేను.

"అది నాది" అంది.

ఆ మాటలతో హడలిపోయి సోఫాలో కూలబడ్డాను.

"నీది!—నీది!"

"అదేమిటి? దెయ్యాన్ని చూసినట్లు చూస్తున్నావునన్ను!"

ఈలోపల వుంగరం లాగేసి దీపందగ్గర చూస్తోంది. ఆమె మొహంకూడా తెల్లపడ్డది. పెదిమల్లోంచి మాట రాలేదు. ఉంగరం లోపల వేపు తిప్పి, "ఉమాదేవి" అని చదివింది.

ఆపేరు వినేప్పటికి నేను కళ్ళు తిరిగి పడిపోయినాను. ఉష లేపుతోంది. నన్ను వూగిస్తోంది—గట్టిగా లేపుతోంది.

"చెప్పితీరాలి—నాకు చెప్పితీరాలి. ఎక్కడిది యీ వుంగరం నీకు?"

మెల్లిగా నేను రెండు నెలలు జ్వరం పడ్డవాడి మల్లే—"అది మీ అమ్మదా?"

"అవును, సందేహమేమిటి? ఆ కెంపు అపురూపమయింది. మా తాతగారి తండ్రి సంపాదించాడు నేపాళదేశంలో. ఆనాటినించీ ఎంత భద్రంగా దాచాము దాన్ని! చూడగానే గుర్తుపట్టాను దాన్ని! నీకెక్కడిది చెప్పు, నిజం చెప్పు!" అని అతి అధికారంగా అడుగుతోంది, ఏంచెప్పను?

"అది మరి ఎట్లా పోయింది మీదగ్గిరనించి?"

"చచ్చిపోయేప్పుడు యీ వుంగరం మాత్రం తన వేలికి వుంచమంది. చచ్చిపోయాక చూస్తే కనపళ్ళేదు. ఎంత వెతికినా కనపళ్ళేదు. ఇప్పుడు నీ దగ్గిర చూశాను."

ఏం చెప్పను?

"మాట్లాడవేం?" చాలా ఆవేశంతో చూస్తోంది నన్ను.

ఆమెకళ్ళల్లో అనుమానమా? నన్ను దొంగ అనుకుంటోందా? ఎట్లా భరించను? ఏ అబద్ధమూ జ్ఞాపకము రాలేదు. ఇంక లాభంలేదు దాచి.

"నేను చెప్పేది నమ్ముతావా?"

"కానీ." కంఠంలో సందేహమే.

ఏమైనాకానీ చెప్పేసి వెళ్ళిపోతాను, నాకెందుకీ గోల! ఆ ఉషా వెర్రి నాకు—యీ ఉషా వెర్రి! మొన్నటిదాకా సుఖంగా బతుకుతున్నవాడికి యీ సమస్యలేమిటి?

అంతా చెప్పేశాను, చివరవరకూ. చివరిదాకా ఒక్క మాటా లేకుండా విని, ఆలోచిస్తో కూచుంది.

అష్టమివెన్నెలా, ఎలక్ట్రిక్ దీపమూ వరండాకోసం తగూలాడుకుంటున్నాయి—రాత్రి ఉషా యీ ఉషా నా హృదయంకోసంవలె.

మెల్లిగా రహస్యంగా, "నిన్నరాత్రి నీకు కనబడ్డది మాఅమ్మ !" అని వూరుకుంది.

"చచ్చిపోలేదూ ?"

"చచ్చిపోయింది, కాని కనపడ్డది. ఆమె కనపడటం చేతనే, యింటో అద్దెకి వుండక ప్రతివారూ వదిలి పోయారు. ఆమె కనపడ్డది నీకు."

హడలిపోయినాను. "నిన్నరాత్రి నేను దెయ్యంతో గడిపానా?" రాత్రి ఆమెదేహం నన్నానుకొనివుండడం అన్నీ జ్ఞాపకమొచ్చి వొళ్ళు జలదరించింది. ఆమెపెదిమలమత్తూ! —ఆమెవేళ్ల చల్లదనమూ !—ఆమెకళ్లల్లోనిజాలీ!—"నామొదటి ప్రియురాలు దెయ్యమా!" అన్నాను.

"అమ్మని దెయ్యం అనకు. ఆమె దేవత. అదృష్టవంతుడివి. దేవకన్యతో గడిపావు నిన్నరాత్రి ! చిన్నప్పుడు నిన్నెంత ప్రేమించిందో! పాపం!"

"మరి అతనెవరో ఆ కుర్రాణ్ణిగా ప్రేమించింది? మరి మీఅమ్మకి చెల్లెలెవరున్నారు?"

ఉష నవ్వింది నావంక చూసి; "గడ్డివాడా, అతన్ని చూసి నువ్వు యీర్ష్యపడుతున్నావుగాని, అత నెవరో తెలుసా? అతను నువ్వే! ఆ చెల్లెలు నేనూ!"

"నేనా !"

"తెలీటంలా? నీచిన్నప్పటి ఆటలు మరిచిపోయినావు,

ఆనాడు నీవులిలీపూలు తేవడమూ—ఆదాగుడుమూతలూ—పిచ్చివాడా? ఏంతెలీని పిచ్చిపాప అందికదూ నిన్నరాత్రి! నిజంగా అమాయకుడివి. నిన్నెదురుకుండా కూచోపెట్టుకొని నీకే నీకథ చెపితే తెలుసుకో లేనివాడవు నీవు. ఎంతబాధ పడ్డదో నీకోసం? యిప్పుడు జ్ఞాపకం వొస్తున్నాయి నాకు—ఆమె నిన్నుమళ్లీచూడాలని చేసినప్రియత్నాలు!—ఆమె అణచుకున్న కోర్కెలు! చివరికి నిన్నుతలచు కొంటూనే చచ్చిపోయింది.''

జ్ఞాపకంవస్తున్నాయి నాకు చిన్నప్పటి ఉమాదేవి గారూ, నిన్నరాత్రి ఉషా, ఇద్దరి పోలికలూ. ఇద్దరూ ఒకటే అయిపోతున్నారు నామనసులో! కాని ఆమెదయా, ఆమె నామీద చూపిన ప్రేమా!

"చచ్చిపొయ్యేప్పుడు, 'మనోహర్, మనోహర్' అంటే మాముసలమ్మ శ్రీరాముణ్ణి తలచుకుంటోందని సంతోషించింది. ఎంత 'భక్తురాలు' అని పొగిడారు."

గోపాల్ వచ్చాడు. మాసంభాషణ ఆగింది. తెలివిగల ఉష ఉంగరం దాచేసింది. భోజనముచేసి పడుకొన్నదాకా అదే ఆలోచన. ఎంతసేపయిందో! కిటికీలోంచి నామీద వెన్నెల పడుతోంది. నిద్ర రాదు. నాకోసం తోటలో ఎదురు చూస్తోందేమో! మళ్ళీ రాలేదే అని బాధ పడుతోందేమో! ఒకవేళ నాకోసం ఈకిటికీ వెన్నెట్లోంచి వొస్తుందేమో! చాలా దిగులు పట్టుకుంది. చిన్నప్పుడు ఆమె బతికి వున్నప్పుడు ఎందుకు గుర్తించలేదు అమూల్యమైన ఆమెప్రేమని నేను? ఎంత బాధకలిగించాను? ఎట్లా పరిహారంచెయ్యను? ఇదంతా విధి! ఆమె నన్ను ప్రేమించినప్పుడు పసివాడినై ఆమెకి అందలేదు, ఇప్పుడు నేను ఆమెని ప్రేమించేప్పుడు ఆమె

చెయ్యేమై నాకు చిక్కదు. కాని చిక్కిందా? చిక్కలేదా? పరలోకాన్ని చీల్చుకుని నాకోసం—ఇన్నేళ్ళు ఒంటరిగా ఆ మేడలో — నాకోసం — సమస్తమైన సంతోషాలూ వదులుకుని ఇంతకాలం — నాకోసం—అదుగో పిలుస్తోంది!—నన్ను మళ్ళీ రమ్మంటోంది! ఈ ఉష ఎందుకు? నా ప్రియురాలు—ఆకాశం విడదీసుకుని నాకోసం అనాదినించీ వేచుకునివున్న నా ప్రియురాలు—

అప్రయత్నంగా లేచి వెళ్ళిపోతున్నాను. మెట్ల దగ్గిర నడుస్తూన్నాను. సరిగా నిన్న రాత్రే!—ఆ చెట్లనీడలూ, ఆ మధుమాలతీపరిమళమూ, ఆ మిస్టీరియస్ వెన్నెలా. ఉష వుండకపోతే! నాకోసం చూసి, నేను రాలేదని నిరాశపడి, వెళ్ళిపోయిందేమో!— అదుగో ఆ మెట్లమీద!— తెల్లని చీరా?—వెన్నెలమెరుపా?—ఆ తెల్లనిగోడమీద చెయ్యా?—సున్నంతెలుపా? పరిగెత్తాను...ఉష.. కాదు ఉమ.. కాదు ఉష...

"ఉషా!...ఉమా!" నా కంఠం నాకే భయంకరంగా వినబడ్డది—నిశ్శబ్దమైన ఆవనంలో. దగ్గిరికి వెళ్ళాను. లేదు—ఎవరూ లేరు!

నిరాశతో మోకాళ్ళు పట్టుకున్నాయి. కాని ఏమిటది ఆ మెట్లమీద కదిలే తెల్లని కాంతి! వెన్నెలగాలిలో ఆ మంచుతెర! మెట్లమీదికి పరుగెత్తాను. నాముందు ఇంకా దూరమవుతోంది, వెళ్ళినకొద్దీ, ఆమాయరూపు—ఆ వెన్నెల కాంతి. డాబాచివరనుంచుంది—అవును ఉష! నిన్నటిరాత్రి ఉష! ఆమెదేహంలోంచి—ఆమె తెల్లని పమిటను కప్పిన వక్షంలోంచి—వెనకనున్న మామిడిచెట్టుకొనలు కనబడుతున్నాయి. కళ్ళు నులుముకున్నాను. నా ఇమాజినేషన్ కాదుకదా!

"ఉషా! వొచ్చాను."

ఆగమని చెయ్యేత్తుతోంగా? లేక ఒక మబ్బు అట్లా గాలిలో వెళ్లిపోతోందా ఆ డాబామీద?

"ఉషా!" అని అరిచి దగ్గరికి పరుగెత్తాను. మళ్లీ ఆగమని సౌంజ్ఞ.

"ఉషా! నీకు యిప్పటికైనా తృప్తి కలిగిందా? నా అజ్ఞానాన్ని క్షమించావా? నేను నిన్ను పేరుపెట్టి పిలవలేదని కదూ నీదిగులు. విను పిలుస్తున్నాను. ఉషా! ఉషా! ఉషా!" నా కేకలతో తోటంతా మారుమోగింది.

చేతులు జాచి ఆమెవేపు వురికాను. ఆ గోడచివరికి ఇంకా వెనక్కి వెన్నెట్లో వొదుగుతోంది. అట్లా వెనక్కి పడిపోతుగదా! ... పోయినాయి. తళ ... మెరుస్తున్నా ... ళ్ళు! ఆనందమయమైన నా చిన్ని ఉష చూపులు! మెల్లిగా నానుంచి మళ్లీ ముందుకు నడచింది. నేనూ వెనక నేవెళ్లాను. తిరిగి తిరిగి నావంక చూస్తుంది ఆగి, నేను దగ్గిరికి వెడితే దూరమౌతుంది. ఆచూపులు నావొళ్ళంతా ఆనందంతో, శాంతంతో, యీ భూమిమీద లేని ఏదో గొప్ప జ్యోతితో నన్ను నింపేశాయి. మెల్లిగా మెట్లమీదనించి తేలుతో కిందికి వెళ్లింది. నేనూ వెళ్ళాను.

చేతులు జాచి గొప్ప ప్రేమతో పడుస్తోంది. ఎక్కడికి? నాకళ్ళు చెదిరిపోయినాయి. వరండా వెన్నెట్లో క్రోటను తోటనీడలో సగం, వెలుతురులో సగం, నుంచునివుంది ఉష! మెల్లిగా నా వెన్నెల ఉష—ఉమ—చేతులు జాచుకొని ప్రేమతో—

"అమ్మా!" అని కావిలించుకుంది. చేతులు చేతుల

మీంద, నోరు నోరుమీందా, తొడలు తొడలమీందా, కలిసి పోయింది—వెన్నెలే ఉషలో ప్రవేశించి నట్టయింది.

భయంతో దగ్గిరికి వెళ్ళాను.

పొద్దుటి గులాబీచీరా—తల్లో మాలతిపువ్వులూ—నాతో ఆడుకున్న అల్లరి ఉష—కాని చూపుల్లో ఆకారంలో—ఎల్లానో—ఉమ—ఇద్దరూ!

"ఉషా!"

"నీ వెనకనే వచ్చాను. యీరాత్రి ఇక్కడికి వస్తావని తెలుసు నాకు—అహ్స్త్రకోసం."

[illegible]

[illegible]

[illegible] వచ్చి పెళ్ళి
[illegible] జరిగింది.
[illegible] కొడుకు
[illegible] అందుచేత ఆవిడ
[illegible] మీద ఆపేక్ష.
[illegible] వచ్చింది ముస
లమ్మ. కొందరి ఆపేక్షలు అంత ప్రమాదకరంగా ఉంటై

ముసలమ్మకి తప్ప ఈ పెళ్ళి ఇంకెవ్వరికీ ఇష్టం లేదు—రుక్మిణి తండ్రికి కూడా. రుక్మిణిని ఇతరత్రా ఇస్తే కట్నాలూ కానుకలూ ఇవ్వాలి. ఆయన దగ్గిర విశేషం డబ్బు లేదు.

"ఇంతటిలో నా దరిద్రం తీరుతుందా? ఇంకా ఇద్దరు ఆడపిల్లలున్నారు. వాళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యటం తప్పుతుందా?" అన్నారాయన.

అందరూ తనను ఎందుకు [illegible] న్నారో ముసలమ్మకు అర్థం కాలేదు; తన చిన్నతనంలో ఆపెళ్లికి అందరూ [illegible].

[illegible] దేనికో ఎవరూ అర్థం చేసుకోలేకపోయినారు. కాలధర్మం మారుతున్నది మరి.

[illegible] ధర్మం చెల్లుతున్నది నిజమే. కాని మొండివాడు రాజుకన్న బలవంతుడనేదీ నిజమే

2

లోకంలో అచ్చమైన నిజమూ అచ్చమైన అబద్ధమూ లేదు. ఒకదానికంటె ఒకటి నిజం. ఒకదానికంటె ఒకటి అబద్ధం.

ముసలమ్మ పంతమే నెగ్గింది. ఆవిడ ఇన్నిమాటల మనిషి కాదు. "నువ్వీ ఈపెళ్లికి ఒప్పుకోకపోతే నేను బావిలో దూకుతాను!" అన్నదావిడ అల్లుడితో. అల్లుడు అత్తగారి మాట నమ్మలేదు—ఆవిడ నిజంగా దూకి చూపించే వరకూ.

కొనఊపిరితో ఉన్న ముసలమ్మను బావిలోనుంచి పైకిలాగారు. స్మృతి తెలియగానే ఆవిడ అల్లుణ్ణి అడిగిన ప్రశ్న: "ఇప్పుడైనా పెళ్ళికి ఒప్పుకుంటావా?"

ఇంత తిని ఇంత చేసిన ముసలమ్మ సాహసానికి కృతఘ్నుతకూ మండిపడి అల్లుడు ససేమిరా అన్నాడు. అంతమందీ చూస్తుండగానే ముసలమ్మ అమాంతం లేచి మళ్ళీ బావిలో పడ్డది! ఆ రోజు సాయంకాలమే పెళ్లి స్థిరమయింది.

పెళ్ళి సదస్యంనాడు ముసలమ్మ తులసికోటకు ఎదురుగా కూర్చుని నిశ్చింతగా ప్రాణం విడిచింది. "బతికి ఎంత ఏడిపించిందో చచ్చీ అంత ఏడిపించింది?" అన్నారు దగ్గర బంధువులు. "ఎంత కచ్చితపుముండకు ఎలుకంటి చావు!" అని దూరపు బంధువులు ఆశ్చర్యపడ్డారు.

ముసలమ్మ చావు కాకపోయినా, పెళ్ళి రక్తికట్టలేదు. ఊరేగింపుకు పోయినప్పుడల్లా ఊళ్ళోవాళ్ళంతా పెళ్ళికొడుకును చూచి ఒకటే నవ్వటం. పెళ్ళి అయిదు రోజులూ రుక్మిణితల్లి ఒకటే ఏడుపు, అఘాయిత్యంగా. "ఊరుకోనమ్మా పచ్చపచ్చగా పెళ్ళి జరుగుతుంటే ఎందుకా ఏడుపు?" అని నలుగురూ మందలించారు

"ఏంవచ్చ ? పసుపువచ్చా? ఆకువచ్చా?" అని అడిగారు ఒకరు. పెళ్ళి వేళాకోళంగా తయారయింది.

పదహారు రోజుల పండగనాడు రుక్మిణి రజస్వలా అయింది. అసలే గుండె పగిలిఉన్న రుక్మిణి తల్లిఎదట "గర్భాధానానికి అప్పుడే తొందరలేదులే. ఇంకా చిన్న పిల్లేగా!" అన్నారెవరో. గర్భాధాన మనేమాట తలుచు కుంటేనే ఆవిడగారి గుండె అవిసిపోతున్నది! ఇక ఆరు నెలలకు తనను అంతా అడగటం మొదలు పెడతారు—

"ఏమమ్మా? పిల్లకింకా అవుపోసనకార్యం చెయ్య లేదుగా?...అయినా ఏదీ? పన్నెండోయేడేగా!" వచ్చేసం వత్సరం ఈనాటికి, "పోనీ పిల్లదాన్ని అత్తవారింటికి పంపె య్యాకపోయినారూ? ఎదిగినపిల్ల పుట్టింటిదగ్గిర ఎంతకాలం ఉంటుంది?...ఇంకా రెండుమూడు నెల్లలో మించిపొయ్యే దేమీ లేదనుకో!" అని అంటారు; ఆతరవాత మిన్నువిరిగి మీదపడేట్టు! తరవాత మరో ఆరు నెలలు గడవనిచ్చి, "పిల్లకేమైనా పిల్లలా, అమ్మా?" అని ప్రారంభిస్తారు—తెలిసి కూడా! రుక్మిణితల్లికి ఇదంతా బాగా తెలుసును.

కాని అందరికన్నా ఎక్కువ బాధపడుతూ ఉండిన వాడు కృష్ణారావు. వాడిగోడవ ఎవరూ విచారించలేదు. పెళ్ళి స్థిరమైనమరుక్షణంనించీ తనవంక తనవాళ్ళే విచిత్రంగా చూడటం గమనించాడు వాడు. పెళ్ళిజరిగేటప్పుడు తనఅత్త గారు కంటికీ మంటికీ ఏకధారగా ఏడవటమూ, ఊరేగేట ప్పుడు అందరూ పల్లకీదగ్గిరికి వచ్చి తననూ తన పెళ్ళాన్నీ ఎగాదిగా చూడటమూ మొదలైనవి చూశాడు. తరవాత కొంత ప్రయత్నంతో వీటన్నిటికీ కారణం కనుక్కున్నాడు— తనకు తన ఈడుకుమించిన పెళ్ళాం!

అయితే బాధ ఏమో వాడికి అర్థంకాలేదు. కాని తనకు తెలియకుండా ఏదో ఇబ్బంది ఉండిఉంటుందనీ, అది

తెలుసుక [illegible] రావు.

“మా [illegible]
[illegible] కాపరానికి [illegible]”

ఆ [illegible]
ఎంత ప్రయత్నించినా కృష్ణారావు [illegible]
యని [illegible] నా! [illegible]
అప్రయోజకపు మొగుడు దొరికాడని [illegible] కుంటున్నారేమో!

ఒకప్పుడు తనంటే దానికి చాలా ఆశే. ఇప్పుడు దాన్ని తనతో [illegible] ఒకటి [illegible] తను [illegible] సార్లూ ఏదో అభాసు జరిగింది. ఒకసారి [illegible] వాళ్లెవరో నవ్వి, “పాపం, ఆ అమ్మాయి [illegible]!” అన్నారు. ఆమాటక్క తనను [illegible] పెళ్లి ఎప్పుడనుకున్నారో, ఆలోచించి [illegible] ఎవరికైనా అర్థంకావటం లేదు—వాళ్ళ [illegible] అర్థంకాదు. [illegible]!

పెద్దవాళ్ళు [illegible] కృష్ణారావు బుద్ధి.

ఇంకోసారి తను [illegible] నప్పుడు, ఎక్కడినుంచిచూసిందో, తన అత్తగారు చూసి గొల్లున ఏడిచింది. చాతకాని వైద్యుడికైతే—పిచ్చిగా [illegible] ఒకే మంత్ర మన్నట్టు—ఆవిడ ప్రతిదానికీ గొల్లున అఘాయిత్యంగా ఏడవటం ఒకటి నేర్చుకున్నది. ఆవిడ పాపిష్టి ఏడుపు మూలకంగా చాలామందికి కోపాలువచ్చినై. ఆవిడ లక్ష్యంచెయ్యలేదు.

కొంతకాలం మధనపడి ఆతరవాత క్రమంగా తన అస్పష్టసమస్యను సంపూర్ణంగా మరిచిపోయినాడు కృష్ణా

రావు. స్పష్టమైన సమస్యలను గురించే మనోవ్యాధిపడే వయసుకాదు, పాపం, వాడిది.

కాని ఆమనశ్శాంతి ఎన్నోరోజు లుండలేదు. పదహారో రోజు పండగవచ్చింది. రుక్మిణి రజస్వాలా అయింది. పాతపుండు రేగి, ఎప్పటి కన్నా పెద్దవ్రణం అయికూర్చున్నది. మళ్ళీ అత్తగారి శోకాలూ, అందరూ తనవంక విచిత్రంగా చూడటాలూ ప్రారంభమయినై.

దీని అంతేమిటో ఇక తేల్చవలిసిందే ననుకున్నాడు కృష్ణారావు—ఎవరినన్నా అడిగి అయినాసరే. ఇంకొకరిని అడిగే లోపల తనకు ఈరహస్య మేమిటో తెలియదని తేల్చుకుంటే బాగుంటుందని తోచింది వాడికి.

భార్యా భర్తలు కాపరాలుచెయ్యడం తనుచూశాడు. భార్యలు వంటచేస్తారు, ఇంటిపని చేస్తారు, మొగుళ్ళువస్తే లేచి నిలబడతారు. భర్తలు ఇంట్లోఏమైనాకావలిస్తే తెస్తారు. ఎంత ఆలోచించినా ఇంతకంటె విశేషం ఏమీ కనిపించలేదు కృష్ణారావుకు. ఈ భాగ్యానికే పెద్దవాళ్ళంతా తనవంక అంత విచిత్రంగా చూస్తున్నారా? తన అత్తగారు ఇంత మాత్రానికే అట్లా రాగాలుపెట్టి ఏడుస్తుందా? అసలు కిటుకేమిటో తనకు తెలియ లేదనుకున్నాడు కృష్ణారావు.

ఈ పెద్దవాళ్ళనుచూస్తే వాడికి మండిపోయింది. వీళ్ళు తనచుట్టూ ఒక వ్యూహంపన్ని, "దీంటోనించి వీడు ఎట్లా బయట పడతాడో చూతాం!" అని నిర్దయతో ఎడంగా నిలబడి చూస్తున్నవాళ్ళల్లే కనిపిస్తున్నారు. తనకు ఏరహస్యాం తెలియదని వీళ్ళంతా అనుకుంటున్నారో ఆరహస్యాం ఈ మహా తెలిసినవాళ్ళు తనకు చెప్పెయ్య కూడదూ? ఏమిటీ ముసుకులో గుద్దులాటా? ఇంతలో తనకు అగ్నిపరీక్ష దేనికో?

కృష్ణారావు తనమీద ఏదో బాధ్యతఉందనీ, అదే మిటో తను ఎట్లాగైనా తెలుసుకోవలసిందే కాని ఎవరూ చెప్పరనీ నిశ్చయించేసుకున్నాడు. అంత చెప్పనివాళ్లు తను అడిగితే చెబుతారా? అయినా ఎవరినో ఒకరిని అడగటం తప్పదనుకున్నాడు వాడు. కాని ఎవరిని అడగటం? అది తేలనే లేదు—రోజులూ, వారాలూ, నెలలూ గడిచినై!

"పిల్లవాడు దిగనాసిల్లి పోతున్నాడు!" అంది తల్లి.

"ఏమీ దిగనాసిలిపోవటం లేదు. మీ అమ్మ వాడికి ఈ శ్రాద్ధదౌర్భాగ్యపు పెళ్లి చేసిందికదాఅని చరచరా ఎదుక్కు రావటం లేదు! ఆమాట అను," అన్నాడు తండ్రి.

మర్నాటినించీ పిల్లవాడికి మూడు పూటలా ఇంత పెరుగూ వెన్నపూసావేసి భోజనం పెట్టీ, మళ్ళీ మధ్యాన్నంవేళ కుడుములూ గడ్డలూ చేసిపెట్టీ తల్లి కృష్ణారావును బాగా మేపటం మొదలుపెట్టింది. తల్లి ప్రాణంకదా!

అయితే మొదటినుంచీ వాడిది పిటమేతకావటంచేతను ఈ తిండియావత్తూ వాడికి విషమయింది. పిల్లవాడికి కడుపునొప్పి అజీర్తి ప్రారంభమయినై.

కృష్ణారావు తండ్రి భార్యను గట్టిగా కేకలువేశాడు. "వాణ్ణి నిష్కారణంగా చంపుతావా ఏమిటి? అంతా నీచేతులోనే ఉందనే నీయభిప్రాయం? అపకతవక పనులన్నీ చేసేటప్పుడు వేదాంతం చెబుతావే! అప్పుడీ నమ్మకం ఉండదేం?" అని ఆయన భార్యమీద తనకుగల పాతకోపం కూడా ఇప్పుడే కొంత తీర్చుకున్నాడు...

రుక్మిణి రజస్వలా అయి మూడోసంవత్సరం నడుస్తున్నది. కృష్ణారావు తల్లి దండ్రులకు నలుగురి మూలకంగానూ బాగా వేడి తగలటం మొదలు పెట్టింది.

"ఏమిటర్రా? కోడలిని ఇంకా ఎంతకాలం పుట్టింటో ఉంచుతారు? భావ్యమా? నలుగురూ ఏమనుకుంటారు? ఆ కాస్త అడ్డంకీ తొలిగించెయ్యండి! ఆ తరవాత అది సంవత్స రానికి పదకొండు నెలలూ పుట్టింటో ఉన్నా తొందర లేదు. పిల్లవాడికికూడా పదహారోయేడు వచ్చిందాయెను!" అంటూ సాగించారు అందరూ.

కృష్ణారావు తండ్రి వియ్యంకుడితో ఈ మాటఅంటే ఆయన, "ఎవరో అన్నారని భయపడతావుటయ్యా, బావా? నువ్వూ నేనూ అర్థంచేసుకోగలిగితే ఎవరేమనుకుంటే ఏం? మా పిల్లకు ఇంకో సంవత్సరందాకా తొందర లేకుతే! ఏదీ? దానికింకా పధ్నాలుగో ఏడేగా?" అన్నాడు.

మళ్ళీ కృష్ణారావు ప్రాణంమీదికి వచ్చిపడ్డది. ఈ సం వత్సరంలోపల ఈరహస్యం ఏమిటో తెలుసుకుని తీరా లను కున్నాడువాడు. ఇది తెలుసుకోవటానికి సంవత్సరమైనా తప్పక పట్టేటట్టు కనిపించింది.

మళ్ళీ వెనకటిప్రశ్నే -- ఎవరినడగాలి? వాళ్ళింటో నీళ్ళుపోసే వితంతువు ఒకావిడఉంది. పంచప్రాణాలు బిగబట్టి కృష్ణారావు ఆమెనడిగాడు, "ఏమమ్మా? కార్యంనాడు ఏం చేస్తారు?" అని. ఆవిడ కృష్ణారావును ఛడామడా తిట్టి మీద పడి కొట్టటానికి సిద్ధపడ్డది. ఆవిడకు కృష్ణారావు వైవాహిక స్థితి ఏమీ తెలియదు.

ఆదెబ్బతో కృష్ణారావు బెదిరిపోయినాడు. కాని మళ్ళీ నెలరోజులయినతరవాత ఆప్రశ్నే ఇంకొకవిధంగా వాళ్ళింటో పనిచేసేదాన్ని వేశాడు.

ఆముండకు నలభై దాటినై. కాని కుర్రవాళ్ళు తనని వాం ఛించుతారనే భ్రమ దానికి పోలేదు. అందుచేత అదితోమ

పాత్ర గిన్నె అక్కడే వదిలేసిపోయి, "మూడంటే అమ్మగారూ? అబ్బాయిగారు నన్ను ఏమంటున్నారోనూ? ఇంత కుర్రవాడికి ఇప్పుడే ఇవేం బుద్ధులు?" అని రిపోర్టు చేసింది. కృష్ణారావు తల్లి దాన్ని ఎట్లాగో సమాధానపరిచి పంపింది!

ఈ సంఘటన రకరకాలుగా దేశమంతటా వ్యాపించింది. ఎవరో వచ్చి రుక్మిణి తల్లిదండ్రులతో "[illegible] ముండల్ని ముఠాల్ని మరిగి ఇష్టం వచ్చినట్టు తిరుగుతున్నాడట. మొన్న ఎంత పెద్ద అగం అయిందో విన్నారా?" అని ఏవో ఒక కథ చెప్పారు — వినేవాళ్ళ గుండెలు పగిలేట్టు.

రుక్మిణి తండ్రి ఆదరా బాదరా పరుగెత్తుకుని వచ్చి బాపగారితో మాట్లాడి ఔపాసన కార్యానికి ముహూర్తం పెట్టుకుని వెళ్ళాడు.

ఈ లోపల కృష్ణారావు అవస్థ సరిగా అర్థం చేసుకున్న మనిషి ఒకడు తేలాడు. ఆయన వాళ్ళ బంధువర్గంలో వాడే. పెద్దవాడు. ఆయన ఒకనాడు కృష్ణారావుని పిలిపించి ఒక పావుగంటసేపు నిదానంగా మాట్లాడాడు. కృష్ణారావు అంతసేపూ మౌనంగా విన్నాడు. ఆతరవాత ఇంటికి వచ్చేశాడు. వాడు మళ్ళీ ఆయనతో ఆయన బతికుండగా మాట్లాడి ఎరగడు. ఆయన మొహం చూడటానికే వాడికి సిగ్గుగా తోచేది. ఆయనా వాణ్ణి ఎన్నడూ పలకరించలేదు మళ్ళా!...

ఔపాసన కార్యంనాడు రాత్రి రుక్మిణి గదిలోకి వెళ్ళటానికి ఎంతో అల్లరిచేసింది. ఆ పిల్ల బెదురుచూసి వెనక నుండి పినతల్లి దగ్గరనించీ అంతా నవ్వారు. పదిమంది ముత్తయిదువులు పట్టి దాన్ని గదిలోకి తొయ్యవలసివచ్చింది. లోపలికి వచ్చి ఆ అమాయకురాలు కృష్ణారావుకు ఎదురుగా వణుకుతూ నిలబడ్డది!...

పెద్దలు చిత్తగించండి.

మొదలి వెంకటసుబ్రహ్మణ్యశర్మ.

నేను సాధారణంగా ఆడాలెనని అబద్ధం ఆడను ఎప్పుడూ. అయితే రోజుకు ఆడే మాటలలో నూటికి తొంభై తొమ్మిదైనా అబద్ధాలు ఉంటూనే ఉంటాయి.

నేను అనుకోకుండానే, నాకిష్టంలేకుండానే రోజుకు అన్ని అబద్ధాలు ఏలా ఆడతానంటారేమో? ఆవిషయం కొంచెం విపులం చేస్తాను చిత్తగించండి.

ఒకచోటికి ఉపనయనం జరుగుతుంటే వెళ్లుతాము అనుకోండి. ఒకరోజుంటాము. వెళ్లిపోవాలెనని అభిప్రాయం కలుగుతుంది. చుట్టాలింట్లో "వెళ్ళొస్తా"మంటే "ఈపూట ఉండిపో"మ్మంటారు. ఉండటానికిష్టంలేకపోతే ఏంచెయ్యాలి? "నాకు చాలా అర్జంటుపని ఉంది. మద్రాసునుంచి స్నేహితుడు ఒకడు వస్తాడు. అతనితో అవసరంగా మాట్లాడాలిసిన పనిఉంది. నేను వెళ్ళక తప్పదు" అనాలి.

మద్రాసనీ, స్నేహితుడనీ, ఈకథ అల్లడ మెందుకంటారా? మనపని అర్జంటుతనము వాళ్ళకు నచ్చాలి. ఊరికే "నాకు పనిఉంది" అంటే "సెలవులేగా ఉండు" అంటారు. "కాదు. నిజంగా పనిఉంది. ఆగటానికి వీలులేదు" అంటే "ఎప్పుడూ ఉండేపనేగా! ఒక్కపూటలో ఏంముంచుకుపోతుంది? ఈఒక్కపూటా ఉండి రేపు ఉదయం పో"అనిగాని "అంత ముంచుకుపొయ్యే పనేమిటినాయనా ఈసెలవుల్లో?" అనిగాని

[కాసుపరీక్ష మొదలెడ్తారు.

అందులోనూ మరీదగ్గర వాళ్ళైతే మనం పనిఅంతా అయితేనేగాని వెళ్ళుతామని అననేఅనము. ఒకవేళ ఈలోగా వెళ్ళవలసివచ్చి వెళ్ళుతామని అన్నా మన అవసరం వాళ్ళకు కూడా అర్థమవుతూనే వుంటుంది గనుక ఏమీ అభ్యంతరం చెప్పరు. "మళ్లీ సదస్యానికి తప్పకుండా రా పనిచూచుకుని" అని వదిలేస్తారు. అంత పేచీవుండదు. చుట్టరికంలో ఒకవేళ ఎడమయిన చోటగాని, మనము బెట్టుసరిగా ఉండవలసిన చోటగాని వస్తుంది ఇబ్బంది. వాళ్ళు మనలను – సరిగా మర్యాద చేయలేదని అనుకొని పోతామేమోనని–బలవంతం చేస్తారు. అందుకని కాసుపరీక్ష ఆరంభిస్తారు.

మనకు నిజంగా ఉండవలెననే ఉన్నట్లూ, పనితొందరలో ఉండటానికి వీలులేక పోయినందువల్ల మనమే విచారపడుతున్నట్లూ మాట్లాడుతాము గనుక వాళ్ళ కాసుపరీక్ష సాగడానికి అవకాశం కలుగుతోంది.

ముందరనే ఇన్ని కాసుపరీక్షలకు అవకాశంలేకుండా మాట్లాడ కూడదా? అంటే మొహమోటం అడ్డం వస్తుంది. "నేను ఉండను, నాకు ఉండడం యిష్టంలేదు" అనడం ఎలాగ? ఆ అనడం చేతగాకా, మన మంచితనానికి లోపంరాకుండా, వాళ్ళమనస్సుకు కష్టంలేకుండా ఉండాలెనంటే మనం తప్పక అబద్ధ మాడితీరాలె.

ఆ అబద్ధంలోనూ అభేద్యమైన అబద్ధమే ఆడాలె. తాలాతోలీ అబద్ధమాడితే అబద్ధమాడామని తేలిపోతుంది, ఉండవలసీవస్తుంది. అంటే రెండు విధాల నష్టమన్నమాట.

అభేద్యమైన అబద్ధను ఆడామూ అంటే రెండు విధాల లాభం. అంటే ఒక దెబ్బతోనే రెండు వస్తులను పడగొట్టి

నట్లు. ఉండవలసిన అవసరమూ లేదు, మంచి రస్నా వేసిన వాళ్ళమూ అవుతాము.

ఒక వేళ మనం ఎంత జాగ్రత్తగా అబద్ధం ఆడినా ఒకానొక తెలివిగల బావమరిది వెధవాయ కుర్రకుంకడు "అంతా వట్టిదేనాన్నా! కనిలేగుపమీ లేదు. వెళ్ళిపోవాలెనని ఇదో ఎత్తు ఎత్తాడు బావ'' అనేస్తాడు నిజంగా వాడికేమీ తెలియకపోయినా ఆలా ఊహించి. అంతటితో ఆలాటి తెలివిగల కుమారుణ్ణికన్న తండ్రికిగూడా ఆ తెలివి ఇంజక్షన్ ఇచ్చినట్లయి ఇక మనం ఉండేదాకా మన ప్రాణాలు కొరికేస్తాడు.

అందువల్లనే మనం చాలా జాగ్రత్తగా అబద్ధమాడవలసి ఉంటుందనీ, అది ఎవ్వరికీ అనుమానానికి తావివ్వని అబద్ధమై ఉండాలెననీ మనవి చేస్తున్నాను.

కనుకనే ఈలాటి అభేద్యమైన అబద్ధమాడడానికి మంచి తెలివితేటలు కావాలెనని నా అభిప్రాయం. మంచి కథకులు బాగా అబద్ధాలు ఆడతారనుకుంటాను. ఎందుకంటే వాళ్ళకు కలంచేత పట్టుకుని కలం క్రింద పెట్టేంతవరకూ లేనివి అల్లడమే పనిగనుక.

నిజం చెప్పడమైతే ఇబ్బందిలేదు. అది జరిగి వుంటుంది. దానికొక ఆధారముంటుంది. కనుక దాన్ని రెండురకాలుగా చెప్పడానికి వీలు లేదు.

అబద్ధానికి ఆధారం లేదుగనుక పూర్వాపరసందర్భాలు ఆలోచించుకోవాలె. మంచి వన్నాగం పన్నాలె. వెనుక చెప్పినమాటలు ముందుకు జ్ఞాపకముంచుకోవాలె. వీటన్నిటి మధ్యా అసలు నిజముందే అది దాని తాతగాడిసొమ్మంతా పోయినట్లు మనలను మభ్యపరచి బయటికి రావడానికి ప్రయత్నం చేస్తుంది. దాన్ని అదమాయిస్తూ కట్టడిలో ఉంచాలె.

ఇన్ని ఇబ్బందులతో అబద్ధం ఆడాలనంటే అల్లాటప్పాకాదు. తెలివితేటలు బాగాకలవాడే ఆపనిచేస్తాడు. దాన్ని జాగ్రతగా అభ్యసించడం మూలంగా తెలివితేటలుకూడా వృద్ధిఅవుతయి.

అందుకనే అబద్ధమాడినవాణ్ణి ఏవో బూజుపట్టిన శాస్త్రాలను పట్టుకుని వేళ్లాడుతూ కేకలువేయక ప్రోత్స హించవలసి ఉంటుందనీ, టొంకు లేకుండా అబద్ధమాడినవాణ్ణి మెచ్చుకోవలసి ఉంటుందనీ, వీలునుబట్టి మంచి అబద్ధీకుడికి బహుమానంకూడా ఇవ్వవలసి ఉంటుందనీ పెద్దలకు నివేది స్తున్నాను.

ఆలాటి సరియైన ప్రోత్సాహమే లేకపోతే ఈ కళ సరిగా వృద్ధిగాదు.

నాకు ఇష్టంలేకపోయినా ఈలాటి పరిస్థితులలో రోజుకు తొంభయిసార్లు అబద్ధం ఆడవలసి వస్తూవుంటుందని మనవి చేశాను. అందరి అనుభవమూ అంతేననుకుంటాను. కొంచెం జాగ్రత్తగా ఆలోచిస్తే ఈకళను నూటికి తొంభయితొమ్మిది మంది అహోరాత్రిస్య ఏకదీక్షగా అభ్యసించే వారుగానే తేలుతారు. కాబట్టి అబద్ధమాడడానికి ఎన్ని అవకాశాలు, ఏలాంటిఅవకాశాలు వస్తాయో విశదీకరించడం అనవసరం. మచ్చుకు పైనచెప్పిన ఒక టేచాలు.

ఇంత అనుభవంమూలాన ఈకళలో నాకు ప్రత్యేక ప్రావీణ్యమేవుందని నామిత్రులంతా అంటారు. ఆలాంటి నేను కూడా ఏమరుపాటుగా ఉండడంచేత ఏలాంటి యిబ్బంది పాలయినానో చిత్తగించండి.

ఒకసారి గుంటూరువెళ్ళి నాలుగురోజులు ఉండాలిసి వచ్చింది. ఎప్పుడు గుంటూరువెళ్ళినా ఏహోటలులోనో భోజ నంచేసి పనిపూర్తిచేసుకుని నాదోవన నేను పోయ్యేవాణ్ణి.

వెళ్ళిన మరుసటిరోజున నాఅదృష్టం బాగుండక పోబట్టే బ్రాడీపేటలో మా మరదలుంటే అక్కడికివెళ్లాను చూడడా నికి. అదయినా ఎందుకు తటస్థించిందంటే వెళ్లినరోజునే మా షడ్డకుడు బజారులో మార్కెట్టుదగ్గరగా కనపడ్డాడు. "ఎప్పొ డొచ్చారు? రేపుంటారా?" వగైరా పరామర్శచేశాడు. నన్నైతే "మాయింటికిరండి" అనలేదు. నాకుయింకా రెండు రోజులు పనిఉన్నా "నేను రేపువెళ్లాలి" అన్నాను.

ఆతర్వాత నన్ను ఈఆలోచన బాధించడం మొదలు పెట్టింది. మామరదల్ని చూచిరావడమా? రాకపోవడమా? నన్నైతే అతను గమ్మనలేదుగాని ఇంటికివెళ్ళి దానితోనేను కనపడ్డానని అనకుండా ఉంటాడా? పర్యాయతీ ఎప్పుడైనా సత్యవతికి నేనుకనపడడం తటస్థించినప్పుడు అది సబ్బందూ పెట్టి సిబ్బిచేతికిస్తుంది.

దానికి నాదగ్గర చాలాచనువు. నాపెళ్లినాటికి దానికి ఏడోయేడు. అప్పటినించీదానికి నాదగ్గరా, నాకు దానిదగ్గరా చనువుఏర్పడి వృద్ధిఅయింది. నాకు అసలు ఆడపిల్లలంటే ప్రాణం. అందులో సత్యవతి చాలాచురుకయినది. నాతో సరసమాడడంఅంటే దానికి బహుహుషారు. అది కాపరానికి వెళ్ళినతర్వాతకూడా నేనుకనపడ్డానా అంటే చిన్నపిల్ల లాగా గోలచేసేది. నేనుకూడా పసిపిల్లాడి మాదిరి దానితో ఆడుకునేవాణ్ణి.

అందుకనే ఆవూరు వచ్చినప్పుడల్లా ఒకసారి దాన్ని చూచివద్దామా అనుకుంటూ ఉంటాను. తీరా అక్కడికి వెళ్ళితే అందరూ ఈ పూట వుండమని ప్రాణాలు కోరి కేస్తారు, నామీద ప్రేమంతా కారుకొచ్చినట్లు. నాకు అక్కడ వుండడానికి చాలా బెరుకుగాను, ముళ్ళమీదఉన్నట్లు

గాను ఉంటుంది. అందువల్ల అసలు వెళ్ళడమే మానుకునే వాణ్ణి.

ఆ తడవ తప్పేట్టు కనపడలేదు. ఆ వూరు వచ్చా నన్న సంగతి తెలియకుండా ఉంటే ఇబ్బంది లేదుకాని వచ్చా నన్న సంగతి తెలిసి నేను దాన్ని చూసి పోకపోతే అది మనస్సు చిన్నబుచ్చుకుంటుంది. రేపు ఎప్పుడైనా దెప్పగలదు. అని ఇంత ఆలోచనతోనూ చివరకు ధైర్యంచేసి మా మరదలు గారింటికి వెళ్ళాను.

వెళ్లిన తర్వాత అనుకున్నంతా అయింది. కాసేపు మాట్లాడిన తర్వాత ఈ పూట ఉంటేగాని వీలులేదన్నారు. నేను ఇదివరకెప్పుడూ వాళ్ళింట్లో భోంచేసి ఎరగను. ఎవరి తోనూ—చివరకు మా షడ్డకుడితో కూడా—నాకు బాగా పరిచయంలేదు. నాకు సుతరామూ ఉండటం యిష్టములేదు. మా మారదలుకూడా ఎవరూలేని సమయంచూసి "ఉండు బావా! ఎన్నాళ్లో అయింది నిన్ను చూసి! ఎన్నిసార్లో వస్తూ ఉంటావు పనిమీద ఇక్కడికి. ఒకసారైనా రావు మా యింటికి. అయినా మేము కనపడతామూ మీ కళ్ళకు ఇప్పుడు ? మీరేమో పెద్ద ఉద్యోగస్థులాయెను..." అన్నది.

"ఏమిటి ఉపన్యాసం సాగించావు సత్యం?" అన్నాను.

"ఆలాగేఉంటుంది. ఒక్కపూట ఉండకూడదూ? మేము మీయింటికి రానక్కరలేదూ?" అంది.

"అవును మీరు చాలా వస్తున్నారులే. నేనుతప్పక వెళ్లాలి ఈపూట ఆనక్కు బండికి" అన్నాను.

"ఇంటికేనా వెళ్లడం?"

ఇంటికే వెళ్లడమని అనకూడదూ? ఇంటికేనని నేనంటే ఇంటికేపోవడమయితే ఈపూటఉంటే వచ్చేనష్టమేమి

టని అంటుందేమోనని "కాదమ్మా! నరసారావుపేటలో కొంచెంప నుందిఅక్కడికి వెళ్ళాళి." అన్నాను.

నిజంగా నేను వెళ్లాలెననుకుంటున్నది ఇంటికే. నిజం లాగాకనబడి నాపని అర్జంటు తనను కనవరచడానికి నరసారావుపేట అన్నాను—నరసారావుపేటలో మాపినతండ్రిగారుంటున్నారు, వారితో పని ఉన్నట్లు. "మళ్లా ఎప్పుడువస్తావు బావా?'' అన్నది సత్యవతి. "రేపు సాయంత్రానికి తప్పక రావాలె. ఎటువచ్చీ రేపుమాపటికి యింటిదగ్గర ఉండాలె. లేకపోతే మీఅక్కయ్య........"

" అవునులే బావా! నీ చమత్కారం. నిజంగా నీవు దానికి భయపడుతున్నట్లే. ఎవరన్నావింటేనిజమనుకోగలరు!"

"మీరేం తక్కువవాళ్లా మరి?''

"నిజమేలే! అయితేకొంచెం పనిచేసిపెట్టాలెబావా— పనిచెప్పాననుకోకుండా. అక్కడ మీ పద్దకుడి మేనత్త కూతురుగారున్నారు. ఆమె తాళంచెవులు నాకూ నావి ఆవిడకీ మారుపడ్డయి మొన్న వారింట్లో భారసాలకని వెళ్లితే. వాటికోసం చాలా యిబ్బంది పడుతున్నాము. కొంచెంతెచ్చిపెడుదూ బావా! నీవు చాలా మంచివాడవు"అని దాని మామూలు పద్ధతిన బ్రతిమాలడం ఆరంభించింది.

ఏమనడానికీ నాకు పాలుబోలేదు. దిగాలుపడేస్థితి వచ్చింది. దిగాలు పడడానికీ వీలులేదు. నిజం చెప్పేయడానికీ అంతకుమునుపే వీలులేదు. తీరా ఇప్పుడు నిజం చెప్పితే, స్వల్పానికి అబద్ధం ఆడాననుకుంటుందేమో నన్ను ఎన్నో విధాల మెచ్చుకొని, ప్రేమించే సత్యం. "కౌపీన సంరక్షణార్థం అయం పటాటోపం "అన్నట్టు ఒక దానికోసం ఇంకో అబద్ధం అవసరమయి తీరుతుంది.

అప్పటికీ "ఈపని నాకెందుకు చుట్టుతావు? వాళ్ళ యిల్లు ఎక్కడో ఏమో? నావనికీ దానికీ ఎక్కడ కుదురు తుంది?" అన్నాను. నిజానికి మాషడ్ధకుడి చుట్టాలు నరస రావుపేటలో ఉన్నట్లు తెలుసు. యిల్లుకూడా తెలుసు అది వరకే, ఆసమయానికి జ్ఞాపకంరాలేదు గాని నాకర్మవశాత్తు. జ్ఞాపక ముంటేమాత్రం అప్పుడే మాసత్యానికి వాళ్లతోపని వస్తుందని కలగన్నానా?

"కాదు బావా! వాళ్ళయిల్లు మీబాబాయిగారి వీధి లోనేకూడానూ. మీపిన్నిగార్ని అడిగితే చెప్తుతుంది. తాళంచేతులు లేకపోవడం చాలాయిబ్బందిగా ఉంది. ఏవో నాపెట్టెలో ఉన్నాయట. అవి కావాలెట. తాళం పగల కొట్టిస్తా మంటున్నారు. తాళంపోతే యిప్పట్లో మళ్లీ ఏర్ప డదు. అందులోనూ అదినాపొరపాటు కావడం కూడానూ!" అంటూ గద్గదిక కంఠాన్ని సూచించింది.

ఆరుద్ధమైనకంఠమూ, నీళ్లు నిండీ నిండని కళ్ళూ, ఆ దుఃఖాన్ని కనపడకుండా చేయాలెనని ప్రయత్నించే పెదవుల మీది చిరునవ్వూ నన్ను పూర్తిగా చిత్తుచేసినయి. నాకేమి చెయ్యాలెనో బోధపడలేదు. అప్పటికీ "ఏలాచెప్మా! నాకు పడేట్టులేదు" అంటూ మాటల్లో వ్యతిరేకత్వాన్ని ధ్వనిలో అనుకూలత్వాన్ని సూచిస్తూ అన్నాను.

"నీ వల్లతప్పు ఈ పనికాదు బావా?" అని సత్యవతి తుదితీర్పు చెప్పి అది నావల్లనే కావాలెనని సూచించింది. అది తన విచారాన్ని త్రోసివైచి నామీద ఆధారపడడంలో నా హృదయంకూడా స్వస్థానంలో ప్రవేసించి నట్లయింది నాకు.

కాని మరో ఆలోచనతో నాకాళ్ళు తల్లడిల్లాయి.

ఇప్పుడు మళ్లీ ఒకరూపాయి అనవసరంగా ఖర్చు. తప్పేట్లు కనపడలేదు. "నరసరావుపేట" అన్న ఆసమయాన్నీ, నన్నూ, నరసరావుపేటలో ఉన్నవాళ్ళ చుట్టాలనూ ఒక్కసారి మనస్సులో తిట్టేశాను. జన్మకుఅబద్ధముఆడకూడదనీ,అందులోనూ ఇంత తెలివితక్కువ అబద్ధం అసలే ఆడకూడదనీ అప్పటికి నిశ్చయించుకున్నాను, ఈ అబద్ధం తెలిసే ఆడినట్టు.

చివరకు "సరేలే, ఎంతపనిఉన్నా నీపనికాకుండానా? తప్పక తీసుకొస్తాలే'' అని అదిఇచ్చిన తాళంచేతులు తీసికొని పోటలు దోవనపడ్డాను. అనవసరంగా ఇప్పుడొక తులం ఆముదం. దానమా? ధర్మమా? ఏమిటి చెప్పండి! ధర్మశాస్త్ర పరులు ఏమంటారు? అబద్ధమాడిన ఫలమంటారా? అనరా? ఏమంటేమాత్రంఏంతప్పుతుంది? విధిగావెళ్లవలసిందే. ఆతులం రామార్పణం చేయాలిసిందే. ఆసమయంలో ఆ రూపాయైనా దగ్గరుంటే అనుకోవచ్చును. అసలే సెలవులు. సెలావులాఖరికి జీతంవచ్చినా దానికోసం ఎన్ని అప్పులు కాచుకొని కూర్చున్నాయి? నిజంగా ఆసమయంలో బదులుచేసి ఒకరూపాయి తగలెయ్యవలసివచ్చిందే అని నేను పడ్డబాధ ఇంతా అంతా కాదు.

తప్పనిసరికి ఏమనుకుంటేనేమి? దగ్గర ఇంటికిపోవడానికి సరిపోను ఒక అర్ధరూపాయిమాత్రం ఉన్నది. ఒక స్నేహితుడి దగ్గరకు వెళ్లి ఒకరూపాయిబదులు తీసుకుని నరసారావుపేట వెళ్లాను.

మాపిన్ని చూచే చూడడంతోటే కాళ్లు కడుక్కొనడానికి నీళ్లిచ్చి "ఏంనాయనా! అంతాకులాసా? ఇదేనా రావడం? ఏంపనిమీదవచ్చావు?" అన్నది. ఏంపని అని చెప్పను? "పనేవుంది, బాబాయితో మాట్లాడాలిసి"అన్నాను.

"అదేమిటే! మీబాబాయి పదిరూపాయల టిక్కెట్టు మీద వెళ్లారుగదా! నీకుగూడా వ్రాశానన్నారే?" అన్నది.

నిజమే ఆమాట. ఆరోజునాకు అన్నీ మతిమరుపు మాటలే వస్తున్నాయి. "పదిరూపాయల టిక్కెట్టు మీద వెళ్తాను నీవుకూడా వీలుంటే రావలసింద"ని మాబాబాయి నాకువ్రాశాడు. అప్పట్లో నాకుతీరిక లేకవేరేపని ఉందని వ్రాశాను. ఈ హడావుడిలో ఆసంగతి అసలే మరచిపోయినాను. గుంటూరు, మామరదలుగారింటికి పోవడం, అనవసరంగా ఖర్చుఅవుతున్న రూపాయి, వీటిమీదనే ఉన్నది నామనసు. అందుచేతే బాగా తెలిసిన విషయంగూడా మరిచిపోవడం తటస్థించింది.

"అవును పిన్నీ! జ్ఞాపకంఉంది. పదిహేనురోజులు అయిపోతుండా వున్నాయా అనుకున్నా."

"ఇంకా అయిదు రోజులకుగాని రారు."

"సరేలే. వెంకటేశ్వరరావు గారితోకూడా మాట్లాడాలె. ఆయనతోనైనా మాట్లాడి వెళ్తాను. అక్కడికి ఆపనైనా అవుతుంది" అన్నాను, ఈతడవనైనా ఊళ్ళోఉన్నవాడిపేరు చెప్పుదామని.

"ఆయనా లేరేమో? ఆయనా వెళ్తాడనుకున్నారు ఆమధ్య" అని నాకు వెంటనే గుండెదిగులు మాటచెప్పేసింది మాపిన్ని.

"లేకుతే. ఉన్నాడని తెలిసే, కనుక్కునే వచ్చాను" అన్నాను భగవంతుడిమీద భారంవేసి. ఒకవేళ ఉండకపోయినా ఈవిషయం ఆమెకు అదేపనిగా జ్ఞాపకం ఉండవచ్చిందా? నేను ఊరికి వెళ్ళిం తర్వాత ఈమె పనిపడా వెంకటేశ్వరరావుగారు ఉన్నాడా? లేడా? అనే విషయంలో

నిజం తేల్చుకోవాలెనని ప్రయత్నం చెయ్యవచ్చిందా, అని ధైర్యంచేసి నిజంలాగా కనబడే అబద్ధం ఆమోఘమయిందే నని చెప్పేశాను.

అసలు ఆ రోజున ఉదయాన లేవగానే ఎవరిమొగం చూచిందీ జ్ఞాపకంలేదు. జ్ఞాపకమేఉంటే వెళ్ళి వాళ్ళను నాలుగు తిట్టయినా వద్దును. ఎవరో జ్ఞాపకంలేదుగాని ఆ పని మీద లేనుగనుక, ఎవరైనాసరే వాడిమొహం వెధవముండ ముఖంకంటే, పిల్లి ముఖంకంటే కూడా కనాకష్టమైందేనని నిశ్చయించుకున్నాను. ఒక ఆంజనేయుడిబిళ్ళ మెళ్ళో వేసు కుంటే, ఒక కృష్ణమూర్తిబిళ్ళ చెక్కించుకుని చేతికి కట్టు కుంటే ఎంతబాగుండేది? పొద్దున్నే లేవగానే వాటిని చూసు కునే మరోమొహం చూడవచ్చు. పెద్దవాళ్ళు చెప్పేవి నచ్చుతాయా ?

పదినిమిషాలయిన తర్వాత ఎవరో కుర్రాడువచ్చి "మేష్టరుగారు ఎప్పుడొస్తారండీ? ఇప్పుడెక్కడుందీ ఏమైనా ఉత్తరం వచ్చిందా? మా అత్త కనుక్కోరమన్నదండీ" అన్నాడు.

"లేదు నాయనా! ఎందుకూ?"

"మా మామయ్యకూడా వెళ్లారుగదండీ! ఉత్తరం రాలేదు. మాఅత్తకనుక్కొని రమ్మంటేనూ!"

"ఆలాగా! మాఆబ్బాయి మీమామ ఊళ్లో ఉన్నట్టు చెబుతున్నాడే? ఆయనగూడా వెళ్లారూ? ఏం ఉత్తరంలేదు నాయనా.''

"ఎవరు పిన్నీ ఆ అబ్బాయి?"

"వెంకటేశ్వరరావుగారి మేనల్లుడు. ఆయనఊళ్లో ఉన్నారనవూ?''

ఆరోజున నేనుపడే పూటీగంటలకు అంతులేదన్లే ఉన్నది. "నాకు వెళ్లనని ఉత్తరంవ్రాశాడు పిన్నీ! తీరా అందరూ బయలుదేరేసరికి అభిప్రాయం మార్చుకున్నాడు కాబోలు. ఈరోజు బయలుదేరిన వేళావిశేషం. ఏపనీఅయ్యేట్టు లేదు." అని కాసేపు అక్కడ మంచంఉంటే విశ్రమించాను. మధ్యాహ్నం ఫలహారము అయింతర్వాత,

"అబ్బాయీ ! ఇంటిదగ్గరనుంచేనా వచ్చింది?" అన్నది మాపిన్ని.

"అవును పిన్నీ! గుంటూరువచ్చి."

"ఇంటిదగ్గరనుంచి వచ్చేవాడివి, నాపుస్తకాలు మరిచి పోయొచ్చాను. తెచ్చిపెట్టనన్నా తెచ్చిపెట్టావా? మీఅమ్మ ఇవ్వాలా?"

నేను నరసరావుపేట పోవలిసివస్తుందని కలలోనైనా అనుకున్నాను గనుక మాఅమ్మతో చెప్పివస్తానా? ఏదో నాకర్మం మూడబట్టి ఈలా బయలుదేరాను. ఒకసారి మా అమ్మ అననుకూడాఅంది "ఈతడవ నరసరావుపేటవెళ్లేటప్పుడు పిన్ని పుస్తకాలు పట్టుకెళ్ళి ఇవ్వాలరా తప్పకుండా, ఆవిడ ఎప్పుడూ చదువుకుండేవి. అవి పొరపాటున మరచిపోయింది" అని.

"నాకేమోజ్ఞాపకంలేదు, పిన్నీ. మాఅమ్మ అయినా జ్ఞాపకం చెయ్యలేదు. ఆవిడా మరచిపోయింది కామాలె." అన్నాను దగ్గరలేనివాళ్ళమీద ఎన్ని అభాండాలు వేస్తేనేమని.

చల్లపడ్డది. అసలు నరసరావుపేట వచ్చిన పనిమీద బయలుదేరి, వాళ్ళింటికివెళ్లి, అనవసరమైన పరిచయం కలి గించుకుని, నరసరావుపేట వేరే చాలా అర్జంటుపనిమీద వచ్చినట్లుచెప్పి, వాళ్ల తాళంచెవులుయిచ్చి, మాసత్యం

తాళంచెవులు తీసికొని గుంటూరుకూ, గుంటూరునుంచి యింటికీ వచ్చాను. వచ్చేటప్పుడుకూడా గుంటూరులో మా మరదలుగారి యింట్లో ఉండలేను, ఇంటికి అర్జంటుగా వెళ్ళాలె నని చెప్పి.

తెలివితక్కువ అబద్ధం ఒకటిచెప్పి—సొంతంగా తెలివి తక్కువ గాదనుకోండి—అజాగ్రత్త, పొరపాటు, ఏదయితే నేం? ఎంత యిబ్బందిపడ్డానో చిత్తగించారా?

అందుకనే అబద్ధం ఆడవలసివచ్చి అబద్ధమాడినప్పుడు వెయ్యికళ్లతో అబద్ధమాడాలెననీ, అజాగ్రత్త పనికిరాదనీ స్వానుభవంమీద మనవిచేస్తున్నాను.

స్టుడియో నిర్మాణం

కొడవటిగంటి కృష్ణమూర్తి

రాత్రి రెండు గంటలు దాటింది. మెయిలులో కొంతమంది కూచునీ, కొంతమంది బెంచీలమీదా కొంతమంది కిందా చోటున్నంతవరకు పడుకునీ నిద్రపోతున్నారు.

ఇంతలో మెయిలు ఆగింది—కలత నిద్రపోతూన్న వాళ్ళకు నిద్రాభంగంచేస్తూ.

ఆ చీకట్లో—అది స్టేషనో !—స్టేషను కాదో !—స్టేషనే అయితే ఏ స్టేషనో!—రైలు అక్కడ ఎందుకు ఆగిందో! — మెయిలు ఆగే స్టేషనైతే చిన్న దైనప్పటికీ దీపాలన్నా ఎందుకు లేవో !—ఎవరికీ అర్థంకాలేదు.

ఇంతలో గార్డు ఎర్ర దీపం పట్టుకుని గబగబా ముందర పెట్టె దగ్గిరికివెళ్ళి తలుపుతట్టాడు. తలుపు తెరవబడింది. లోపలవున్న దీపాల వెలుతురు గార్డుమీద విరుచుకుపడి అక్కడ ఆగకుండాపోయి స్టేషను కట్టడానికి చుట్టుకున్న ఒకటిరెండు తీగెలమీద ఎక్కింది. ఎవరో చిన్న సూటు కేసుతో దిగారు. ఎవరోకూడా చూడటానికి వ్యవధిలేకుండా గార్డు తలుపువేసేసి ఈల వూదాడు. రైలుకదిలి వెళ్ళి పోయింది.

ఆదిగినవ్యక్తిచూపు రైలు వెనకాలవున్న ఎర్ర దీపాల మీదనే వున్నది. అవి మాయమయ్యేటంతవరకూ అతను కదలలేదు. చుట్టూ చూశాడు. నిర్మానుష్యము. నక్షత్రాలన్నీ

తనవేపే చూస్తున్నట్టున్నాయి. కీచురాయిరవళితప్ప మరే శబ్దమూ లేదు. సూటుకేసు తెరచి టార్చిలైటు బయటికితీశాడు. దారి వెతుక్కుంటూ నడవటం మొదలుపెట్టాడు. అతనికే అనుమానంవచ్చిందో ఆగి టార్చిలైటుతో చుట్టూ చూశాడు. బెంగుళూరు పెంకులతో కప్పిన ఇల్లు ఒకటి కనబడ్డది. దాని దగ్గిరికి వెళ్లి తలుపుతట్టాడు. ఎవరూ పలకలేదు. నాలుగైదు సార్లు తట్టాంతరువాత ఎవరో తలుపుతీశారు.

"మీరేనాండి స్టేషనుమాష్టరుగారు?"

తలుపుతీశినాయన మాట్లాడకుండా దీపంపెద్దదిచేసి "ఎవరండిమీరు?" అన్నాడు.

"నేను ఈ ప్రాంతాలకు కొత్తవాడిని. ఈ వూళ్లో కొంచెము పనివుండి వచ్చాను. ఈరాత్రి మీ కభ్యంతరం లేకపోతే ఇక్కడ వుండి పొద్దున్నే పోతాను."

"లోపలికి రండి."

లోపలికివచ్చినాయన్నిచూస్తే ప్రతివాడికీ ముందర కనపడేది దబ్బపండువంటి ఆయనశరీరచ్ఛాయ. ఆయనకున్న తెల్లనిజుట్టు ఆయనకుతప్ప ఇంకఎవరికైన అసహ్యంగా వుంటుంది. ముఖానవున్న చర్మము ముడతలుపడి వున్నప్పటికీ కిందికిజారలేదు. కళ్లు ఆయనలోవున్న జీవశక్తిని తెలియ బరుస్తున్నయి. కోటు, ధోవతి, బూట్సులు. ఆయనకెన్ని ఏళ్లుంటయో చెప్పటం కష్టం. నలభైఏళ్ళవాడి మాదిరిగా ఆయన స్పష్టంగా కనిపించినప్పటికి ఆయన అంతకంటె తప్పకుండా పెద్దవాడనే అనుమానం కలుగుతుంది.

"మీ దేవూరండి ?"

"మాది ఉత్తరహిందూస్థానమండి."

"అయితే మీకు తెలుగువచ్చునే!"

"అసలు మేము తెలుగువాళ్ళమేనండి! కర్మవశాన చాలాకాలంక్రిందట ఆదేశం వెళ్ళవలిసి వచ్చింది."

"అయితే మీరు ఇప్పుడిక్కడికి ఎట్లావచ్చారు?"

"మెయిలులో"

"మెయిలిక్కడ ఆగదే!"

"గత్యంతరంలేకఆపించాలిసివచ్చింది" ఆయనన్నాడు.

"అయితే మీరేపనిమీద వచ్చారిక్కడికి? క్షమించండి—"

"నాకు మళ్ళీ తెలుగుదేశంలోనే వుండిపోవాలని వున్నది. ఈవూళ్ళో ఎక్కడైనా "బృందావనం" అనే చోటు వున్నదా!"

"బృందావనం? నాకు తెలియదండి."

"నాకు యిక్కడ ఎవర్నీ తెలియదు. నాపని పూర్తి కావాలంటే ఎవరికైనా చెప్పక తప్పదు. మీ రెవ్వరితోనూ చెప్పనని భరవసా ఇస్తే మీతోనే చెబుతాను."

"అలాగే కానీయండి!"

"కొందరు వ్యక్తులు టాకీలు తీశేటందుకు స్టుడియో కట్టటానికి నిశ్చయించారు. దానికి అనువైనప్రదేశంకావాలి. అనేకచోట్ల విచారించారు. వాళ్ళకు కనీసం ఒకవంద ఎకరాలన్నా కావాలి. ఈ ప్రాంతాల ఎక్కడో "బృందావనం" అనే ప్రదేశం వున్నదనీ అది అమ్ముతారనీ తెలిసింది. దానికి నన్ను నియమించారు. అది మనకు వీలైనంత చవకగా రావాలి. దానివిషయం మీ కేమన్నా తెలిస్తే చెప్పండి. లేకపోతే ఇంకెవరినైనా అడగాలి."

"ఈ వూళ్లో నూటయాభై ఎకరాలస్థలం ఒకచోట వున్నది. దానిపేరు బృందావనం అవునో కాదో నాకు తెలి

యుడు. కాని అది మీకు పనికిరాదు."

"ఎందుకని ?"

"మొదటి విషయం అది అంతా ఒక తుమ్మఅడవి. జనం అటు పోరు. అక్కడ దయ్యాలున్నవని ప్రతీతి."

"అడవిని కొట్టించి నేల శుభ్రపరిస్తే దివ్యంగా వుంటుంది. ఆ మాటకొస్తే ఏ భూమి బాగుచేయ నక్కర లేకుండా ఎక్కడ మనకు దొరుకుతుంది?"

"రెండో విషయం ముఖ్యమైనది. ఆ పరిదేశాన్ని గురించి ఈ ప్రాంతాల కథగా చెప్పుకుంటూరు."

"ఏమిటది?"

"అరవైఏళ్ళనాటి మాట! ఒకప్పుడు ఈ అడవివున్న ప్రదేశం లింగరాజు అనే ఆయనది. అతను మహాఆస్తి పరుడు. లింగరాజు వంశం ఆయనకుమారుడుతోనే అంతం అవుతుందని ఎవరో తెలిసినవాడో తెలియనివాడో ఒకజ్యోతిష్యుడు రెండువందల సంవత్సరాల కిందట చెప్పాడుట. దానికి అనుగుణ్యంగా ఎప్పుడూ వారివంశములోఒక్కకుమారుడుతప్ప మరెవ్వరూ పుట్టలేదు. వాళ్ళవంశంలో ప్రతివాడూ పది రాళ్లు వేశేవాడేగాని తీశేవాడు కాకపోవుటవల్ల లింగరాజు హయాం వచ్చేటప్పటికి అది కొండంతఆస్తి అయింది. వంశం అంతంకాబోవటానికి ఇది సూచనా అన్నట్లు లింగరాజు కొంచెము ఖర్చుపెట్టేవాళ్ళలోనే చేర్చపడ్డాడు. ఆయనకి ఒక కొడుకు.

"లింగరాజు అమాయకుడు. కొద్దిగా పిరికి. ఈ పేర్లు తెలియకనో లేక ఆయనఆస్తి చూచో లేకపోతే ఆయన మెత్తనిహృదయాన్ని చూచో—నీలవర్ణపు తూనీగ తన కాలికిందపడి చచ్చిపోతుందేమోనని ఒక అడుగు ఎక్కువ

వేసి కాలు మడతపడి, నెలరోజులు అవస్థపడినవాడిని మీరెక్కడ చూడగలరు?—ఆయన్ని అందరూ మంచివాడనే వారు. ఎవడువచ్చి మీదయఅంటే వాడికల్లా నిజంగా దయ గలిగి సహాయముచేసేవాడు. ఆయనదయకు పాత్రులుకాని వారు తమ జన్మనక్షత్రాన్ని తిట్టిపోశేవారు.

"ఇలావుండగా ఈవూళ్ళో సీతయ్యఅనేకరణం వకడు తయారైనాడు. వాడు ఎట్లాచేరాడోమరి భగవంతుడికే తెలియాలి ఈయనదగ్గిరికి చేరాడు. ఆయన ఎప్పుడేధర్మం చేసినా వీడిద్వారా చేసేరోజు వచ్చింది. వదిచ్చినచోట అయిదేఇచ్చి కొన్నిచోట్ల ఇయ్యక ఎట్లాగైతేనేం నాలుగైదు సంవత్సరాలలో ఏడెకరాలు భూమీ ఒకడాబా తయారు చేశాడు. రైతుల్ని చీలదీసి కవులు ఇచ్చి ఇయ్యక, సగం ఇచ్చేటట్టు మధ్య తను కొంత కొట్టేసి—ఈవిధంగా కొంతకాలం తంతునడిపాడు. ఎట్లాగైతేనేం పదిపన్నెండేళ్లలో లింగరాజుకు వచ్చే ఆదాయం ఖర్చుకు చాలనిరోజుకూడా వచ్చింది. వాళ్ళ ఆవరణంలోవున్న పూలూ, పళ్ళూఅమ్మినా బోలెడుడబ్బు వచ్చేది. కాని సీతయ్య పూలూ, పళ్లూ అమ్ముకోటం ఏమిటని లింగరాజుమనస్సును తిప్పేవాడు.

"లింగరాజుకు అప్పుకావలిసివచ్చేది! వాళ్ళదగ్గిర తెచ్చాననీ, వీళ్ళదగ్గిర తెచ్చాననీ (నిజంగా తన డబ్బే ఇచ్చినా!) నోట్లు తనచిత్తంవచ్చిన వడ్డీకి రాయించుకుపోయే వాడు. ఆ బాకీవాళ్లు ఇయ్యమంటున్నారని ఎప్పుడూ శ్రమ పెట్టేవాడు కాదు!

"ఈ విధంగా పాపం పండింది. ఇరవై సంవత్సరాలలో లింగరాజుఇల్లు సీతయ్యకు తాకట్టుపెట్టాలిసి వచ్చింది. ఇంతలో భార్య చనిపోవటం, పూలచెట్లూ పళ్ళచెట్లూ

ఎవరో శాపంపెట్టినట్టుగా నిలువునా ఎండిపోవటం. కుమారుడు ఎక్కడో కలకత్తాలో చదువుకోవటం. లింగరాజును చివరకు దహనంచేసేవారు కూడా లేకపోయినారు మరి!

"పాపం!"

"తమాషా చూశారూ! లింగరాజు చనిపోయిన ఆరు నెలలకు సీతయ్య ఎట్లాగైతేనేం సంపాదించిన ఇంట్లోకి గృహప్రవేశం అయినాడు! అయిన రెండురోజులకు ఆయన గృహిణి ఈలోకం వదిలిపెట్టింది. పదిహేనుదినాలకు చిన్నకుమారుడు, రెండునెలలకు సీతయ్యే చనిపోవలిసి వచ్చింది."

"అంతేకావాలి!"

"సీతయ్య చనిపోకపూర్వం తను చేసినదంతా తన పదిహేనేళ్ళ కుమారుడితోనే చెప్పిపోయినాడు. ఆ పిల్లవాడి చుట్టాలంతాచేరి ఆ యిల్లు అమ్మెయ్యమన్నారు. కొంతమంది లింగరాజుకొడుక్కే ఇస్తే మంచిదన్నారు. లింగరాజుకొడుకు తన తండ్రిచావు తన ఆస్తి పోవటం రెండూ శీతయ్య వుత్తరం ద్వారా ఒకేసారివిని ఏమైనాడో ఎవరికి తెలియదు.

"సీతయ్యకుమారుడు ఆ యిల్లు అమ్మెయ్యాలని ఎంతో ప్రయత్నం చేశాడు. కాని దానిని ఎవరు కొనగలరు? ఒకవేళ కొనేవారున్నప్పటికి ఎందుకు కొంటారు? ఆ యింటికి శని చుట్టుకుందనీ, ఆ యింట్లో ఎవరున్నా బతకరనీ పూరా నమ్మకం ఒకటి బాగా వ్యాపించిపోయింది. ఈ అరవైఏళ్ళ నించీ ఆ స్థళం అలాగేవుంది. ఇప్పుడదంతా తుమ్మలమయం! ఆ తుమ్మచెట్లలో ఏమూల ఆ యిల్లువున్నదో ఒకవేళవుంటే ఇప్పుడీవూళ్లో వున్నవాళ్లకు ఎవరికి తెలియదనుకుంటాను. సీతయ్యకుమారుడు చనిపోయి ఇప్పటికి పాతిక సంవత్సరాలయింది. తండ్రి సంపాదించిందంతా ముండలకీ, సీమసారాయికీ

మొదలయినవాటికి అర్పింపబడ్డది. ప్రస్తుతం సీతయ్య మన మదు ముప్పైఏళ్ల ఈడువాడు బికారిగా ఈ వూళ్ళోనే వున్నాడు. ఆ స్థలం వాడికిందనేడున్నది. వాడు అమ్ముతాడు కాని మీరు కొంటారా?"

"ఆహా!"

"కాని కొంచెము ఆలోచించండి! అది మీరు కొనటం మీకంపెనీవారికి శ్రేయస్కరముకాదేమో? మనకు ఇటువంటి వాటిల్లో నమ్మకం లేకపోయినప్పటికీ తర్వాత ఏదన్నా తీరని నష్టం వస్తే అప్పుడు మనకు ఇటువంటి విషయాలే ఒక్కొక్కప్పుడు నిజంగా అనవసరంగా నమ్మకం కలగచేస్తాయి! అర్థమయిందా మీకు?"

"నష్టంవస్తే మీకూ నాకూ మధ్య నష్టం ఏముంది? నా కమీషన్ నేను తీసుకుపోతాను. మీ టిక్కట్లు మీరు అమ్ముకుంటూ వుండండి!

"మీ యిష్టం."

ఆ మర్నాడు మధ్యాన్నం మూడు గంటలవేళ ఆ వూరి బయటవున్న తుమ్మల అరణ్యంలోకి ఒకడు చూస్తుండగా కొన్ని సంవత్సరాలపాటు ఎవరూ అడుగుపెట్టని ఆ అడివిలోకి ఒకాయన సూటుకేసుతో ప్రవేశించాడు. అతను చాలా వేగంగానడుస్తున్నాడు.అతను ఎక్కడా ఆగలేదు. ముళ్లని పొదలని లక్ష్యం చెయ్యలేదు. పిట్టల కూతలకు చెవి వొగ్గలేదు. అతని కళ్లా ఒక బేదిగులు, తన గుండె ఏ క్షణాన పగిలి తను చనిపోతానో అని!

చివరకు అతనికి ఒక యిల్లు కనబడ్డది. దాని పక్కన చెట్లు బాగా పెరిగివున్నాయి. దానిలోనే ప్రవేశించాడు. ఇల్లు

ఎలావుండాలో అలావుంది. గోడలన్నీ—పడిపోగా మిగిలినవి—పుట్టలు పెట్టివున్నాయి. కొన్నిగదులలో సూర్యుడు తాండవం ఆడుతున్నాడు. రెండుచోట్ల ఇల్లు కూలివున్నది. సూర్యుడి కిరణాలు పైన చిల్లిలోనించి పడుతున్నచోట నిగనిగ లాడుతున్న ఆముదపు చెట్టు ఈయన్నిచూచి కదిలింది. ఆయన ఇల్లంతా తిరగటం మొదలుపెట్టాడు. ఆయనఆయాసం ఎక్కువయింది. ముక్కుల్లోంచి రక్తం కారటం మొదలు పెట్టింది. అతను నిలవలేక కూలపడి పసిపిల్లవాడల్లే ఏడవటం మొదలుపెట్టాడు!

శ్రీ వేమన గ్రంథాలయము,
పెదప్రోలు.

నీతిపరుడు

కొడవటిగంటి కుటుంబరావు

ఆనాడే నా మొదటికథ పత్రికలో పడింది. ఆరోజు నాకు పర్వదినంగా ఉండింది. ఉదయం పత్రిక కాపీలు పోస్టులో వస్తే సాయంకాలానికల్లా నే నెరిగినవాళ్ళలో చాలామంది కప్పుడే నేను కథరాసినసంగతి తెలిసిపోయింది. అయిదారు గురు కనపడి రకరకాలుగా అభినందించారు—కనీసం వారన్న మాటలను నేను అజ్ఞానంచేత మెప్పుకింద తీసుకున్నాను.

"ఏమోయ్, ఎప్పటినించీ?" అని నవ్వుతూ అనటం లగాయతు "ఏం, నాయనా? నీకథ పడ్డదే! చూశాను. బాగా నేఉంది!" అనటం వరకూ నేను అభినందనంగానే ఎంచాను. నన్ను పలకరించినవాళ్ళలో ఒకరిద్దరు ఎగతాళిగా అన్నారనీ, ఇంకొకరిద్దరు నా కథనుగురించి ఎవరో అనగా విన్నవారేగాని పత్రికమొహమైనా చూచినవారుకారనీ, నా కథ బాగున్నదన్న ఒకరిద్దరూ కేవలమూ నన్ను ప్రోత్సాహించటానికి మాత్రమే అట్లా అన్నారనీ నాకేం తెలుసునూ? ఆ కథ వట్టి చవట కథఅని తెలుసుకోవటానికి నాకు సుమారు రెండు సంవత్సరాలన్నర పట్టింది...

ఎండ వెంటే నీడ ఉన్నట్టు ఈ అభినందనాల వెంటనే వచ్చింది "శీతలోదకం" (cold water). దాన్ని అభినందనంకింద గణించటానికి ఏమాత్రం అవకాశం ఉన్నా నేను ఆ అవకాశాన్ని పోనిచ్చిఉండనులెండి!

ఆరోజు నేనెంత ఉత్సాహంగా ఉన్నానో అంత ఉత్సాహంగా ఉన్నాడు నా సహాధ్యాయియూ, ఆబాల్యస్నేహితుడూ అయిన మా రామమూర్తి. నేను రాసిన కథను పత్రికకు పంపక పూర్వం రాతలో చదివినవాడు రామమూర్తి ఒకడే. అది ప్రకటనకావటం తన కథ ప్రకటనకావటంకిందనే భావించుకున్నాడు వాడు. స్నేహితం అటువంటిదీ!

ఆనాటి రాత్రి నేను భోజనంచేసి మళ్ళీ రామమూర్తి కోసం పరిగెత్తాను. నాకానాడు కలిగిన సంతోషం వాడితో ఇంకా పంచుకోవలిసిన అవసరం ఉందనిపించింది. అందుకని పోయినవాడికి నాకు ఆసంతోషం దక్కకపోగా నిరుత్సాహం ఎదురు వచ్చింది. జీవితం అటువంటిదీ!

నేను వెళ్ళేటప్పటికి రామమూర్తి ఇంటో లేడు, వాళ్ళ బంధువుల నెవరినో రైలెక్కించటానికి వెళ్ళాడు. ఇంట్లో రామమూర్తి అన్నమటుకున్నాడు. నేను వాళ్ళ గదిలోకి తొంగి చూసేటప్పటికి ఆయన చేతిలో నాకథపడ్డ పత్రిక—నాకు వచ్చిన కాపీయే—ఉంది.

"ఏమోయ్? నువ్వేనా? రా!" అంటూ ఆయన నన్ను ఆహ్వానించాడు.

"నువ్వురాసిన కథ చూశాను!" అన్నాడాయన నేను కూర్చోగానే. ఆ ముక్కనే, అప్పుడే, అభినందనకింద భావించాను ఈ మందభాగ్యుడు...

"ఇంకా బాగా రాయటానికి ప్రయత్నంచెయ్యి.... ఏదీ?...ఇప్పుడేగా!" అన్నాడాయన, తన అభిప్రాయాన్ని నాకు విశదీకరించుతున్న వాడల్లే.

ఆ ముక్కలు పొంగుతున్న పాలమీద చల్లిన నీటి బొట్లల్లే పనిచేసినై ఈ దీనుడిమీద......

ఆనాడు మేమిద్దరమూ గంటా,గంటన్నర పైగా మాట్లా డాము. నేను పౌరుషంకొద్దీ—నా మర్యాద కాపాడుకునే టందుకు సర్వశక్తులూ వినియోగించుతున్న వాడల్లే—మాట్లాడాను. ఆయన నాతో అంతసేపు చర్చించటంలోనే కాంప్లిమెంటు చేస్తున్నాడని—నన్నుకూడా ఒక మనిషికింద, ఒక రచయితకింద, గణించుతున్నాడని—నేను గ్రహించ లేదు. నాకు తెలిసినదల్లా, ఆయన నన్ను వీపుమీద చరచకపోవటమే, నా విశ్వాసాలని—అవయినా అప్పటికప్పుడు నేను వాదనకోసం తెచ్చిపెట్టుకున్నవి—వాటిని ఆయన ఖండించటమే!

నా కథనుగురించి నేనేచెప్పవలసింటే ఆయనను క్షమించ మన్నాను. ఎందుచేతనంటే నేను అందరూ సామాన్యంగా ఏదో రాసినట్టు రాసిన కథకాదది! ఆ కథ రాయటంలో ఒక ఉద్దేశంఉంది. అది ఆయన సరిగా గ్రహించాలి. లేక పోతే ఆయనకు ఆ కథ రుచించకపోయినా ఆశ్చర్యంలేదు.

ఈ వాదనలో నేను వినయాన్ని విసర్జించలేను మళ్ళీ. ఇంతకూ అది నా మొదటి రచన, చెయ్యి తిరిగినవాళ్ళు రాసి నట్టుండటానికి ఎట్లాగూ వీలులేదు. కాని రచనకు కావలి సింది, రాతలో చెయ్యి తిరగటం ఒకటేకాదు. రచయిత యొక్క సంకల్పం!—అదే ముఖ్యమైన సంగతి. దానిముందు రచనా కౌశలం ఎంతది? పది పదిహేను సంవత్సరాల అను భవం ఉండికూడా పిచ్చి కథలు రాస్తున్నవాళ్ళు లేరూ? నేనంటే నేనని కాదు—మంచికథకుడు కాబోయ్యేవాడి మొదటి రచన లోనే ఉత్తమ లక్షణాలుండవచ్చును; ఉండాలి!

ఈ మాటలాయనతో అంటూ నన్ను నేను మరీ తేలిక చేసుకుని మాట్లాడుతున్నానని నాకు తెలుసును. కాని

నేను లక్ష్యం చెయ్యలేదు. ఆ సమయంలో నాకు అణకువ అత్యవసరమనిపించింది.

రామమూర్తి అన్న మందహాసంచేసి, "అవును. నేను నీ అభిప్రాయం సరిగా అర్థం చేసుకోక పోయిఉంటాను. ఏమిటది? అది తెలుసుకుని మళ్ళీ కథ చదివి చూస్తాను," అన్నాడు.

ఆక్షణంలో ప్రారంభమయింది నాలో ఒక విధమైన భయం. నేనప్పుడు ఎందుకు భయపడ్డానో ఇప్పుడు నాకు తెలుసును. ఆయన ఆమాట అనగానే నామీద ఒక బాధ్యత పడ్డది—నా కథ సమర్థించగల అభిప్రాయాన్ని నేను ఆయనకు చెప్పే బాధ్యత. అభిప్రాయమైతే బుర్రలో తయారై సిద్ధంగానేఉంది. కాని నానోటివెంట బయటికివచ్చినతరవాత దాని విలువ ఏమాత్రం ఉంటుందో?

కాని ఏదో అనవలసిన బాధ్యత నామీదపడ్డది.

"ప్రేమ విషయం చూడండి!" అన్నాను, కొంచెం తడువుకుంటూ, కొంచెం వణుకుతూ. (నేనప్పటికింకా స్త్రీ మొహమైనా ఎరగను!) "ప్రణయ కథలు ఎన్నిఉన్నై! చాలా ఉన్నై! అవి—అవన్నీ దాదాపుఅపవాదులల్లే—scandals మాదిరిగా ఉంటై. అందులో పాత్రలు రహస్యంగా ఉంచదగిన విషయాలన్నీ కథకుడు సిగ్గూ బిడియమూ వదిలి బయట పెట్టుతున్నట్టుంటుంది. గుడిపాటి వెంకటచలం చూడండి!..."అని ఆగాను ఊపిరికూడా గట్టిగా విడవటానికి భయపడుతూ.

రామమూర్తి అన్ననోట మాట రావటానికి యుగాలు పట్టింది. అంతటైము తీసుకునీ ఆయనఅన్నది ఒక టేముక్క—"అయితే?"

"నేను ప్రేమని నీతితో సమన్వయించాలని ప్రయత్నం చేస్తున్నాను," అన్నాను; ఒక్షణం ఆగి కొంచెం దృఢంగా "చెయ్యవచ్చునని నా విశ్వాసం!" అన్నాను.

ఈ సారి ఆయన నవ్వలేదు. నావంక విచిత్రంగా చూశాడు.

"చాలా కష్టసాధ్యమైన పని పెట్టుకున్నావు, నాయనా! కష్టసాధ్యమేమిటి? అసంభవమే!"

"ఎందువల్లా?" అని అడిగాను, నేను ఆయనతో వాగ్వాదనలో దిగటానికి ఉద్యుక్తుణ్ణి అయి.

"ఆ రెంటికీ ఏమీ సంబంధము లేదు. ఒకటి మానవ నిర్మితం, రెండవది సహజం. రెంటికీ వైరమేవస్తే ఏదో ఒకటి జయించవలసిందే కాని రెండూ జయించవు. రెంటికీ సఖ్యత అసంభవం! అందువల్ల నీతికథలైనా రాయి, ప్రణయకథలైనా రాయి, నీతిప్రణయ కథలూ ప్రణయ నీతికథలూ రాయకు."

ఆయన ఆ మాటలంటూఉంటే అంత పెద్దవాడు అంత మతిలేకుండా ఎట్లా మాట్లాడుతున్నాడా అనిపించింది.

"అయితే సావిత్రీ సత్యవంతుల కథా, నలదమయంతుల కథా, సీతారాముల కథా, హరిశ్చంద్రుడి కథా—ఇవన్నీ ఏమిటంటారు?'' అన్నాను.

"అదృష్టవంతుల కథలు, నాయనా! ప్రయోజకుల కథలు. ప్రేమించినవాళ్లను పెళ్ళాడ గలిగిన అపూర్వ వ్యక్తుల కథలు రెండు మూడు ఏరిచెబుతున్నావు. ఆ అపూర్వ వ్యక్తులుకూడా నీతికి అతీతులు. నువ్వు ఒక స్త్రీని ప్రేమించిన మరుక్షణం నిన్ను నీతీ అవినీతీ అంటలేవు. నువ్వూ రెంటికీ అందనివాడివే. నువ్వు ప్రేమించే మనిషి నీకు పరస్త్రీ ఎట్లా అవుతుంది? ఆమెను స్వీకరించటం

అపవిత్రమైనపని అంటే నీహృదయం ఎట్లా ఒప్పుకుంటుంది? నువ్వు చూసిన ఆడదాన్నల్లా ప్రేమించా ననుకుంటే చెప్ప లేను కాని, నిజంగా ప్రేమించికూడా నీతిని నిలబెట్టుకోవా లని ప్రయత్నం చెయ్యగలిగితే నువ్వు వట్టిభీరుడివై ఉండాలి.

"నేను నీతిపరుణ్ణీ, పిరికివాణ్ణీకూడానూ. నా దగ్గిరికి ఒకప్పుడు ప్రేమ చేతులు చాచివచ్చింది. ఆకథ వింటావా?"

నా భార్య కాపరానికి వచ్చినరోజుల్లో మేమిద్దరమూ చాలా అన్యోన్యంగా ఉండేవాళ్ళం (అని చెప్పసాగాడు రామమూర్తి అన్న.) నా ప్రాణానికి ఇంకొక ఆడది లేదు. నా భార్య ప్రాణానికి ఇంకో మొగవాడుకూడా లేడను కుంటాను.

ఆ రోజుల్లో మా పక్కభాగంలో ఒక అవ్వగారూ, కూతురూ, అల్లుడూ ఉండేవాళ్లు. అవ్వగారికి మగసంతానం లేదు. మొగుడు రాసిఇచ్చిన ఆస్తిఉండేది. అల్లుడు వట్టి అప్రయోజకుడు—వాజ. ఇంటిదగ్గిర ఆస్తియావత్తూ, నాటకాల వెంట తిరిగి, ఖర్చుచేసి అత్తవారింట ఇల్లరికం ఉంటున్నాడు.

అవ్వగారి కూతురు నాభార్యకంటె ఒకటి రెండు సంవత్సరాలు పెద్దేకాని హఠాత్తుగా చూస్తే అచ్చగా నా భార్యా మోస్తరుగానే ఉండేది. అదేం చిత్రమో ఇద్దరు మనుష్యులకు ఒకవిషయంలో పోలిక ఉందంటే ఇంకామూడు నాలుగు విషయాల్లోకూడా పోలిక ఉండితీరుతుంది. ఆ పిల్ల గొంతుకూడా నా భార్యగొంతు మాదిరిగానే ఉండేది. ఆమె పేరు పార్వతి.

పార్వతమ్మను నేను ఎన్నడూ తలఎత్తి ఎగాదిగా

చూడలేదు. ఒకసారి ప్రమాదవశాన ఆమెను నా భార్య అనుకుని "ఏమేవ్, మాట!" అనేదాకా, నాభార్యకూ ఆవిడకూ పోలిక ఉందనికూడా నేనెరగను. అప్పటినించీ కాస్త జాగ్రత్తగా ఉంటూ వచ్చాను. అందుకు కూడా నాకొక సారి పరాభవ మయిందిలే. ఒకనాడు నాభార్య బావిదగ్గర నీళ్ళతోడుతుంటే పార్వతమ్మే అనుకుని వెనక్కి మళ్ళాను.

"రారేం? స్నానంచెయ్యరూ?" అని కేకపెట్టింది మా ఆవిడ.

ఈ రెండూ పట్టపగలే జరిగినై. ఇక నేను రాత్రివేళ పొరపాటు పడ్డానంటే ఆశ్చర్యం ఏముందీ?

అవి వేసవిరోజులు. నేను స్నేహితులతో కలసి షికారువెళ్ళి చాలా పొద్దుపోయి ఇంటికి వచ్చాను. ఇల్లంతా మాటుమణిగి ఉంది. అవ్వగారింటో కూడా సంచలనం లేదు. మా ఇంటివాకిలి గొళ్ళెంపెట్టి ఉంది.

తలుపుతీసి లోపలికి వెళ్ళిచూశాను. వంటఇంటో దీపం వెలుగుతున్నది. వంటచేసి సిద్ధంగాపెట్టి ఉంది. నాభార్యా కూడా భోజనం చెయ్యలేదు. ఆవిడదొడ్లో ఏమయినా ఉందే మోనని దొడ్లోకివెళ్ళి చూశాను. దొడ్లో మా మంచాలు రెండూవేసి, పక్కలు పరిచిఉన్నై. నా మంచంమీద నా భార్య తెల్లనిచీర కట్టుకుని మల్లెపూలూ దవనమూ పెట్టుకుని పడుకుని ఉంది.

పడుచుహృదయం పొంగటానికి ఎంతకావాలి, తెల్ల చీరా మల్లెపూలూచాలు. ఆమీదటనువ్వు ప్రేమించిన స్త్రీ తన మంచంమీదకాక నీమంచంమీద పడుకుని కూడా ఉంటే నువ్వు మోహం ఆపగలవా? హృదయరసం చాలా భాగం ఒలక పోసుకుని మిగిలినది మూత తెరిచి ఉంచటంవల్ల ఇగిరి

పోయి, వార్ధక్యంలో ఎన్ని కబుర్లయినా చెప్పవచ్చును!

నేను ఆవేశంతో నా భార్యపక్కన కూర్చుని ఆమె మీదికివంగి ఆమె శరీరాన్ని నా చేతుల్లోకి పొదువుకుని ఆమెను నాకేసిగట్టిగా అదుముకుని ఏకంగా మూతిమీద గట్టిగా ముద్దుపెట్టాను.

మరుక్షణం నాఆవేశం యావత్తూ ఎటో ఇగిరిపోయింది. శరీరమంతా ముచ్చెమటలు పోసింది. నేను ఒక్క ఎగురున మంచంమీదినించి లేచి ఇవతలపడ్డాను. పార్వతమ్మ కంగారు పడుతూలేచి వాళ్ళ భాగంలోకి వెళ్ళిపోయింది.

నా కంగారు నువ్వేఊహించుకో. పార్వతమ్మ ఏమనుకుంటుంది? అవ్వగారేమంటుంది? పార్వతమ్మ భర్త అల్లరి చేస్తాడేమో? ఆమెను ముద్దుపెట్టుకోవటంవల్ల నాకేమీ సుఖం కలగలేదనీ, ఆమెను స్పృశించటంవల్ల నా వళ్ళు పులకరించటానికి బదులు గగిపొడిచిందనీ నేను మనస్ఫూర్తిగా నమ్మాను. నా అంతరాత్మ నా బాధ విచారించకుండా, "చేతుల్లోకి తీసుకుంటే పార్వతమ్మ నీ భార్యకంటె ఎంతనిండుగా ఉందో చూడు!" అంటూనేఉంది. నేను అటువంటిదేమీ వినిపించుకోలేదు.

ఆతరవాత నాకు భయంతగ్గి కోపంవచ్చింది. ఆ పార్వతమ్మ ఉద్దేశం ఏమటీ? ఆవిణ్ణి వచ్చి నాపక్కమీద పడుకోమని ఎవరు చెప్పారూ ? తన కూతురు ఇంతసేపూ ఇక్కడ పడుకుని ఉంటే అవ్వగారు ఏంచేస్తున్నదీ?

ఈ మాత్రం భరవసా చిక్కిన తరవాత నేను ఇంట్లోకి వెళ్ళి స్నానం చెయ్యటానికి సిద్ధపడుతూండగా జ్ఞాపకం వచ్చింది—ఇంతకూ మా శకుంతల ఏదీ? ఎవరో నన్ను ఏడిపించటానికి ఇదంతా ఇట్లా ఏర్పాటు చేశారా అనుకున్నాను.

నేను స్నానంచేసి వచ్చిన తరవాతకూడా నాభార్య జాడలేదు. ఎన్నడూ మేమిద్దరమూ పోట్లాడలేదు. ఈసారి, నా భార్య మళ్ళీ కనపడట మనేదే ఉండాలికాని తప్పకుండా పోట్లాడదామనుకున్నాను.

నేను ఉతికినధోవతి కట్టుకుని భోజనం చేతామని వంటయింటోకి వచ్చి వంటకాలు పరీక్షించుతుండగా, "నేను వడ్డిస్తానుండండి!" అని నాభార్యగొంతు వినిపించింది. తలఎత్తి చూస్తే పార్వతమ్మ!

"వదినెగారు బయటవున్నారు. మా అమ్మా ఆవిడా కలిసి హరికధ వినటానికి వెళ్ళారు," అని రెండుముక్కల్లో పార్వతమ్మ నాకు సమస్తమూ సుస్పష్టంచేసింది.

పార్వతమ్మ నన్ను క్షమించిందా అని ఆశ్చర్యపడ్డాను. లేకపోతే నన్నునమ్మి మళ్ళా ఏమని వచ్చింది? "ఊఁ!" "ఊఁహూఁ!" మించకుండా ఆవిడతో సంభాషణ నడిపి భోజనం పూర్తిచేసి సగంచచ్చి ఇవతలపడ్డాను.

తరవాత ఐదునిమిషాలకు పార్వతమ్మ నాగదిలోకి తొంగిచూసి "ఇక నేను పోతున్నాను!" అన్నది. నేను తల ఎత్తిచూశాను. టేబిలుమీది లాంతరువెలుతురు ఆమె మొహంమీద పడది. నువ్వు నమ్ము, నమ్మకపో ఆకళ్ళలో నేను ఆనాడు ప్రేమ—ఉపశాంతి చెయ్యకపోతే మనిషిని ఆహరించే ప్రేమ—చూశానబ్బాయి!

ఆక్షణాన నేను చేతులు చాచివుంటే ఆమె నాచేతుల్లోకి ఉరికి వుండును. కాని నానీతి నన్నాపని చెయ్యనివ్వలేదు. ఆమూడురోజులూ నాకూ నా భార్యకూ పార్వతమ్మే చేసిపెట్టింది. ఆమెనుచూస్తున్నకొద్దీ ఆమె నన్నుప్రేమిస్తున్నట్టు స్పష్టమైపోయింది. అది వట్టికాంక్ష కాదు. ఎంతస్వల్ప

విషయంలోకూడా నాసౌఖ్యం ఆపిల్లకు తూచినట్లు తెలుసును. వడ్డన ఎంతచక్కగా చేసేది! నేనామెతో నోరుతెరిచి మాట్లాడ లేని స్థితిలో వున్నందుకు నాకు ఏమికావాలో చెప్పినట్లు కనుక్కునేది! నేను పరాయత్తంగా ఉన్నప్పుడు ఆమె నావంక చూసే చూపు వర్ణనాతీతం. అకస్మాత్తుగా ఆమెవైపుచూసి రెండు మూడుసార్లు ఆచూపు కనిపెట్టాను. ఇంతఅయినా ఆమెను నేను మెచ్చుకున్నది దేనికంటే తన మనస్సు నాకు తెలియాలని ఆమె ఏవిధమైన ప్రయత్నమూ చెయ్యలేదు. మరొకర్తె తే అదోరకంగా మాట్లాడి అదోరంకగా నవ్వి ఎంత వెకిలితనమైనా ప్రకటించి ఉండును.

మూడో రోజు రాత్రి మామూలుప్రకారం నాగది లోకి తొంగిచూసి పార్వతమ్మ, "వెళ్ళనా?" అన్నది. నా గుండె ఎందుకో దడదడలాడింది. నేను సరేనని తల ఊపలేక పోయినాను. ఆమె వైపు ఎత్తిన కళ్లు ఎటూ తిప్పలేకపోయి నాను. నా ఆజ్ఞకోసం ఆగినదానల్లే ఆమె కూడా అట్లాగే నిలబడ్డది.

ఆఖరుకు నేను ఎంతో తెగబడి "మాట!" అన్నాను. అది రహస్యరూపంగా బయటికి వచ్చింది. పార్వతమ్మ లోపలికి వచ్చింది. నాగుండె బద్దలయింది. ఆపైన నేను నా ఆజ్ఞలో లేను. వణుకుతున్న చేత్తో ఆమె చెయ్యిపట్టుకుని "పార్వతీ!" అన్నాను.

పార్వతి, "పోతాను! వదలండి!" అన్నది.

నేను తక్షణమే పార్వతమ్మ చెయ్యి వదిలిపెట్టాను! ఏకో ఒకటి చెయ్యకపోతే ఆపడనన్ను వట్టి అప్రయోజకుడి కింద కట్టుతుందేమోనని అంతదూరమైనా సాహసించాను కాని ఆమె ప్రేమను కాంక్షించికాదు. ఆమెను వాంఛించటం

విషయమైకూడా నాకూ నా అంతరాత్మకూ అభిప్రాయాలు కలవలేదు!

చెయ్యి వదిలిపెట్టినక్షణంలో నాకొక పెద్ద ఆనందం కలిగింది. నాకు నరకం బెత్తెడులో రాచుకుంటూ తప్పి పోయింది!

కాని నేను ఆ అభిప్రాయంమీదనే ఉండిపోతే ఎట్లా ఉండేదో. కాలక్రమాన నన్ను సందేహాలు బాధించటం మొదలుపెట్టినై. "పార్వతమ్మ నన్ను ప్రేమించింది. నేను వట్టి చవట్నై, ఏమీ చెయ్యలేక నీతిచాటున దాక్కున్నాను." ఇది నన్ను వెంటాడ సాగింది.

"నేను చేసినపని చాలా క్షేమకరమైనది" అని సమా ధానం చెప్పుకున్నాను. "ఇటువంటి విషయాల్లో ధైర్యమనే దానికి అర్థం లేదు. అది ధైర్యంకూడా కాదు. శీలం లేని సాహసం!"

అట్లా అయితే పార్వతమ్మకుకూడా శీలం లేదనీ వట్టి సాహసురాలనీ అనుకోవలిసి వచ్చింది. ఎట్లా అనుకోవటం? నా అంతరాత్మను తృప్తిచెయ్యటానికి ఆమెను అంత అన్యా యం ఎట్లా చెయ్యను?

"అసలు పార్వతమ్మకు నామీద ప్రేమా లేదు, ఏమీ లేదు. అంతా నేను ఊహించుకుంటున్నాను!" అనుకున్నాను. ఇట్లా అనుకోవటం నాకుతృప్తికరంగా కనిపించింది. అవును! నాలో ఏముందనీ? ప్రేమించాలంటే నాకన్నా ప్రయోజ కులూ, రూపవంతులూ ఎందరు లేరూ!

మనస్సు వట్టి పాపిష్టిది. దానికల్లా తన్ను తనువంచించు కోవటమే పని. నాలో విశేషం ఏమీలేదని రూఢిగా తేల్చు కున్నతరవాత అయినా చూతామని నన్ను పార్వతమ్మ

ప్రేమించటానికి ఉండదగిన కారణాలన్నీ ఆలోచించాను. సద్భావంతోనే సుమా!

"పార్వతమ్మ మొగుడు పట్టి కుంకే అనుకో. ఆ భ్రష్టుడు భార్యదగ్గర డబ్బుతీసుకుపోయి ఆ స్త్రీ పాత్రధారికి పెడతాడే అనుకో—అతనంటే పార్వతమ్మ మొగుడికి ప్రాణం! అయితేమటుకు? ......

ఆవిధంగా!

నాభార్య ఒకనాడు నాతోఅన్నది—"పాపం, వాళ్ళ పార్వతమ్మ నానాటికీ కుంగిపోతున్నదండీ! మరీ వారం రోజులనించీ నిద్రాహారాలు సరిగాఉన్నట్టు లేవు. మనిషి చూశారా ఎట్లాఅవుతున్నదో? అవ్వగారు దిగులుపడు తున్నది!"

నాకోసమే! ఆముక్క నామనసులో మెరుపల్లే మెరిసింది. "నాకోసమే! నాకోసమే!" అనుకుంటున్నది నామనస్సు. అది నిజమా అబద్ధమా అనికూడా నేను సంశయించలేదు. "నాకోసమే పార్వతమ్మ కృశించిపోతున్నది!" అనుకోటానికి నాకు లజ్జయినా కలగలేదు.

తరవాత కొద్దిరోజులకే అవ్వగారు మా ఇంటోనుంచి వెళ్ళిపోయినారు. ఇంకా రెండుమూడు రోజులకు వాళ్ళు వెళ్ళుతారనగా నాకు పార్వతమ్మ మళ్ళీ ఇంకొకసారి ఒంటరిగా దొరికింది. ఆ అవకాశంలో నామనస్సును బాధిస్తున్న ఒక్కప్రశ్న వేసేశాను—"నేను నీకేమైనా కష్టంకలిగించానా?"

"లేదే!" అన్నది పార్వతమ్మ ఆశ్చర్యంతో.

ఆ తరవాత ఇంకొక అనుమానం పైకివచ్చింది. కాని ఏమీ నాలో చప్పున తట్టలేదు.

"నువ్వీ మధ్య సరిగా భోజనం చెయ్యక—అట్లా ఉన్నావుట. నామూలకంగా కాదుగద?"

"కాదు!" అన్నది పార్వతమ్మ. కాని నాకు నమ్మక కలగలేదు.

"నావల్ల ఏమైనా తప్పుజరిగిఉంటే—"అని నేను అంటుండగానే ఆమె చప్పున వెనక్కుతిరిగివెళ్ళిపోబోయింది నాకిక ఏవిధమైన సందేహమూ మిగలలేదు. నాపాడు జీవిత నికి నన్ను ఒకతె ప్రేమించింది. ఎందుకు ప్రేమించిందో ఆమెకు తెలియాలి—ఆపరమాత్ముడికి తెలియాలి. ఆమనిషి అయినా వెకిలిమనిషి కాదు, నిండుకుండ. ఆమెకు నామీద గల భావాన్ని మనోవికారం అనటానికి నాకుగాని ఇంకొకరి గాని ఎట్లా నోరువస్తుంది? వమాధనీ, చిత్రాంగీ, తార మొదలైనవాళ్ళ జాతిలో ఆమెను చేర్చటం ఎట్లా? వాళ్ళను సమర్థించే వాళ్ళే బోలెడంతమంది ఉన్నారు. వాళ్ళు పార్వ తమ్మను ఇంకా ఎంత గౌరవంగా చూడనచ్చును!

ఈ ప్రేమ నాకు దక్కికూడా దక్కకుండా పోతున్నది భావకవులూ, ప్రణయ కథకులూ ఏసంఘటనను తదేకంగా ధ్యానిస్తూ రకరకాలుగా చిత్రించుకుంటూ ఉంటారో ఆ సం ఘటన నాకే జరిగితే జీవచ్ఛవమల్లే ప్రవర్తించుతున్నాను.

అది ఆలోచనచేసే సమయముకాదు. నేను రెండంగలువేసి పార్వతమ్మను అందుకుని ఆమె భుజాలు పట్టుకుని నావైపు తిప్పుకున్నాను. నేను ఊహించినట్టే ఆమె కళ్ళు తడిగా ఉన్నై.

"నాకోసం ఏడుస్తావా, పిచ్చిదానా? ఈ మహాప్రపం చంలో నేను ఎవణ్ణని! నాకోసం ఎవ్వరూ ఒక్కముద్దతక్కువ తినరు. ఒక్క నిమిషం నిద్రతక్కువ చేసుకోరు! నేను అనాథ

కోటి లింగాల్లో ఒక బోడిలింగాన్ని...

"ఇటువంటిది నాకెన్నడూ జరగలేదు. నామనస్సును ఎవరైనా చెప్పుకోదగినంత చలింపజేసిఉంటే ఆపని నాభార్యే చేసింది. కాని అదికూడా మరొకరి భార్యఅయిఉంటే నావంక కన్నెత్తిచూసి ఉండేదనుకోను. కనీసం ఇప్పుడది రుజువుకాని విషయం...నిన్ను మరిచిపోను, పార్వతీ! మరిచిపోలేను. ఇది నిత్యమూ జరిగే విషయమా?"

పార్వతమ్మ కళ్ళెత్తి నావంకచూడలేదు. ఒక్కక్షణం ఉండి ఒక దీర్ఘమైన శ్వాసవిడిచి "పోతాను!" అన్నది.

నేనేమీ మాట్లాడలేదు. ఏమీ చెయ్యలేదు.

"నా కిట్లా మతిపోవటం ఇది రెండోసారి. వెనక ఒకసారి ఒకస్కూలు మేష్టరుగారు నావెంటబడి నన్నుచాలా బాధపెట్టాడు. కాని వారంరోజుల్లో నామనసు మళ్లి కుదటపడింది. ఈసారి నేనుపడ్డ ఆవేదనకూ కిందటిసారి పడ్డదానికీ పోలిక లేదు. మళ్ళీ మామూలు మనిషికావటానికి ఈసారి ఎంతకాలం పడుతుందో!......

"పండంటి మీకాపరం పాడుచెయ్యకుండా ఉండాలని దేవుణ్ణి ప్రార్థించాను. ఇక నేను మీయింట్లో వుండటం క్షేమం కాదు. నేనే మాఅమ్మను ఇల్లు మార్చమన్నాను.

"ఈవిషయం మీతో చెప్పకుండా వెళ్లటంనాకిష్టంలేదు."

పార్వతమ్మ నాతో ఈమాటలు ఎందుకుచెప్పిందో నేను గ్రహించలేక పోయినాను. కాని ఆమాటలన్న తరవాత ఆమె నాకళ్ళకు మరొకమనిషల్లే కనిపించింది. ఇదివరకే ఒకసారి ఒకరిని ప్రేమించిన మనిషి ఇంకా ఎన్నిసార్లు ఎంతమందిని ప్రేమించదు? ఆమెప్రేమ అమూల్యం కాదనిపించింది.

కాని పార్వతిమీదివాంఛ, చేతికందిన సౌఖ్యాన్ని

త్యాగంచేశానసే పశ్చాత్తాపం, మళ్లీ మళ్లీ వేధించేది న
"క్షణభంగురమైన ప్రేమ!" అని సమాధానం చెప్పు
వాణ్ణి. "నాశీలమైనా దక్కింది!" అని తృప్తిపడేవాణ్ణి.

కాలక్రిమాన ఆ రెంటిలోనూ అర్థంలేకుండా పోయి

క్షణభంగురమైన ప్రేమ అని ఎందుకీ వైరాగ్యంపొ
టం ? మనకు ఆనందాన్నిచ్చేవన్నీ క్షణభంగురాలే !
వేళ మార్పులేని ప్రేమని ఊహించుకోగలిగినా మనలో మా
తప్పదు కదా ! ప్రేమ మనకు అందకుండా పోనివత్తు
మనమైనా ప్రేమకు అందాకుండా పోకతప్పదు. క్షణికమై
పదార్థాలను వెంటనే ఆరగించటం ఎంత వివేకమైనపని
క్షణికమైన ప్రేమను ఆసాంతం ఆస్వాదించటం అంత వి
మైనపనే. అందుకనే సావిత్రి తను ప్రేమించిన సత్యవంతుడితో
ఒక్క సంవత్సరం కాపరం చెయ్యటానికైనా సిద్ధపడ్డది.

అదికాక నాశీలం నాకుదక్కలేదు. పరిస్థితుల
కీలు బొమ్మనై నేను నాశీలాన్ని ఎన్నోసార్లు పోగొ
కున్నాను—వట్టి వెకిలిముండల మూలంగా. కాని నావం
పార్వతమ్మ చూసినట్టుగా ఎవరుచూస్తారు.? "నీకోసం నాము
పోగొట్టుకున్నాను!" అనగల స్త్రీ ఎవరు? ఆ క్షణభంగు
మైన ప్రేమకూడా నాకులభ్యమయ్యే అవకాశాలేవీ?.....

రామమూర్తి అన్న నావంక ప్రశ్నార్థకంగా చూశాడు
కాని సమాధానం చెప్పేటందుకు నాకేమీ తట్టలేదు.

శ్రీ వేమన గ్రంథాలయము,
తేలప్రోలు.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA117B180
పుస్తకం పేరు	యువకథావళి
తారీఖు	28/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	97
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Aswini
పేజీలు విడదీసినది	Thasin
స్కాన్ చేసినది	Haseema
పరీక్ష చేసినది	prathyusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good